ESTD: 1999

www.voodayam.com

వుదయం

కరీంనగర్ 27-10-2026 మంగళవారం సంపుటి : 14 | సంచిక :305 SINCE 27 YEARS CIRCULATED TELUGU DAILY రూ. 4.00 | పేజీలు : 12 VOODAYAM Telugu DAily

Simultaneously Published from Karimnagar, Hyderabad, Adilabad, Khammam, Guntur & Warangal Follow us on

ఆదిలాబాద్ ఆదివాసీల ప్రాణహిత బ్యారేజీకి మార్గం సుగమం

దశాబ్దాల కల నెరవేరే దిశగా...

తుమ్మిడిహెట్టి బ్యారేజీకి 'మహా' సానుకూలం
దేవేంద్ర ఫడ్నవీస్‌తో రేవంత్ రెడ్డి బృందం భేటీ
152 మీటర్ల ఎత్తుపై అధ్యయనానికి అధికారుల కమిటీ

ముంబై, అక్టోబర్ 26 (ఎఎంస్) : తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దుల్లో ప్రాణహిత నదిపై ప్రతిపాదించిన తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణంపై సానుకూల వాతావరణంలో కీలక చర్చలు జరిగాయి. ముంబైలోని సహ్యాద్రి స్టేట్ గెస్ట్ హౌస్‌లో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలోని ఉన్నత స్థాయి బృందం సమావేశమైంది. ఈ భేటీకి రెండు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, నీటిపారుదల శాఖల ముఖ్య అధికారులు హాజరయ్యారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజల దశాబ్దాల తాగు, సాగునీటి కల నెరవేర్చేందుకు బ్యారేజీ ఎత్తును 152 మీటర్లుగా నిర్ణయించాలన్న తెలంగాణ ప్రతిపాదనకు మహారాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది.

సమావేశ ప్రారంభంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రాజెక్టు ప్రాధాన్యాన్ని వివరించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆర్థిక వెనుకబాటుతనం, గిరిజనుల జీవన ప్రమాణాలు, 1975 జలగం వెంగళరావు ఎస్సి చవాన్ ఒప్పందం నాటి నుంచి నేటి వరకు జరిగిన చర్చలను వివరించారు. 2016 నాటి 148 మీటర్ల ఒప్పందం వల్ల తెలంగాణ తాగు, సాగునీటి అవసరాలు పూర్తిస్థాయిలో తీరవని స్పష్టం చేశారు. విద్యుత్ అవసరాలు, ఇంధన వ్యయం తగ్గించుకుంటూ పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా గ్రావిటీ ద్వారా నీటిని తరలించాలంటే 152 మీటర్ల ఎత్తు అత్యంత ఆవశ్యకమని పేర్కొన్నారు. ఈ ఎత్తు పెంపు వల్ల మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములకు ఆ రాష్ట్ర భూసేకరణ చట్టం, పరిహార నిబంధనల ప్రకారమే పరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు.

అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణమహారాష్ట్రల నడుమ ఉన్న చారిత్రక, సాంస్కృతిక అనుబంధాన్ని గుర్తుచేశారు. కొమురం భీమ్ చేపట్టిన 'జల్, జంగిల్, జమీన్' పోరాట సమయం నుంచి ఆదిలాబాద్ గిరిజనులు సాగు, తాగునీటి కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రాణహితపై నిర్మించే ఈ బ్యారేజీ రెండు రాష్ట్రాల అభివృద్ధిని కలిపే వారధిగా నిలుస్తుందన్నారు. ఆదిలాబాద్‌లో ప్రతిపాదించిన రక్షణ, పౌర విమానాశ్రయం సరిహద్దు ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలను పుంజుకునేలా చేస్తుందని, ఇది ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు మహారాష్ట్ర సరిహద్దు జిల్లాలకు ఎంతో ప్రయోజనకరమని వివరించారు. తెలంగాణ ప్రతిపాదనలపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎంతో సానుకూలత వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ ప్రాంతంతో ఉన్న అనుబంధాన్ని, తమ అమ్మమ్మ తెలుగు మాట్లాడే విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. మహారాష్ట్ర ప్రజలకు, తమ భూములకు ఎలాంటి ప్రతికూల ప్రభావం లేకపోతే 148 మీటర్ల పరిమితిని పునఃపరిశీలించేందుకు తమకు అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. నీటి లభ్యత, ముంపు ప్రభావం, బ్యారేజీ ఎత్తు, ఇతర సాంకేతిక అంశాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా అధ్యయనం చేసేందుకు ఇరు రాష్ట్రాల నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శుల నేతృత్వంలో సంయుక్త అధికారుల కమిటీని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. కేంద్ర జల సంఘం (సిడబ్ల్యూసి) సాంకేతిక పరిశీలనలు కొనసాగిస్తుందని, ఈలోగా కమిటీ అధ్యయనం చేసి తదుపరి కార్యాచరణకు రోడ్ మ్యాప్ తయారు చేస్తుందని తెలిపారు. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'కు రావాల్సిందిగా మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. ఈ ఆహ్వానానికి ఫడ్నవీస్ సానుకూలంగా స్పందిస్తూ, సదస్సుకు హాజరయ్యేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు.

కమిషనర్‌ను తొలగిస్తే నిరసనలు ఆగుతాయి

న్యూఢిల్లీ, అక్టోబర్ 26 (ఎఎంస్) : 'ఓటు చోరీ'కి వ్యతిరేకంగా దేశ రాజధానిలోని రామ్‌లీలా మైదానంలో నవంబరు 1న 'ఇండియా' కూటమి నిర్వహించ తలపెట్టిన బారీ నిరసన కార్యక్రమాన్ని వాయిదా వేయాలని దిల్లీ వ్యాపార వర్గాలు కోరుతున్నాయి. దీపావళి పండగ సమయం కావడంతో ఈ నిరసన వల్ల తమ వ్యాపారాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఇటీవల లేఖ రాశాయి. ఈ లేఖపై రాహుల్ గాంధీ సామాజిక మాధ్యమం 'ఎక్స్' ద్వారా స్పందించారు.

రాజధానిలోని ప్రతి వ్యాపారి అభిప్రాయాన్ని తాము వింటున్నామని, వారి ఇబ్బందులను అర్థం చేసుకుంటున్నామని రాహుల్ తెలిపారు. అయితే, మెట్రో సేవలను ప్రభుత్వమే నిలిపివేసిందని, దారులను మూసివేసి దిల్లీ నగరాన్ని పూర్తి దిగ్బంధంలో ఉంచిందని ఆయన విమర్శించారు. ప్రజల ఓట్లనే చోరీ చేస్తే ఇక దుకాణాలు, పొదుపు మొత్తం, పిల్లల భవిష్యత్తు ఏదీ సురక్షితంగా ఉండదని వ్యాపారులకు సూచించారు. దేశ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను బాధ్యతల నుంచి తొలగించాలని ప్రధాని నరేంద్ర మోదీని కోరాలని, అలా జరిగితే కేవలం 30 సెకన్లలోనే ఈ నిరసనలన్నీ ముగిసిపోతాయని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. కాగా, దీపావళి పండగ సీజన్‌లో దిల్లీలో శతకోట్ల మేర వ్యాపార కార్యకలాపాలు సాగుతాయని 'ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ' (సిటిఐ) వెల్లడించింది. నవంబరు 1న చేపట్టే ఈ భారీ ఆందోళన వల్ల రామ్‌లీలా మైదాన పరిసర ప్రాంతాల్లో దాదాపు రూ.10 వేల కోట్ల మేర వ్యాపార లావాదేవీలపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని అంచనా వేసింది. ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని, నిరసన కార్యక్రమాన్ని నవంబరు 10 తర్వాత నిర్వహించాలని కోరుతూ రాహుల్ గాంధీకి విజ్ఞప్తి లేఖ పంపింది.

ఆంధ్రప్రదేశ్‌లో లేని పంటల విరామం

తెలంగాణలోనే ఎందుకు ?

హైదరాబాద్, అక్టోబర్ 26 (వుదయం)

తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు హరీశ్‌రావు బహిరంగ సవాల్ విసిరారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ నుంచి ఎల్లంపల్లి ప్రాజెక్టుకు గ్రావిటీ (గురుత్వాకర్షణ) ద్వారా నీటిని తరలించడం సాధ్యమని నిరూపిస్తే తాను వెంటనే శాసనసభ్యత్వానికి రాజీనామా చేయడానికి సిద్ధమని స్పష్టం చేశారు. ఒకవేళ అది అసాధ్యమని తేలితే మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తన పదవికి రాజీనామా చేస్తారా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని బృందం ముంబైలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌తో భేటీ అయిన నేపథ్యంలో సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. ముందుగా తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు సమగ్ర స్వరూప నివేదికను (డీపీఆర్) బహిరంగపర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని నీటిపారుదల నిర్వహణపై కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పొరుగునున్న ఆంధ్రప్రదేశ్ కంటే తెలంగాణలోనే వర్షపాత లోటు తక్కువగా ఉన్నప్పటికీ, ఇక్కడ పంటల విరామం (క్రాప్ హాలిడే) ప్రకటించాల్సిన పరిస్థితులు ఎందుకు వచ్చాయని నిలదీశారు. దేవాదుల వద్ద పంపులను సక్రమంగా నడిపి ఉంటే ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఈ కరవు పరిస్థితి వచ్చేది కాదన్నారు. శ్రీశైలంలో సరిపడా జలాలు ఉన్నప్పటికీ నీటిని ఎందుకు ఎత్తిపోయలేదని, కల్వకుర్తి వద్ద ఐదు మోటార్లు అందుబాటులో ఉన్నా కేవలం రెండింటినే అది కూడా రోజుకు రెండు గంటలు మాత్రమే ఎందుకు నడుపుతున్నారని ప్రశ్నించారు. శ్రీశైలం నుంచి ఆంధ్రప్రదేశ్ తరలిస్తున్న నీళ్లెంత, తెలంగాణ వాడుకుంటున్న నీళ్లెంతో స్పష్టం చేయాలని, దేవాదుల, కల్వకుర్తి పంపుల వినియోగంపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

కన్నెపల్లి వద్ద అవకాశం ఉన్నప్పటికీ నీటిని ఎత్తిపోయడంలో ప్రభుత్వం విఫలమైందని, ప్రస్తుత పరిస్థితి ప్రకృతి తెచ్చిన కరవు కాదని, ముమ్మాటికీ కాంగ్రెస్ పాలనా విఫలత వల్ల వచ్చిన కరవేనని ఆరోపించారు. మహారాష్ట్ర పర్యటనపై స్పందిస్తూ.. 2014లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 42 రోజుల్లోనే సరిహద్దు జల వివాదాలపై మహారాష్ట్రతో చర్చలు ప్రారంభించిందని హరీశ్‌రావు గుర్తుచేశారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెయ్యి రోజుల తర్వాత, మూడేళ్ల సుదీర్ఘ కాలయాపన చేసి ఇప్పుడు చర్చలంటూ మహారాష్ట్రకు వెళ్లారని విమర్శించారు.

పార్లమెంట్ ఆవరణలో అగ్నిప్రమాదం

నార్త్ బ్లాక్‌లో చెలరేగిన మంటలు
ఘటన దృశ్యాలను పంచుకున్న ఎంపీ మిలింద్ దేవ్ రా

న్యూఢిల్లీ, అక్టోబర్ 26 (ఎఎంస్) : దేశ రాజధానిలోని పార్లమెంట్ ఆవరణలో ఉన్న నార్త్ బ్లాక్ ప్రాంతంలో ఆకస్మిక అగ్నిప్రమాదం సంభవించింది. భవనంలో మరమ్మతు పనులు జరుగుతున్న సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి, పరిసర ప్రాంతాల్లో నల్లటి దట్టమైన పొగ వ్యాపించింది. సమాచారం అందుకున్న వెంటనే ఆరు అగ్నిమాపక శకటాలు ఘటనా స్థలానికి చేరుకుని శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి. ఈ ప్రమాదం ఎలా జరిగిందనే అంశంపై సంబంధిత అధికారులు సమగ్ర దర్యాప్తు ప్రారంభించారు. కాగా, ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలను రాజ్యసభ సభ్యుడు మిలింద్ దేవ్ రా సామాజిక మాధ్యమం 'ఎక్స్' ద్వారా పంచుకున్నారు.

ఇరాన్ ముప్పు.. ఇజ్రాయెల్ పోలింగ్ కలకలం

జెరూసలేం: సార్వత్రిక ఎన్నికలకు సిద్ధమవుతున్న ఇజ్రాయెల్‌లో ఇరాన్‌పై మరోసారి దాడి చేసే అంశం తీవ్ర రాజకీయ కలకలానికి దారితీసింది. ఇరాన్‌పై దాడి విషయంలో ప్రధానమంత్రి బెన్యామిన్ నెతన్యాహు, సైనిక నాయకత్వం మధ్య తీవ్ర అభిప్రాయ భేదాలు తలెత్తాయని, ఒకవేళ ఇరాన్‌పై దాడికి దిగితే ఆ దేశంతో మళ్లీ పూర్తిస్థాయి యుద్ధం ప్రారంభమవుతుందని ఇజ్రాయెల్ మిలిటరీ చీఫ్ ఆందోళన వ్యక్తం చేశారని స్థానిక వార్తా సంస్థల్లో కథనాలు వెలువడ్డాయి. అయితే, ఈ వార్తలను నెతన్యాహు కార్యాలయం పూర్తిగా కల్పితాలని స్పష్టం చేస్తూ త్రోసిపుచ్చింది. రక్షణశాఖ మంత్రి కాట్జ్ సైతం ఈ కథనాలను ఖండిస్తూ.. ఎన్నికలకు ముందు ఇరాన్‌పై దాడి చేసే ఆలోచన తమకు లేదని, కానీ ఒకవేళ ఇరాన్ ముందుగా దాడికి తెగబడితే మాత్రం తీవ్ర స్థాయిలో తిప్పికొడతామని హెచ్చరించారు. మరోవైపు, ఈ కథనాల ఆధారంగా ప్రతిపక్ష నేతలు ప్రధాని నెతన్యాహుపై విమర్శల వర్షం కురిపిస్తున్నారు.

సైనిక దళాల ఆధునికీకరణకు

రూ.2.12 లక్షల కోట్లు

న్యూఢిల్లీ, అక్టోబర్ 26 (ఎఎంస్) : భారత త్రివిధ దళాల పోరాట సామర్థ్యాలను, రక్షణ వ్యవస్థను సరికొత్త ఎత్తుకు తీసుకువెళ్లే దిశగా కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఏకంగా రూ.2.12 లక్షల కోట్ల భారీ వ్యయంతో వివిధ రకాల ఆధునిక ఆయుధాలు, సైనిక సామగ్రి కొనుగోలు ప్రతిపాదనలకు పచ్చజెండా ఊపింది. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన సమావేశమైన 'రక్షణ కొనుగోళ్ల మండలి' ఈ కొనుగోలు ప్రతిపాదనలకు తుది ఆమోదం తెలిపింది. ఈ భారీ కేటాయింపుల్లో ప్రాధాన్యంగా 82 శాతం కొనుగోళ్లను స్వదేశీ ఉత్పత్తులు, సాంకేతికతల నుంచే చేపట్టడం విశేషం. ఈ నిర్ణయం ద్వారా భారత సైన్యానికి అత్యంత ఆధునిక తేలికపాటి మల్టీరోల్ హెలికాప్టర్లు, శత్రు లక్ష్యాలను ఖచ్చితత్వంతో ఛేదించే దీర్ఘ శ్రేణి ఆత్మాహుతి డ్రోన్లు, అతి స్వల్పశ్రేణి గగనతల రక్షణ వ్యవస్థలు అందుబాటులోకి రానున్నాయి. వీటితో పాటు శత్రువుల కదలికలను ముందే గుర్తించే అత్యాధునిక రాడార్లను దళాలకు అందించనున్నారు. మరోవైపు భారత నౌకాదళ బలోపేతానికి సైతం రక్షణ కొనుగోళ్ల మండలి ప్రాధాన్యమిచ్చింది. శత్రువుల నౌకా విధ్వంసక క్షిపణుల దాడి నుంచి సొంత యుద్ధనౌకలకు పూర్తిస్థాయిలో రక్షణ కల్పించే 'యాక్టివ్ ఆఫ్ బోర్డ్ డెకాయ్ సిస్టమ్'తో పాటు మరికొన్ని అత్యాధునిక రక్షణ వ్యవస్థల కొనుగోలుకు ఆమోదముద్ర వేసింది. ఈ నూతన సాంకేతికతలు సముద్ర సరిహద్దుల్లో మన నావికాదళ సురక్షితత్వాన్ని, ప్రతిదాడి సామర్థ్యాన్ని మరింత పెంచుతాయని రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

ఇంతే కదా...!

రూ.100 కోట్ల పాఠశాలల అనుమతుల కుంభకోణం

చెన్నై: ద్రావిడ మున్నేట్ర కజగం (డీఎంకే) ముఖ్య నాయకుడు, తమిళనాడు మాజీ మంత్రి అన్బిల్ మహేశ్ పొయ్యామొళిని పోలీసులు అరెస్టు చేశారు. ప్రైవేటు పాఠశాలల అనుమతుల జారీలో దాదాపు రూ.100 కోట్ల మేర అవినీతికి పాల్పడినట్లు నమోదైన కేసులో ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రైవేటు విద్యా సంస్థలకు శాశ్వత గుర్తింపు, ఇతర చట్టబద్ధమైన అనుమతులు ఇవ్వడంలో జరిగిన అక్రమాలపై అన్బిల్ మహేశ్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను మద్రాస్ హైకోర్టు సోమవారం త్రోసిపుచ్చింది. న్యాయస్థానం బెయిల్ నిరాకరించిన కొద్దిసేపటికే పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. తిరువెంబూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 2016, 2021 ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు శాసనసభ్యుడిగా గెలిచిన మహేశ్, 202126 కాలంలో తమిళనాడు పాఠశాల విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ సమయంలో నిబంధనలకు విరుద్ధంగా దాదాపు 1,000 ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల నుంచి 'పార్టీ నిధి' పేరిట భారీగా నగదు వసూలు చేశారనే తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. ఈ భారీ ఆర్థిక అక్రమాల వ్యవహారంలో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సైతం ప్రత్యేక కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేసింది.



మంగాపురం కాలనీలో ఘనంగా అన్నప్రసాద వితరణ

- ప్రతి మాసము పౌర్ణమి రోజున

శ్రీ వెంకటేశ్వర స్వచ్ఛంద అన్న ప్రసాద వితరణ సేవ కమిటి ఆధ్వర్యంలొ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం కాప్రా (వుదయం ప్రతినిధి)

అక్టోబర్ 26,మేడ్చల్ జిల్లా నాచారం సర్కిల్ మీర్పేట్ హెచ్.బి . కాలనీ 19 డివిజన్ మంగాపురం కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆర్చ్ వద్ద పౌర్ణమి మరియు వాల్మీకి జయంతి సందర్భంగా ఈ రోజున శ్రీ వెంకటేశ్వర స్వచ్ఛంద అన్న ప్రసాద వితరణ సేవ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వచ్ఛంద అన్న ప్రసాద వితరణ సేవా కమిటి సభ్యులు సమ్మని మురళీ చారి మాట్లాడుతూ ఈరోజు పౌర్ణమి సందర్భంగా వెంకటేశ్వర స్వామి వారికి ఎంతో ప్రీతికరమైన తిధి అని తిరుమలలో కూడా పౌర్ణమి రోజున స్వామివారిని గరుడ వాహనం పైన ఊరేగింపు చేస్తారని తెలియజేశారు. ప్రతి నెల పౌర్ణమి రోజున శ్రీ వెంకటేశ్వర స్వచ్ఛంద అన్న ప్రసాద వితరణ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల సహాయ సహకారాలతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈరోజు పౌర్ణమి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తన్నీరు బ్రహ్మయ్య, సమ్మని మురళీ చారి, విక్రమ్ ఠాగూర్, సాయినాథ్,S. సత్యనారాయణ చారి, రామకృష్ణ, P.మల్లేష్ గౌడ్, పవన్ కుమార్, సురేష్, శివ కుమార్ వర్మ, ప్రభాకర్ చారి, వరదరాజు,మణికంఠ వాలంటరీగా ముందుకు వచ్చి పనిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసారు.

మార్వాడీ సిర్వి సమాజ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధుల వినతి

- సైనిక్‌పురిలోని ఎమ్మెల్యే నివాసంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసిన మార్వాడీ సిర్వి సమాజ్ ప్రతినిధులు

కాప్రా (వుదయం ప్రతినిధి) అక్టోబర్ 26,

హైదరాబాద్‌లోని చెర్లపల్లి, ఈసీ నగర్‌కు చెందిన మార్వాడీ సిర్వి సమాజ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సైనిక్‌పురిలోని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా చెర్లపల్లి ప్రాంతంలో తమ సమాజానికి ప్రత్యేక శ్మశానవాటిక ఏర్పాటు చేసుకునేందుకు అనువైన స్థలాన్ని కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యే గారికి వినతిపత్రం అందజేశారు.తమ సమాజానికి ప్రత్యేక శ్మశానవాటిక లేకపోవడంతో మృతుల అంత్యక్రియల సమయంలో ఎదురవుతున్న ఇబ్బందులను ప్రతినిధులు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లారు. సమాజ సభ్యుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని చెర్లపల్లి పరిధిలో అనువైన ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి కేటాయించేలా సంబంధిత అధికారులతో మాట్లాడి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.శ్మశానవాటిక ఏర్పాటుకు అవసరమైన ప్రభుత్వ నిబంధనలు, పర్యావరణ మార్గదర్శకాలు, ఇతర చట్టపరమైన విధివిధానాలకు అనుగుణంగా వ్యవహరిస్తామని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. శ్మశానవాటిక ఏర్పాటైన అనంతరం దాని నిర్వహణ, పరిశుభ్రత, పరిరక్షణ బాధ్యతలను కూడా సమాజం తరఫున చూసుకుంటామని పేర్కొన్నారు.ఈ అంశంపై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు సానుకూలంగా పరిశీలించి, సంబంధిత అధికారుల ద్వారా తగిన చర్యలు తీసుకునేలా సహకరించాలని మార్వాడీ సిర్వి సమాజ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు.

ఈ కార్యక్రమంలో మార్వాడీ సిర్వి సమాజ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు BRS పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన నిర్వాహకుల పెండింగ్ బిల్లులు

వెంటనే విడుదల చేయాలి

- ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం

వుదయం ప్రతినిధి,కీసర అక్టోబర్ 26,

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్న నిర్వాహకుల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి కోరారు.సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. పేద విద్యార్థుల చదువు,పోషణకు ఆటంకం కలగకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నప్పటికీ, నిర్వాహకులు బిల్లులు సకాలంలో చెల్లించకపోవడం శోచనీయమని పేర్కొన్నారు.గత నాలుగు నెలలుగా బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో మధ్యాహ్న భోజన నిర్వాహకులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.నిత్యావసర సరుకుల కొనుగోలు,రోజువారీ ఖర్చుల నిర్వహణ భారంగా మారిందని పేర్కొన్నారు.విద్యార్థులకు ప్రతిరోజూ మధ్యాహ్న భోజనం అందిస్తూ విద్యా వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న నిర్వాహకుల సమస్యలను ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ఉమ్మడి కీసర మండల పరిధిలో పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల బిల్లులను వెంటనే విడుదల చేసి,నిర్వాహకులకు ఆర్థిక ఇబ్బందులు తొలగించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని చంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ స్టేట్ గ్రాడ్యుయేషన్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా టీ. కరుణాకర్

- గ్రాడ్యుయేట్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- నూతన అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కరుణాకర్

తెలంగాణ లెక్చరర్ల ఫోరం అనుబంధ సంఘమైన తెలంగాణ స్టేట్ గ్రాడ్యుయేషన్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా షాద్‌నగర్ ఏఎంసీ డైరెక్టర్ టీ. కరుణాకర్ నియమితులయ్యారు. తెలంగాణ లెక్చరర్ల ఫోరం చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ కత్తి వెంకటస్వామి, ఫోరం అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ నియామకం జరిగినట్లు తెలిపారు. షాద్‌నగర్ ప్రాంతానికి చెందిన టీ. కరుణాకర్‌కు తెలంగాణ స్టేట్ గ్రాడ్యుయేషన్ అసోసియేషన్‌లో కీలక బాధ్యతలు అప్పగించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఆయన తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ రాష్ట్రంలోని గ్రాడ్యుయేట్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టీ. కరుణాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించిన తెలంగాణ లెక్చరర్ల ఫోరం చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ కత్తి వెంకటస్వామి, అధ్యక్షుడు రామకృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ గ్రాడ్యుయేట్ల అభ్యున్నతికి శక్తి

వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. తెలంగాణ

బిజెపి మండల అధ్యక్షులుగా

పాలది శ్రీనివాస్

కేశంపేట

భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుగా పాలది శ్రీనివాస్ గుప్తాను జిల్లా అధ్యక్షులు పతంగి రాజగోపాల్ గౌడ్ నియమించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. గతంలో పార్టీ అధ్యక్షులుగా పనిచేసిన రోళ్ళ రాధిక రాజీనామా చేయడంతో కాళీ ఏర్పడింది. నూతన అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు ఆశయాలకు కట్టుబడి పార్టీ ఆదేశానుసారం గ్రామీణ ప్రాంతాలలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. నాపై విశ్వాసంతో

బాధ్యతలు వచ్చేందుకు ప్రోత్సహించిన నాయకులు శ్రీ వర్ధన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, వెంకటేష్ గుప్తా లకు కృతజ్ఞతలు తెలిపారు....

ఎమ్మెల్సీ నూతన ఓటర్ల ఆన్‌లైన్ నమోదు కార్యాలయం ప్రారంభం

- సైనిక్‌పురిలోని ఎమ్మెల్యే నివాసంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసిన మార్వాడీ సిర్వి సమాజ్ ప్రతినిధులు

కాప్రా (వుదయం ప్రతినిధి) అక్టోబర్ 26,

హైదరాబాద్‌లోని చెర్లపల్లి, ఈసీ నగర్‌కు చెందిన మార్వాడీ సిర్వి సమాజ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సైనిక్‌పురిలోని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా చెర్లపల్లి ప్రాంతంలో తమ సమాజానికి ప్రత్యేక శ్మశానవాటిక ఏర్పాటు చేసుకునేందుకు అనువైన స్థలాన్ని కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యే గారికి వినతిపత్రం అందజేశారు.

మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలకు నిరసనగా ఖర్గే దిష్టిబొమ్మ దహనం

ప్రధాని మోదీ కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం: బీజేపీ నాయకులు

రాజ్ భూపాల్ గౌడ్ ఆధ్వర్యంలో శంషాబాద్‌లో నిరసన.. పాల్గొన్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, కక్కునూరు వెంకటేష్ గుప్తా

రంగారెడ్డి జిల్లా:

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ, ఆయన కుటుంబ సభ్యులపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలకు, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలకు నిరసనగా రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శంషాబాద్‌లో ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేశారు. జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రత్నం, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, పాపయ్య గౌడ్, తోకల శ్రీనివాస్ రెడ్డి, మహేందర్, వై. శ్రీధర్, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీని, ఆయన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని పదేపదే అవమానకర వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని బీజేపీ నాయకులు విమర్శించారు. రాజకీయాల్లో విమర్శలకు హద్దులు ఉండాలని, వ్యక్తిగత దూషణలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ నియోజకవర్గ నాయకులు వెంకటేశ్ గుప్తా, వంశీకృష్ణ, విఠల నరసింహ, మోహన్ సింగ్, మోటే శ్రీను, నరసింహ యాదవ్, శ్రీనివాస్ చారి, హరీష్ ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్, శ్రీనివాస్, నరసింహ, నవీన్‌తో పాటు పలువురు జిల్లా, రాష్ట్ర నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మందాడి అంజన్ కుమార్ యాదవ్‌కు ఘన సన్మానం

సదర్ సమ్మేళనం విజయవంతం కావాలని ఆకాంక్షించిన షాద్ నగర్ కాంగ్రెస్, యాదవ సంఘం నాయకులు గడ్డం శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్

లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మాజీ ఎంపీ, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మందాడి అంజన్ కుమార్ యాదవ్‌ను రాజ్యసభ సభ్యుడు మందాడి అనిల్ కుమార్ యాదవ్ లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అక్టోబర్ 4, 2026న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న సదర్ సమ్మేళనానికి మందాడి అంజన్ కుమార్ యాదవ్ అధ్యక్షత వహించనున్న నేపథ్యంలో ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమంలో షాద్‌నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, యాదవ సంఘం నాయకుడు గడ్డం శ్రీనివాస్ యాదవ్‌తో పాటు మాజీ కార్పొరేటర్ కల్పన యాదవ్, చప్పల్ బజార్ కార్పొరేటర్ వాసు యాదవ్, పట్టెల లింగం యాదవ్, సురేష్ యాదవ్, షాద్ నగర్ యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు. గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. నవంబర్ 4 తేదీ ఉదయం 11 గంటలకు హైదరాబాదులోని ఇందిరాపార్కు దగ్గర జరగబోయే యాదవ సదర్ సమ్మేలానికి షాద్ నగర్ తాలూకా యాదవ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సదర్ సమ్మేలం విజయవంతం చేయాలని కోరారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం!

- విద్యార్థులకు పోలీసుల విధులు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన..

ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు

ఆమనగల్లు, అక్టోబర్ 26

విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకొని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆమనగల్లు ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ, పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఆమనగల్లు పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఆమనగల్లు జెడ్పీ హెచ్ఎస్ బాలుర పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం ద్వారా పోలీసుల విధులు, బాధ్యతలు, ప్రజలకు అందించే సేవలను వివరించారు. పోలీసు వ్యవస్థ పనితీరును ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కల్పించారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులకు సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, సామాజిక మాధ్యమాల సద్వినియోగంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోలీసు సిబ్బందికి కూడా వ్యాసరచన పోటీ నిర్వహించి ప్రజలకు, పోలీసులకు మధ్య సంబంధాలు, సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ప్రజల సహకారంతో నేరాల నివారణకు, సురక్షిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు.

అల్వాల్ ఐ.జి. జంక్షన్ అభివృద్ధి పనులను పరిశీలించిన

మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి

అల్వాల్, అక్టోబర్ 26:

మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోని అల్వాల్ ఐ.జి. సర్కిల్ (I.G. Junction) వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను అల్వాల్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి గారు ఈరోజు పరిశీలించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించి, జంక్షన్ అభివృద్ధి ద్వారా స్థానిక ప్రజలకు, వాహనదారులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

గతంలో 2024 జూన్ 28న మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారు అల్వాల్ ఐ.జి. సర్కిల్‌ను విస్తరించి అభివృద్ధి చేయాలని ధర్నా నిర్వహించి, ఈ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. జంక్షన్ వద్ద నెలకొన్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించి, వాహనదారులు, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే గారు గతంలో కృషి చేశారు. అనంతరం సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ జంక్షన్ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం అభివృద్ధి పనులు కొనసాగుతున్న నేపథ్యంలో మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి గారు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటి పురోగతిని సమీక్షించారు.

అల్వాల్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి, ఐ.జి. జంక్షన్ అభివృద్ధికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారు గతంలో చేసిన కృషి ఫలితంగా అభివృద్ధి పనులు ముందుకు సాగుతుండటంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఓట్ బచావో – దేశ్ బచావో నినాదంతో కాంగ్రెస్ ప్రజా చైతన్య కార్యక్రమం

- నవంబర్ 1న రామ్‌లీలా మైదానంలో భారీ బహిరంగ సభ.. విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకుల పిలుపు
- AICC పరిశీలకులు మోహన్ కుమారన్ మంగళం

చేవెళ్ల, అక్టోబర్ 26 (వుదయం)

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఏఐసీసీ పరిశీలకులు మోహన్ కుమారన్ మంగళం స్పష్టం చేశారు.ఓటు హక్కు పరిరక్షణే దేశ ప్రజాస్వామ్య పరిరక్షణకు పునాది అని పేర్కొంటూ, ప్రజల్లో ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'ఓట్ బచావో - దేశ్ బచావో' కార్యక్రమాన్ని విస్తృతంగా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.మొయినాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అధ్యక్షతన, చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పామేన భీమ్ భరత్ ఆధ్వర్యంలో 'ఓట్ బచావో - దేశ్ బచావో' అంశంపై ముఖ్య విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఏఐసీసీ పరిశీలకులు మోహన్ కుమారన్ మంగళంతో పాటు అబ్జర్వర్ అఫ్సర్ జేసోషీ హాజరయ్యారు.ఓటు హక్కుపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

ఈ సందర్భంగా మోహన్ కుమారన్ మంగళం, అఫ్సర్ జేసోషీ మాట్లాడుతూ..ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాలంటే ఓటు హక్కును పరిరక్షించడం అత్యంత కీలకమని పేర్కొన్నారు.దేశంలో చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ప్రజలను చైతన్యవంతం చేయడానికి 'ఓట్ బచావో - దేశ్ బచావో' కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.నవంబర్ 1న భారీ బహిరంగ సభ.. కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలి రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పామేన భీమ్ భరత్ మాట్లాడుతూ..నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. చేవెళ్ల నియోజకవర్గంతో పాటు రంగారెడ్డి జిల్లా నలుమూలల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కుపై ప్రజల్లో అవగాహన పెంపొందించే దిశగా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు చల్లా నర్సింహారెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రఘునాథ్ యాదవ్, జగదీశ్వర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి, నాయకులు గౌరీ సతీష్, ఏనుగు జంగారెడ్డి, షాబాద్ దర్శన్, రాంరెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ ఖాజా సలావుద్దీన్ అమీర్, చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు మానయ్య, షాబాద్ మండల అధ్యక్షుడు పెంట రెడ్డి, విక్రమ్ రెడ్డి, చెన్నయ్య, శ్రీకాంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, వివిధ అనుబంధ సంఘాల నాయకులు హాజరయ్యారు.

నార్సింగిలో రీస్టోర్ వెల్నెస్ క్లినిక్ ను ప్రారంభించిన

బిజెపి కాన్స్టెంట్ ఎంపీ అభ్యర్థి మాధవి లత

రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండల్ నార్సింగి సుమీ రెసిడెన్సి లో నూతనంగా ఏర్పాటుచేసిన రిజిస్టర్ వెల్నెస్ క్లినిక్ ను ఓల్డ్ సిటీ బిజెపి పార్లమెంటు అభ్యర్థి మాధవి లత ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజలను చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు మంచి సేవలు అందించి వారి మండలాలు పొందే విధంగా సేవలు ఉండాలని ఉన్నారు ఈ సందర్భంగా క్లినిక్ ప్రొఫైల్ జ్యోతి మరియు వారి కుటుంబ సభ్యులను అభినందించారు.

జిన్నారంలోనే డీఎస్పీ కార్యాలయం ఏర్పాటు చేయాలి

- బీజేపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ.. నిరసన

జిన్నారం అక్టోబర్26(వుదయం ప్రతినిధి)

జిన్నారం మున్సిపల్ కేంద్రంలో డీఎస్పీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి, అక్కడి నుంచే పరిపాలన సాగించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో, కార్యాలయాన్ని ఇతర ప్రాంతానికి తరలించే ప్రయత్నాలను నిరసిస్తూ బీజేపీ నాయకులు, కార్యకర్తలు సోమవారం మున్సిపల్ బిజెపి శాఖ అధ్యక్షుడు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ ప్రధాన చౌరస్తా లో భారీ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కేంద్రంలోనే డీఎస్పీ కార్యాలయాన్ని నిర్మించి, ఇక్కడి నుంచే పోలీసు పరిపాలన కొనసాగించాలని వారు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జగన్ రెడ్డి మాట్లాడుతూ...ప్రభుత్వం జిన్నారం కేంద్రంగా డీఎస్పీ కార్యాలయం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నప్పటికీ, కొందరు నాయకులు, అధికారులు కార్యాలయాన్ని మరో ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. జిన్నారం పేరుతో ఇతర ప్రాంతంలో కార్యాలయం ఏర్పాటు చేయడం సరికాదని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిన్నారంలోనే డీఎస్పీ కార్యాలయాన్ని నిర్మించి, స్థానిక ప్రజలకు పోలీసు సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం బిజెపి నాయకులు కార్యకర్తలు తాసిల్దార్ ఆంటోనీకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ నిరసన ర్యాలీలో మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రతాపరెడ్డి, ఉమ్మడి మండలానికి చెందిన బీజేపీ కౌన్సిలర్లు, నాయకులు నర్సింగరావు, అశోక్ కుమార్, రాజిరెడ్డి, సుధాకర్, పల్నాటి శ్రీనివాస్‌తో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ నూతన ఓటర్ల ఆన్‌లైన్ నమోదు కార్యాలయం ప్రారంభం

కాప్రా (వూదయం ప్రతినిధి అక్టోబర్ 26, మేడ్చల్ జిల్లా

ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం, హెచ్‌బీ కాలనీ డివిజన్‌లో బీజేపీ హెచ్‌బీ కాలనీ డివిజన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ నూతన ఓటర్ల ఆన్‌లైన్ నమోదు కార్యాలయాన్ని ఎల్ఐజీ75లో ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు రామ్ ప్రదీప్ మునుగంటి మాట్లాడుతూ, అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఎమ్మెల్సీ ఓటును ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని కోరారు.

గ్రేటర్ హైదరాబాద్

ఓట్ బచావో – దేశ్ బచావో ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- **మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ నాయకులు**

మేడ్చల్, అక్టోబర్ 26, (వుదయం ప్రతినిధి),

మేడ్చల్-మల్కాజిరి అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఆదేశాల మేరకు చేపట్టిన 'ఓట్ బచావో - దేశ్ బచావో' ప్రచార కార్యక్రమంలో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అధ్యక్షతన జిల్లా స్థాయి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఐసీసీ అబ్జర్వర్ మోహన్ కుమార మంగళం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణ, ఓటు హక్కు సంరక్షణ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'ఓట్ బచావో - దేశ్ బచావో' ప్రచారాన్ని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు పార్టీ శ్రేణులందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఈ ప్రచార కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చురుకుగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం కీలకమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సభూపతి రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకులు పాల్గొన్నారు.

నిజాంపేట్ లో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

బాచుపల్లి, అక్టోబర్ 26,(వుదయం ప్రతినిధి),

నిజాంపేట్ లో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసి నాగరాజు పాల్గొని రామాయణ మహా కావ్యాన్ని రచించి, భారతీయ సంస్కృతి, ధర్మం, నైతిక విలువలను ప్రపంచానికి చాటిచెప్పిన ఆదికవి వాల్మీకి మహర్షికి ఘన నివాళులర్పించారు.

వాల్మీకి మహర్షి జీవితం, ఆయన సాహిత్య సేవలు, సమాజానికి అందించిన సందేశం గురించి వారు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రచించిన రామాయణం కేవలం ఒక మహాకావ్యం మాత్రమే కాదని, అది మానవ జీవితానికి మార్గదర్శకమైన గొప్ప గ్రంథమని, సత్యం, ధర్మం, న్యాయం, కర్తవ్య నిష్ఠ, కుటుంబ విలువలు, మానవత్వం వంటి ఆదర్శాలను రామాయణం తరతరాలకు అందిస్తోందని వివరించారు. వాల్మీకి మహర్షి జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, వ్యక్తి తన జీవితంలో ఉన్నతమైన మార్పును సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవగలడనే సందేశాన్ని ఆయన జీవితం అందిస్తోందని అన్నారు. వాల్మీకి మహర్షి సాహిత్య వారసత్వాన్ని భావితరాలకు పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ముఖ్యంగా యువత ఆయన బోధనలను తెలుసుకొని సత్యం, ధర్మం, సమానత్వం, సామాజిక బాధ్యత వంటి విలువలను తమ జీవితాల్లో ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బండారి లేఔట్ బీజేపీ అధ్యక్షులు బిక్షపతి యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి జోజప్ప, జయ దుర్గ భవాని వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు నరసింహ, ఎస్సీ మోర్చా సీనియర్ నాయకులు కొంకి రాము తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలలోని అన్ని వర్గాలకు న్యాయం జరగాలి

- **జానో జాగో సంఘం నేత సయ్యద్ నిసార్ అహ్మద్**

హైదరాబాద్,అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి)

ముస్లిం సమాజంలోని అట్టడుగు వర్గ ముస్లింలకు కూడా న్యాయం జరగాల్సిన అవసరమెంతైనా ఉందని జానో జాగో ముస్లింల అభివృద్ధి సంస్థ సంఘం జాతీయ అధ్యక్షులు సయ్యద్ నిసార్ అహ్మద్ పేర్కొన్నారు. ముస్లింలలోని కిందిస్థాయి వర్గాలకు కూడా రాజకీయ రంగంలో ప్రాధాన్యత దక్కాలని ఆయన అభిప్రాయపడ్డారు. ముస్లింలలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరగాలని ఆయన స్పష్టంచేశారు. తమ జానో జాగో సంఘంలో అన్ని వర్గాల ముస్లింలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ముస్లింలలోని వివిధ వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని అమలు చేయాల్సిందిగా ప్రభుత్వం ముందు డిమాండ్లు పెడతామన్నారు. ఎం.డీ.షబ్బీర్ ఆధ్వర్యంలో వివిధ ముస్లిం వర్గాలతో కూడిన ముస్లిం సంచార తెగల సంఘాల నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జానో జాగో సంఘం జాతీయ అధ్యక్షులు సయ్యద్ నిసార్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సయ్యద్ నిసార్ అహ్మద్ మాట్లాడుతూ వివిధ వర్గాల ముస్లింలంతా ఏకమై సమాజంలోని తమ భావసారూప్యం కలిగిని బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలతో కలసి ఓ రాజకీయ శక్తిగా ఎదగాల్సిన అసవరం ఎంతైనా ఉందన్నారు. మత రాజకీయాలు ఏ మతానికి చెందిన వారికైనా మేలు చేయవని ఆయన స్పష్టంచేశారు అందుకే ముస్లిం సమాజం తమ భావసారూప్యం కలిగిన ఇతర వర్గాలతో కలిసి రాజకీయాలను శాసించే స్థాయికి ఎందగాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఆ దిశగా తమ జానో జాగో సంఘం పనిచేస్తోందని ఆయన వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘం వ్యవస్థాపకులు ఎం.డీ.షబ్బీర్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులైతున్నా సంచార ముస్లింలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు. ఇది కేవలం మోసగించడమేనని స్పష్టం చేశారు. జానో జాగో సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఇమాం సాహేబ్ మాట్లాడుతూ ముస్లిం సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఒకే గొడుగు ఒకే అజెండా కిందకు రావాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వివిధ ముస్లిం వర్గాల నేతలు ఫకీర్ జహంగీర్, హుస్సేన్, బడేసాబ్, ముజహిద్, వాసీమ్ అహ్మద్, ఫకీర్ జహంగీర్, హుస్సేన్, ప్రొఫెసర్ అన్వార్, అబూబాకర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన పదవులు.. బీజేపీ నేతలకు ఘన సన్మానం!

- **పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలి: ఎ. వినయ్ కుమార్**

ముషీరాబాద్, అక్టోబర్ 26(వుదయం)

భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తూ, పార్టీ అభివృద్ధికి నూతనంగా నియమితులైన నాయకులు అంకితభావంతో పనిచేయాలని బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ. వినయ్ కుమార్ పిలుపునిచ్చారు.గాంధీనగర్ డివిజన్‌లో జిల్లా, డివిజన్ స్థాయిల్లో నూతన పదవులు చేపట్టిన బీజేపీ నాయకులను సోమవారం డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో ఆయన ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన నేతలకు అభినందనలు తెలియజేస్తూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

నూతన ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి రాబోయే హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని వినయ్ కుమార్ పేర్కొన్నారు. పట్టభద్రుల ఓటర్ల నమోదును పటిష్ఠంగా చేపట్టి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. మూడు జిల్లాల్లోనూ ఎమ్మెల్సీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుందనే ధీమాను ఆయన వ్యక్తం చేశారు.

నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులు వీరే..

సికింద్రాబాద్ మహంకాళి జిల్లా మీడియా కోఆర్డినేటర్‌గా రత్న సాయి చంద్, జిల్లా ఎంప్లాయీస్ సెల్ కన్వీనర్‌గా కె. రాజు (వీఎస్‌టీ), గాంధీనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా సుక్క నర్సింహ, మహిళా మోర్చా నుంచి సంధ్యారాణి, ఓబీసీ మోర్చా నుంచి లక్ష్మణ్ యాదవ్, ఎస్సీ మోర్చా నుంచి సీహెచ్ యాదగిరి, యువ మోర్చా (బీజేవైఎం) నుంచి టి. జ్ఞానేశ్వర్, మైనారిటీ మోర్చా నుంచి రహమత్ అలీతో పాటు వివిధ మోర్చాల అధ్యక్షులకు వినయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు వి. నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరావు, ఆనందరావు, నాయకులు నీరజ్, శేషికాంత్, అనుష, పూర్ణదేవి తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేటలో పట్టభద్రుల ఓటర్ నమోదు కేంద్రం ఏర్పాటు

రామన్నపేట, అక్టోబర్ 6:

నకిరేకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ వేముల వీరేశం గారి ఆదేశాల మేరకు రామన్నపేట మండల కేంద్రంలో పట్టభద్రుల ఓటర్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పున్న జగన్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ సింగిరెడ్డి మల్లారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .ఈ సందర్భంగా మండల అధ్యక్షులు జగన్మోహన్ మాట్లాడుతూ... పట్టభద్రులందరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని, ప్రతి ఒక్క పట్టభద్రుడు ఓటర్ గా నమోదు అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు.

కృష్ణగిరి పాదాలగుట్ట స్వామి మహత్యం

కృష్ణ పాదాల సాక్షిగా పునర్జన్మ పొందిన నా కొడుకు!"

- **క్రిష్ణగిరి పాదాలగుట్ట కృష్ణ పాదాలతోనే నా కొడుకు నేడు బ్రతికాడు.. .అందుకే మొక్కు చెల్లించుకుంటున్నా..**
- **మౌనిక నాగరాజు దంపతులు..**

శంకర్ పల్లి అక్టోబర్ 26 (వుదయం)

గత మూడు నెలల క్రితం మా కొడుకు యశ్వంత్ అనారోగ్యపాలు కావడంతో కాంటినెంటల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని ఆ సందర్భంలో ఈ క్రిష్ణగిరి పాదాల గుట్ట పాదాల స్థాపన యూట్యూబ్ లో వీడియో చూసి నా కొడుకుని బ్రతికిస్తే పాదాలకు పంచామృత అభిషేక పూజలు చేస్తానని మొక్కినట్లు నాగరాజు మౌనిక దంపతులు పేర్కొన్నారు వారి కొడుకు మంచి ఆరోగ్యంతో కోలుకొని ఇంటికి రావడంతో మొక్కు చెల్లించుకునే నే పథ్యంలో పౌర్ణమి సందర్భంగా కృష్ణ గురించి పాదాలకు కృష్ణ పాదాలకు తన కొడుకుతో సహా బంధువులతో పంచామృత అభిషేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా నాగరాజు మౌనిక దంపతులు మాట్లాడుతూ ఈ పచ్చని పకృతి ఈ గుట్టను చూస్తుంటే సనాతన హైందవ ధర్మం గుర్తుకొస్తున్నాయని పాదాలు కడుగుతుంటే తిరుపతి కొండపై ఉన్న తిరుమల పాదాలు తాకిన అనుభూతి కలిగిందన్నారు సందీప్ మరకత శివలింగ నామకరణ భక్తులు ఆలేపున నిర్మాణ స్వీకారకులు నరేష్ కుమార్ గారు ఈ క్రిష్ణగిరి పాదాలగుట్ట పాదాలు స్థాపించడం శ్రీ రాధాకృష్ణ ఆలయ క్షేత్రం గుడికి శ్రీకారం చుట్టడం ఎంతో గొప్ప విషయం అని అదిదైవ సంకల్పం అని కొని ఆడారు. తన కొడుకు నేడు ఇక్కడికి రావడం అంటే ఆ కృష్ణుని అనుగ్రహమే అని అన్నారు నరేష్ అన్న మీరు ఇంకా ఇలాంటి పురాతన సనాతన ఆలయాలను వెలుగులోకి తీసుకురావాలని తాము కూడా మీకు అండగా ఉంటామని పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో సేవా ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కార్తీక్ గ్రామ పెద్దలు ఆర్ రామ లక్ష్మయ్య ముదిరాజ్ జంగయ్య భూపతిరెడ్డి మాజీ సర్పంచ్ రామచంద్రయ్య ఆర్ రాజు హరికృష్ణ ఆర్ జంగయ్య శ్రీశైలం గౌడ్ రాములు గౌడ్ శ్రీనివాస్ చరణ్ ప్రశాంత్ రమేష్ సుధాకర్ వినయ్ సత్యనారాయణ గౌడ్ పర్వేద రామ చందర్ యాదవ్ పూజారులు కేదారి చారి ఆదిత్య విద్యార్థిని విద్యార్థులు రైతులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ పెండింగ్ దరఖాస్తులను గడువులోగా పరిష్కరించాలి

రంగారెడ్డి జిల్లా

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలి - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డిసోమవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ పురోగతి, ఫారం6, 7, 8 దరఖాస్తుల పెండింగ్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు తదితర ఎన్నికల అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఫారం6, 7, 8 దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో తప్పుగా మ్యాపింగ్ అయిన ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతలను నిర్ధారించాలని, అనర్హులుగా గుర్తించిన సందర్భాల్లో అందుకు గల కారణాలను సంబంధిత ఆధారాలతో సహా రికార్డుల్లో నమోదు చేయాలని ఆదేశించారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టిపట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని సీఈఓ సూచించారు. ఓటరు నమోదు దరఖాస్తుల స్వీకరణకు నవంబర్ 6 చివరి తేదీ అని తెలిపారు.

ఫారం18 ద్వారా అందిన దరఖాస్తులను సంబంధిత అసలు విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో క్షుణ్ణంగా పరిశీలించి, నకిలీ, తప్పుడు, డూప్లికేట్ దరఖాస్తులను గుర్తించాలని ఆదేశించారు. అనధికార వ్యక్తుల ద్వారా ధ్రువీకరణ పత్రాల పరిశీలన జరగకుండా చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అర్హులైన పట్టభద్రులకు విస్తృతంగా అవగాహన కల్పించి, గడువులోగా దరఖాస్తులు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని, ఆమోదించిన మరియు తిరస్కరించిన దరఖాస్తుల వివరాలను సంబంధిత కార్యాలయాల్లో ప్రదర్శించాలని సూచించారు.పెండింగ్ దరఖాస్తులను గడువులోగా పరిష్కరిస్తాం - జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డిజిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న ఎన్నికల సంబంధిత దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, స్పష్టమైన కారణాలతో కూడిన స్పీకింగ్ ఆర్డర్లు జారీ చేస్తామని పేర్కొన్నారు. అనవసర జాప్యాన్ని నివారిస్తూ, పెండింగ్ అంశాలపై నిరంతర పర్యవేక్షణ చేపడతామని, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల విభాగం అధికారి రవీంద్ర గుప్తా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వేడుకలను విజయవంతం చేయాలి

- **జిన్నారం మండల జానపద కళాకారుడు మల్లేష్**

జిన్నారం అక్టోబర్ 26(వుదయం ప్రతినిధి)

వచ్చేనెల నవంబర్ 3న సిరిసిల్ల పట్టణ కేంద్రంలో తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ, తెలంగాణ ఫోక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న తెలంగాణ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలని తెలంగాణ సంస్కృతిక శాఖ సారథి, జిన్నారం మండల జానపద కళాకారుడు మల్లేష్ పిలుపునిచ్చారు. సోమవారం జిన్నారంలో మల్లేష్ మాట్లాడుతూ... ప్రతి కళాకారుడు కార్యక్రమ ప్రచారంలో భాగస్వామై తన వంతు సహకారం అందించాలని కోరారు. కళాకారుల ఐక్యతే బలమని, హక్కుల సాధనకు ఐకమత్యంతో ముందుకు సాగాలని అన్నారు. కళాకారుల సమస్యల పరిష్కారం, భవిష్యత్తు కోసం అందరూ సంఘటితంగా కృషి చేయాలని మల్లేష్ విజ్ఞప్తి చేశారు.

కుమ్రం భీమ్ వర్ధంతి సందర్భంగా నెహ్రూ శతజయంతి గిరిజన

మ్యూజియంలో ఘనంగా నివాళులు

హైదరాబాద్, అక్టోబర్ 26 :

కుమ్రం భీమ్ వర్ధంతిని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని నెహ్రూ శతజయంతి గిరిజన మ్యూజియంలో నిర్వహించిన కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి, సంచాలకులు శ్రీ సంతోష్ బి. ఎం., ఐఏఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కుమ్రం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు శ్రీ వి. సర్వేశ్వర రెడ్డి, ట్రైబల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డా. వి. సముజ్వల, గిరిజన మ్యూజియంల సంరక్షకులు డా. సత్యనారాయణ ద్యావనపల్లి, గిరిజన సంక్షేమ శాఖ చీఫ్ ఇంజినీర్ శ్రీ బాలు, ఎస్సీ హేమలత, సహ సంచాలకులు శ్రీమతి విజయలక్ష్మి తదితర ఉన్నతాధికారులు, శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు. వారంతా కుమ్రం భీమ్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఆయనకు నివాళులర్పించారు.

హెచ్ఎమ్డబ్ల్యూఎస్ఎస్బి ద్వారా

తాగునీటి సరఫరా చేయాలి

- **ప్రజావాణిలో దండే రమాకాంత్ ఫిర్యాదు**

జిన్నారం అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి)

గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజిపల్లి గ్రామ ప్రజలకు హెచ్ఎమ్డబ్ల్యూఎస్ఎస్బి ద్వారా తాగునీటి సరఫరా చేయాలని ఆర్కే ఫౌండేషన్ చైర్మన్, అడ్వకేట్ దండే రమాకాంత్ కోరారు. ఈ మేరకు సోమవారం జిన్నారం మున్సిపల్ కమిషనర్ నరేందర్ రెడ్డికి ప్రజావాణిలో ఫిర్యాదు అందజేశారు. అనంతరం గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ తాన్యాతో హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై ద్వారా కాజిపల్లికి వాటర్ అందించేలా చర్యలు తీసుకోవాలని చర్చించారు.... గ్రామ ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించి, హెచ్ఎండి డబ్ల్యూఎస్ ఎస్ ద్వారా నీటిని అందించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. త్వరలో ఈ అంశంపై అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని అధికారులను కోరారు.

కార్యక్రమంలో వావిలాల మాజీ సర్పంచ్ రవీందర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాహిత్య చరిత్రలో వాల్మీకి మహర్షిది విశిష్టమైన స్థానం

జిన్నారం తహసిల్దార్ ఆంటోనీ

జిన్నారం అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి)

జిన్నారం తాహసిల్దార్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి తాసిల్దార్ ఆంటోనీ పూలమాలలు వేసి సిబ్బందితో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతీయ సంస్కృతి సాహిత్య చరిత్రలో వాల్మీకి మహర్షికి విశిష్టమైన స్థానం ఉందన్నారు. రామాయణ మహా కావ్యాన్ని రచించి ప్రపంచానికి ధర్మం సత్యం న్యాయం మానవతా విలువలను చాటి చెప్పిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని కొనియాడారు. ఆయన రచించిన రామాయణం తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తూ సమాజానికి నైతిక విలువలను బోధిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కరుణాకర్, ఆర్ ఐ శ్రీనివాస్, కౌన్సిలర్ సతీష్, కార్యాలయ సిబ్బంది స్వప్న, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

మహర్షి వాల్మీకి బోధనలు సమాజానికి మార్గదర్శకం

జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి

రంగారెడ్డి జిల్లా

రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ కె. కిరణ్మయి పాల్గొని మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి రచించిన రామాయణం ధర్మం, నీతి, సత్యం, ఆదర్శ జీవన విలువలను సమాజానికి బోధిస్తుందని పేర్కొన్నారు. మహర్షి వాల్మీకి జీవితం, ఆయన రచనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. మహర్షి వాల్మీకి బోధించిన విలువలను ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ సమాజంలో ఐక్యత, సోదరభావం, నైతిక విలువలను పెంపొందించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి కేశురామ్, అధికారులు, సిబ్బంది, వాల్మీకి సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఓట్ బచావో – దేశ్ బచావో ప్రచారంపై కాంగ్రెస్ జిల్లా స్థాయి సమావేశం

ఓటు హక్కు, ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పిలుపు

మేడిపల్లి వుదయం ప్రతినిధి అక్టోబర్ 26.

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఆదేశాల మేరకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం బోడుప్పల్‌లోని పీఎంజీ గ్రాండ్‌లో జిల్లా స్థాయి విలేకరుల సమావేశం నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఏఐసీసీ అబ్జర్వర్ మోహన్ కుమార మంగళం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా 'ఓట్ బచావో - దేశ్ బచావో' ప్రచార కార్యక్రమంపై పార్టీ నాయకులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఓటు హక్కు పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల సంరక్షణ లక్ష్యంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై నాయకులతో చర్చించారు. ఈ ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని సమావేశంలో దిశానిర్దేశం చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి కొల్లాన్ హనుమంత్, సీనియర్ నాయకులు భూపాతి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు పాల్గొన్నారు.

"న్యూఢిల్లీలో నవంబరు 1న ర్యాలీని షెడ్యూల్ చేశాం. దీనిపై వర్తక సంఘాలు అప్పీల్ చేశాయి. వారి అభ్యర్థనపై ఈ రోజు లేదా రేపటిలోగా పార్టీ నాయకత్వం చర్చించి ఓ నిర్ణయం తీసుకుంటాం. మేం చేసే ఈ ఆందోళన ప్రజల కోసమే. ఓటు చోరీ అనేది చాలా తీవ్రమైన అంశం. ప్రజలకు ఓటు వేసే హక్కు లేకపోతే ఏ వర్తకుడు కూడా వ్యాపారం చేసుకోలేరు. భవిష్యత్తు కోసం కలలు కనే విద్యార్థులకు ఎలాంటి సాయం అందదు."

- మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అధ్యక్షుడు

వే'మన' పద్యం

అనువుగాని చోటనధికులమనరాదు
గొంచమైన నదియు గొదువగాదు
కొండ యద్దమందు గొంచెమైయుండదా!
విశ్వదాభిరామ వినురవేమ



సంపాదకీయం

భారతీయ ఆత్మకు పునర్జీవనం ఎప్పుడు?

భారత రాజకీయాల్లో నేడు చోటుచేసుకుంటున్న పరిణామాలను కేవలం అధికార, ప్రతిపక్షాల మధ్య జరిగే రాజకీయ పోరాటంగా మాత్రమే చూడలేం. ఇవి దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ స్వరూపాన్ని, పౌర స్వేచ్ఛల భవిష్యత్తును, రాజ్యాంగ విలువల పట్ల పాలకుల నిబద్ధతను ప్రశ్నిస్తున్న పరిణామాలు. అధికార కేంద్రీకరణ, నిరసనలపై ఆంక్షలు, విమర్శకులపై చట్టాల ప్రయోగం, యువతలో పెరుగుతున్న అసంతృప్తి.. ఇవన్నీ భారత ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న అంతర్గత సవాళ్ల తీవ్రతను తెలియజేస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాజకీయాల్లో భారతీయ ఆత్మకు ఉన్న స్థానం ఏమిటన్న ప్రశ్న ప్రాధాన్యం సంతరించుకుంటోంది. భారతదేశానికి స్వాతంత్ర్యం లభించి దశాబ్దాలు గడిచినా, పాలనా యంత్రాంగంలోనూ, పోలీసు వ్యవస్థలోనూ వలస పాలన నాటి అధికార ధోరణులు పూర్తిగా తొలగిపోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజలను సేవించాల్సిన వ్యవస్థలు ప్రజలపైనే అధికారాన్ని ప్రదర్శించే పరిస్థితులు ప్రజాస్వామ్యానికి ఆందోళనకరం. శాంతియుతంగా నిరసన తెలిపే విద్యార్థులు, మహిళలు, సామాజిక కార్యకర్తలపై బలప్రయోగం జరిగినప్పుడు అది కేవలం శాంతిభద్రతల అంశంగా మిగిలిపోదు; పౌరుల ప్రాథమిక హక్కుల పరిరక్షణకు సంబంధించిన ప్రశ్నగా మారుతుంది.ప్రజాస్వామ్యంలో జాతీయ భద్రతకు ప్రాధాన్యం ఉన్నప్పటికీ, ఆ పేరుతో పౌర స్వేచ్ఛలను నిరవధికంగా పరిమితం చేయడానికి వీల్లేదు భీమా కోరేగావ్ కేసులో నిందితులు, షార్జీల్ ఇమామ్, ఉమర్ ఖలీద్ వంటి వారి కేసులు విచారణకు ముందున్న నిర్బంధం, వ్యక్తిగత స్వేచ్ఛ, న్యాయ ప్రక్రియలో జాప్యం వంటి అంశాలపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తాయి. అయితే, ప్రతి కేసులోని ఆరోపణలు, న్యాయస్థానాల పరిశీలనలు, వ్యక్తిగత బాధ్యతలను వాటి ప్రత్యేక వాస్తవాల ఆధారంగానే అంచనా వేయాలి. .కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వాల కాలంలో ప్రవేశపెట్టిన లేదా విస్తరించిన కొన్ని చట్టాలను నేటి పాలకులు కూడా ఉపయోగిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. గతంలో ఒక పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సమర్థించిన నిర్బంధ అధికారాలను, ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత మాత్రమే తప్పుబట్టడం రాజకీయ నైతికతకు పరీక్ష. పౌర హక్కుల విషయంలో ద్వంద్వ ప్రమాణాలకు తావుండకూడదు.జాతీయ జెండా దేశ ప్రజలందరి సమష్టి గౌరవానికి ప్రతీక. , సంస్థల స్వతంత్రతను గౌరవించడం కూడా. ప్రభుత్వాన్ని విమర్శించడం దేశాన్ని వ్యతిరేకించడం కాదనే ప్రజాస్వామ్య సూత్రాన్ని పాలకులూ, ప్రతిపక్షాలూ సమానంగా అర్థం చేసుకోవాలి.అయితే, ప్రతి నిరసనలోనూ ఒకే రాజకీయ ఉద్దేశం ఉంటుందని భావించడం ఎంత తప్పో, ప్రతి ప్రభుత్వ చర్యనూ అణచివేతగా అభివర్ణించడం కూడా అంతే సరికాదు. సంఘటనలను వాస్తవాల ఆధారంగా పరిశీలించడం, చట్టబద్ధమైన నిరసనకు రక్షణ కల్పించడం, హింసకు తావులేకుండా ప్రజాస్వామ్య సంభాషణను ప్రోత్సహించడం సమతుల్యమైన పాలనకు అవసరం. ప్రపంచం ముందు బలమైన దేశంగా నిలవాలంటే, దేశంలోని ప్రతి పౌరుడికి భద్రత, న్యాయం, సమాన అవకాశాలు కల్పించాలి. ప్రభుత్వంపై విమర్శలు చేసే వ్యక్తికి కూడా చట్టపరమైన రక్షణ ఉంటుందనే విశ్వాసం కల్పించాలి. నిరసనలను బలప్రయోగంతో అణచివేయడం తాత్కాలికంగా పరిస్థితిని అదుపులోకి తీసుకురావచ్చు. . భారతీయ ఆత్మ అనేది ఒక పార్టీకి, ఒక సిద్ధాంతానికి లేదా ఒక వర్గానికి మాత్రమే చెందినది కాదు. భిన్నత్వంలో ఏకత్వం, సహనం, సహజీవనం, న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ వంటి విలువల సమాహారమే భారతీయ సమాజపు నిజమైన బలం. అధికారాన్ని ప్రశ్నించే పౌరుడిని శత్రువుగా కాకుండా ప్రజాస్వామ్య భాగస్వామిగా చూడగలిగినప్పుడే ఈ విలువలకు సార్థకత చేకూరుతుంది.అవినీతి, అధికార దుర్వినియోగం, రాజకీయ ప్రతీకారాలు, పాతకాలపు అధికార ధోరణులు ఏ రూపంలో ఉన్నా వాటిని తిరస్కరించాలి. ప్రభుత్వాలు మారడం మాత్రమే వ్యవస్థాగత మార్పునకు హామీ కాదు. పాలనా సంస్కృతిలో మార్పు రావాలి. చట్టం ముందు అందరూ సమానులనే భావన ఆచరణలో కనిపించాలి. పోలీసు వ్యవస్థ రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా పనిచేయాలి. న్యాయ ప్రక్రియలో జాప్యం తగ్గాలి. యువతకు ఉపాధి అవకాశాలు పెరగాలి. ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ప్రజలకు నిర్భయంగా ఉండాలి.భారత ప్రజాస్వామ్య భవిష్యత్తు అధికార పక్షం విజయాలపైనా, ప్రతిపక్షాల రాజకీయ వ్యూహాలపైనా మాత్రమే ఆధారపడలేదు. రాజ్యాంగ విలువలను ఎంతగా గౌరవిస్తున్నాం, పౌరుల స్వేచ్ఛను ఎంత సమర్థంగా పరిరక్షిస్తున్నాం, విభేదాలను ఎంత ప్రజాస్వామ్యబద్ధంగా పరిష్కరిస్తున్నాం అనే అంశాలే దాని అసలు కొలమానాలు.

రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

ప్రత్యేక చట్టాలకు నోచుకోని ఆదివాసీలు

ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీకి వ్యతిరేకంగా, పాలక వర్గాల దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ, గిరిజన హక్కుల కోసం 'జల్ జంగిల్ జమీన్' నినాదంతో మడమ తిప్పని పోరాటాలు చేసి, ప్రాణాలర్పించిన పోరాట యోధుడు కొమురం భీం.

గిరిజన గోండు తెగకు చెందిన కొమురం చిన్నూమ్, సోంబాయి దంపతులకు 1901 అక్టోబర్ 22న అవిభక్త ఆదిలాబాద్ జిల్లా, ఆసిఫాబాద్ తాలూకాలోని సంకేపల్లి గ్రామంలో జన్మించి, ఆసిఫాబాద్ పరిసర ప్రాంతాలు, జోడేఘాట్ గుట్టలు కేంద్రంగా నిజాం నవాబుపై గెరిల్లా పోరాటాన్ని కొనసాగించి, కుర్దు పటేల్ అనే నమ్మకద్రోహి ఇచ్చిన సమాచారంతో, అర్ధరాత్రి కొమురం స్థావరాలను సైన్యం చుట్టుముట్టగా జోడేఘాట్ అడవుల్లో 1940, అక్టోబర్ 27 న, అంటే ఆదివాసీలు పవిత్రంగా భావించే ఆశ్వీయుజ శుద్ధ పౌర్ణమి రోజున వీరమరణం పొందాడు భీం.కొమురం భీం స్ఫూర్తితో...దేశంలో తమ హక్కుల సాధన కోసం ఆదివాసీ సమాజాలు ఉద్యమించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. బ్రిటిష్ చట్టాలకు వ్యతిరేకంగా బిర్సాముండా, సంతాల్‌లు ,తిరుగుబాటు చేశారు. జల్, జంగల్, జమీన్ కోసం సాయుధ పోరాటాలు చేశారు. తమపై సాగుతున్న అన్నిరకాల దోపిడీ, పీడనలను ఎదిరించారు. అనేకసార్లు ఓటమి చెందినా తమ ఉనికే ప్రశ్నార్థకంగా మారుతున్న పరిస్థితులలో, తమ అస్తిత్వం కోసం అలుపెరుగని పోరాటాలు నేటికీ కొనసాగిస్తూనే ఉన్నారు. జీవన పోరాటంలో అరితేరిన వారు ఆదివాసీలు. వారు నివసించే ప్రాంతాలు పుష్కలమైన సహజ వనరులతో కళకళలాడు తుండేవి. సాటి మానవులుగా అనేక దేశాలలో వారికి తగిన గుర్తింపు, రక్షణ లేదు. ఆయా దేశాలలో కనీసపు చట్టాలు, హక్కులు కూడా లేవు.

నాగరిక సమాజపు కొత్త పోకడలకు దూరంగా తమ కట్టు, బొట్టూ, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటు, తరతరాలుగా భావి తరాలకు అందిస్తున్నారు. యేడాది పొడవునా వారు జరుపుకునే పండుగలు, వేడుకల్లో వారి సంస్కృతి ప్రతిబింబిస్తుంది.ఆదివాసీలు ఒడిషా, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, మిజోరం, అండమాన్ నికోబార్ దీవులలో ఎక్కువగా జీవిస్తున్నారు. మన దేశంలో సుమారు 600 ఆదివాసీ తెగలు గుర్తించ బడ్డాయి. భారత రాజ్యాంగం వీరికి చట్టపరమైన రక్షణలు కల్పించింది. 1874లోనే ప్రత్యేక షెడ్యూల్డ్ జిల్లాల చట్టం చేయబడింది. 1917లో ఆదివాసీ తెగల నివాస ప్రాంతాలలో ఉమ్మడి భూమి హక్కులు ఇవ్వబడ్డాయి. ఆదివాసీ తెగలకు అటవీ భూములపై హక్కులు కల్పిస్తూ 2006లో చట్టం చేయబడింది. చట్టం ప్రకారం అటవీ భూమిపై ఆధారపడి జీవిస్తున్న ప్రతి గిరిజన కుటుంబానికీ 10 ఎకరాల వరకూ పట్టా ఇవ్వవచ్చు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు కావస్తున్నా ఆదివాసీ తెగలు తమ సంప్రదాయపు భూముల నుంచి, అటవీ ప్రాంతం నుంచి నెట్టివేయ బడుతున్నారు. అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 1/70 చట్టం అమలులో ఉన్నది. గిరిజనుల సాంప్రదాయక భూములు గిరిజన తెగలకే దక్కాలి. గిరిజనేతరులకు షెడ్యూల్డ్ భూమిపై ఎట్టి హక్కూ లేదు. ఉభయ తెలుగు రాష్ట్రంలో షెడ్యూల్డ్ ప్రాంతంలో 48 శాతం సంప్రదాయక గిరిజన భూములను గిరిజనేతరులు ఆక్రమించు కున్నారు. ఆదివాసీ తెగల వాయిద్య పరికరాలు, వారి నృత్యాలు ప్రభుత్వం ప్రోత్సాహం లేక అంతరించి పోతున్నాయి. ఆదివాసీ ప్రాంతాలలోకి పర్యాటకం ప్రవేశించాక ఆదివాసీ కళలు వ్యాపార సరుకులుగా మారి పోయాయి .స్వాతంత్ర్యం వచ్చి యేళ్లు గడుస్తున్నా అభివృద్ధికి నోచు కోని గిరిపల్లెలు నేటి ఉన్నాయి. విద్య, వైద్య, రవాణా విషయంలో గిరిజన గూడాలు, తాండాల్లో నేటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నడవడానికి రోడ్డు, తాగటానికి నీటి సౌకర్యం కూడా లేని పల్లెలున్నాయి. ఇప్పటికి పోడు భూముల సమస్య, అటవీ భూములకు పట్టాలు, ప్రభుత్వ అజమాయిషీ కాకుండా గ్రామసభల ద్వారా స్వయం పాలన ఉద్దేశిత పీసా చట్టం అమలు కోసం గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీ సంఘాలు పోరాటాలను కొనసాగిస్తూనే ఉన్నాయి. తెలంగాణలో కేసిఆర్ ప్రభుత్వం వీరి స్వయం పరిపాలనే లక్ష్యంగా ప్రత్యేక గ్రామ పంచాయతీలు ఏర్పాటుచేసి ప్రత్యేక నిధులు కేటాయించింది కూడా. పోడు భూముల విషయంలోనూ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నది. అలా గిరిజన అభివృద్ధికి ఇతోధిక సంక్షేమ కార్యక్రమాల అమలు అనివార్యం. అత్యవసరం.

రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ జర్నలిస్ట్

క్షీణిస్తున్న రుతుపవనాలతో పెరగాల్సిన సంసిద్ధత

ప్రకృతి తన గమనాన్ని మార్చుకుంటున్న వేళ వర్షాకాలాన్ని ఇక పాత కొలమానాలతో మాత్రమే అంచనా వేయలేం. ఎక్కడో వర్షాభావం, మరెక్కడో కొద్ది రోజుల్లోనే భారీ వర్షం... ఈ వైవిధ్యం వ్యవసాయం నుంచి జలవనరుల నిర్వహణ వరకు కొత్త సవాళ్లను ముందుకు తెస్తోంది. ముఖ్యంగా నైరుతి రుతుపవనాలు లోటుతో ముగిసిన 2026లో, దక్షిణ భారతానికి కీలకమైన ఈశాన్య రుతుపవనాలు ఆశతో పాటు అప్రమత్తత అవసరాన్నీ గుర్తుచేస్తున్నాయి.

ఈ ఏడాది జూన్ నుంచి సెప్టెంబర్ వరకు దేశవ్యాప్తంగా 759.4 మిల్లీమీటర్ల నైరుతి రుతుపవన వర్షపాతం నమోదైంది. సాధారణంగా నమోదయ్యే 868.6 మిల్లీమీటర్లతో పోలిస్తే ఇది 12.6 శాతం లోటు. ముఖ్యంగా దక్షిణ ద్వీపకల్పంలో వర్షపాతం దీర్ఘకాల సగటులో 76 శాతానికే పరిమితమైంది. అంటే దాదాపు 24 శాతం లోటు నమోదైంది. ఈ గణాంకాల నేపథ్యంలో ఈశాన్య రుతుపవనాల ప్రాధాన్యం మరింత పెరుగుతోంది.

2026 అక్టోబర్‌డిసెంబర్ మధ్య దక్షిణ ద్వీపకల్పంలో ఈశాన్య రుతుపవన వర్షపాతం సాధారణ స్థాయిలో, అంటే లాంగ్ పీరియడ్ యావరేజ్‌లో 88 నుంచి 112 శాతం మధ్య ఉండే అవకాశం ఉంది. ఈ ప్రాంతానికి ఈ మూడు నెలల దీర్ఘకాల సగటు వర్షపాతం 334.13 మిల్లీమీటర్లు.

అయితే 'సాధారణ వర్షపాతం' అంటే అన్ని ప్రాంతాల్లోనూ సమానంగా వర్షం కురుస్తుందని భావించకూడదు. ఒక ప్రాంతంలో లోటు, మరో ప్రాంతంలో అధిక వర్షం, ఇంకోచోట కొద్దిరోజుల్లోనే భారీ వర్షపాతం నమోదు కావచ్చు. ఈ అసమానతే వ్యవసాయం, నీటి నిర్వహణ, పట్టణ ప్రణాళికకు అసలు సవాలు. పైగా ఉష్ణోగ్రతల్లో మార్పులు, ఎల్‌నినో వంటి సముద్ర వాతావరణ పరిణామాలు రుతుపవనాల స్వభావాన్ని మరింత సంక్లిష్టం చేస్తున్నాయి.

అందుకే ఇప్పుడు అవసరమైనది వర్షం కోసం ఎదురుచూడటం కాదు, వర్షానికి సిద్ధపడటం. ప్రాంతాలవారీ వాతావరణ అంచనాలను పంటల ఎంపిక, విత్తే సమయం, సాగునీటి ప్రణాళికతో అనుసంధానించాలి. రైతులకు ఎప్పటికప్పుడు స్థానిక వాతావరణ సమాచారం అందుబాటులో ఉండాలి. చెరువులు, కుంటలు, జలాశయాల్లో వర్షపు నీటిని సాధ్యమైనంతగా నిల్వ చేసి, వర్షాభావ సమయంలో ఉపయోగించుకునే వ్యవస్థలను బలోపేతం చేయాలి.

అదే సమయంలో భారీ వర్షాన్ని కూడా ఒక ముందస్తు నిర్వహణ అంశంగానే చూడాలి. పట్టణాల్లో డ్రైనేజీ వ్యవస్థలు, వరదనీటి మార్గాలు సమర్థంగా పనిచేసేలా చూడటం, గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు, కాలువలు, చిన్న జలవనరుల నిర్వహణకు నిరంతర ప్రాధాన్యం ఇవ్వడం అవసరం. ముందస్తు వాతావరణ హెచ్చరికలు చివరి గ్రామంలోని రైతు వరకు సకాలంలో చేరినప్పుడే సాంకేతిక పరిజ్ఞానం నిజమైన ప్రయోజనం అందిస్తుంది.

వాతావరణ మార్పులను మనం ఆపలేకపోవచ్చు. కానీ వాటి ప్రభావాన్ని ఎదుర్కొనే సామర్థ్యాన్ని మాత్రం పెంచుకోగలం. వర్షాభావంలో నీటిని ఆదా చేయడం, అధిక వర్షంలో నీటిని ఒడిసిపట్టడం,

సి. హెచ్.ప్రతాప్
77938 00743

అలాగే పోతాం..!

గడియారంలోని చిన్న
ముల్లు..
సమయాన్ని నిర్ణయిస్తుంది
మన చిన్న చిన్న అలవాట్లే..
మన వ్యక్తిత్వాన్ని
ఇనుమడిస్తాయి !
పెద్దగా గట్టిగా వృధాగా
అరిస్తే..
అబద్ధం ఎన్నటికీ నిజం కాదు
కదా
చిన్నగా మెల్లగా
అర్థవంతంగా..
మాట్లాడితేనే సదా
ఆకర్షణీయం !

సూది వలె కష్టమైనా
దూరుతూ..
సంబంధాల దారాన్ని
లాగుతూ..
ముక్కలైన మనసును
కలుపుదాం
జీవితంలో కలిసి ఉంటే కలదు
సుఖం !

ఓటమితో బంధం
బలపడితే..
మనస్ఫూర్తిగా ఓటమిని
అంగీకరిద్దాం
బంధాలను నిలుపుకోవడం
ఆనందం

సంపదలు బంధాలను
కొనలేదు కదా !
ముఖంపై చిరునవ్వుల
నాట్యం
మనసులో బాధల సునామీ..
జీవితం ఇలాగే సాగుతుంది
వాటిని ఎవరూ
తప్పించుకోలేరు !

అర్థం చేసుకోవడం నేర్చుకో
అపార్థాలు పొంచి ఉంటాయి
జాగ్రత్త

మనసులో సంబంధాలు
విడిపోయి..
మనుషుల నడుమ గోడలు
నిలుస్తాయి !

బలహీనంగా వచ్చాం అలాగే
పోతాం
ఖాళీ చేతులతో వచ్చాం
అలాగే పోతాం
ఏడుస్తూ వచ్చాం ఏడిపిస్తూ
పోతాం
నగ్నంగా వచ్చాం నగ్నంగానే
పోతాం !

కాలంతో పాటు మార్పు
సహజం
మార్పుకు మన అనుమతి
అక్కర్లేదు
మన శరీరమే క్షణక్షణం
మారుతోంది
మనుషులు, మనసులు
మాత్రం మారరా !

కొన్ని బంధాలను
మదిలించుకోవాలి
కొన్నింటిని ససేమిరా
వదులుకోవద్దు
బంధాల ముడులే ఆనంద

తీరాలు
సంతోషం కరువైతే కన్నీటి
సంద్రాలు !
వచ్చి పోవడానికి కాదు ఈ
జన్మ..
చచ్చిపోయినా జన
నాలుకల్లో..
నానడానికి ఈ అద్భుత
జీవితం
పోతాం అని తెలిసి ఎన్నడా
దిగజారకు !

మధుసూదన్ రెడ్డి
9949700037

జాతీయం-అంతర్జాతీయం

రాహుల్ గాంధీకి త్రుటిలో తప్పిన ప్రమాదం

న్యూఢిల్లీ :
లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సోమవారం త్రుటిలో కారు ప్రమాదం నుంచి బయటపడ్డారు. యూపీలోని సుల్తాన్‌పూర్ వెళ్తుండగా పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్ వేపై ఆయన కాన్వాయ్‌లోని 5 కార్లు, ఒక అంబులెన్స్ ఒకదాన్ని ఒకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదం నుండి రాహుల్‌గాంధీ సురక్షితంగా బయటపడ్డారు. అమిత్ షాపై గతంలో చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన పరువు నష్టం కేసులో కోర్టుకు హాజరయ్యేందుకు సుల్తాన్‌పూర్ వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు సభ్యులు, భద్రతా సిబ్బంది గాయపడినట్లు సమాచారం.

రాహుల్ గాంధీ ప్రయాణిస్తున్న వాహనం కాన్వాయ్‌లో ముందు ఉండటంతో, ఆయన ప్రమాదం నుండి బయటపడ్డారు.

చైనా సైనికుల త్యాగం మరువలేనిది

- **ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ నివాళి**
- **ఉమ్మడిగా సోషలిస్టు లక్ష్యాలను చేరుకుంటామని ప్రకటన**

బీజింగ్:
ఉత్తర కొరియా (డిపిఆర్‌కె) అగ్రనేత కిమ్ జోంగ్ ఉన్ చైనాలో పర్యటించారు. ఈ సందర్భంగా కిమ్ మాట్లాడుతూ అమెరికా దురాక్రమణకు వ్యతిరేకంగా కొరియా యుద్ధంలో చైనా సైనికులు చేసిన త్యాగం మరువలేనిదని అన్నారు. శనివారం ఈశాన్య చైనాలోని లియావోనింగ్ ప్రావిన్స్‌కు చెందిన సరిహద్దు నగరం డాండాంగ్‌లో కిమ్ పర్యటించారు. ఈ సందర్భంగా కిమ్, షీ జిన్‌పింగ్‌కు తన ఆత్మీయ శుభాకాంక్షలు తెలియజేశారు. చైనా కమ్యూనిస్ట్ పార్టీ 20వ కేంద్ర కమిటీ ఐదో ప్లీనరీ సమావేశం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కీలకమైన చారిత్రక సందర్భంలో ఉత్తర కొరియాకు మద్దతుగా ప్రాణత్యాగం చేసిన చైనా పీపుల్స్ వాలంటీర్ల అమరులకు నివాళులర్పించేందుకు, ఆ వీరుల పట్ల తమ దేశ హృదయపూర్వక కృతజ్ఞతను, శాశ్వత గౌరవాన్ని తెలియజేసేందుకే డాండాంగ్ వచ్చానని కిమ్ చెప్పారు. ఈ ఏడాది జూన్‌లో షీ జిన్‌పింగ్ ఉత్తర కొరియాలో చేసిన చారిత్రక పర్యటన, ఇరు దేశాల సంబంధాలకు ఉన్న అత్యంత ప్రాధాన్యాన్ని చాటిందని, ద్వైపాక్షిక బంధంలో అది మైలురాయి అని అన్నారు. ఇరు దేశాల మధ్య సహకారానికి అవకాశాలు చాలా విస్తృతంగా ఉన్నాయని పేర్కొన్నారు. షీ జిన్‌పింగ్ నాయకత్వంలో చైనా ప్రజలు సాధించిన విశేష అభివృద్ధిని, అంతర్జాతీయంగా చైనాకు దక్కిన ప్రాధాన్యాన్ని ఉత్తర కొరియా ప్రశంసిస్తోందని కిమ్ అన్నారు. చారిత్రక స్నేహాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు, ఆచరణాత్మక సహకారాన్ని విస్తరించేందుకు, ఇరు దేశాల ప్రజలకు స్పష్టమైన ప్రయోజనాలు చేకూర్చేందుకు చైనాతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. చైనా రాజకీయ సలహా మండలి (సిపిపిసిసి) జాతీయ కమిటీ ఛైర్మన్, చైనా కమ్యూనిస్ట్ పార్టీ పొలిట్‌బ్యూరో స్టాండింగ్ కమిటీ సభ్యుడు వాంగ్ హునింగ్ ఆయన వెంట ఉన్నారు. వర్కర్స్ పార్టీ ఆఫ్ కొరియా ప్రధాన కార్యదర్శి, ఆ దేశ స్టేట్ అఫైర్స్ అధ్యక్షుడైన కిమ్‌కు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ తరపున ఆత్మీయ శుభాకాంక్షలను వాంగ్ తెలియజేశారు. శనివారం ఉదయం ''అమెరికా దురాక్రమణను ఎదిరించి, కొరియాకు సాయం చేసిన యుద్ధ స్మారక భవనం'' ప్రాంగణంలో కిమ్‌కు వాంగ్ స్వాగతం పలికారు. ఇద్దరూ కలిసి స్మారక స్తూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అమరులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా వాంగ్ మాట్లాడుతూ, ఇరు దేశాలు స్నేహం, పరస్పర సహకారంతో ఉమ్మడిగా సోషలిస్టు లక్ష్యాలను చేరుకుంటామని స్పష్టం చేశారు. అమెరికా దురాక్రమణను ప్రతిఘటించి, కొరియా యుద్ధంలో పోరాడేందుకు చైనా పీపుల్స్ వాలంటీర్లు ఉత్తర కొరియాలో అడుగుపెట్టి 76 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా కిమ్ ప్రత్యేకంగా డాండాంగ్ రావడం, పోరాటంలో పెనవేసుకున్న చైనా, ఉత్తర కొరియా స్నేహానికి ఆ దేశ పార్టీ, ప్రభుత్వం ఎంత విలువ ఇస్తున్నాయో చాటుతోందన్నారు. ఈ పర్యటన సంప్రదాయ స్నేహాన్ని ముందుకు తీసుకెళ్తుందని, స్నేహానికి ప్రజల మద్దతును బలోపేతం చేస్తుందని, రాజకీయ పరస్పర విశ్వాసాన్ని పెంచి సహకారం, అభివృద్ధిని ముందుకు నడిపిస్తుందని చెప్పారు. గత ఏడాది సెప్టెంబర్‌లో, ఈ ఏడాది జూన్‌లో షీ జిన్‌పింగ్, కిమ్ ఒకరి దేశంలో మరొకరు చారిత్రక పర్యటనలు చేసి అనేక కీలక అంశాల్లో ఏకాభిప్రాయానికి వచ్చారని, ఇవి ఇరు దేశాల సంబంధాలను కొత్త చారిత్రక దశలోకి తీసుకెళ్లాయని వాంగ్ పేర్కొన్నారు. ఇరు పార్టీల, దేశాల అగ్రనేతల మధ్య కుదిరిన ఏకాభిప్రాయాన్ని దృఢంగా అమలు చేసేందుకు, ఉమ్మడి సోషలిస్టు లక్ష్యాన్ని బంధంగా చేసుకుని సంబంధాలను మరింత అభివృద్ధి చేసేందుకు చైనా సిద్ధంగా ఉందని తెలిపారు.

యాలు నదిపై నిర్మించిన కొత్త చైనా-ఉత్తర కొరియా వంతెన ప్రారంభాన్ని అవకాశంగా తీసుకుని, ప్రజల రాకపోకలను, వాణిజ్య సహకారాన్ని విస్తరించి ఇరు దేశాల ప్రజలకు మరింత ప్రయోజనం చేకూర్చాలని వాంగ్ సూచించారు. సార్వభౌమత్వం, భద్రత, అభివృద్ధిని కాపాడుకునేందుకు శాంతియుత, స్థిరమైన బాహ్య వాతావరణాన్ని సృష్టించేలా వ్యూహాత్మక సంప్రదింపులను, సమన్వయాన్ని పెంచుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం వాంగ్, కిమ్ కలిసి డాండాంగ్‌లోని ఒక కార్ల ఫ్యాక్టరీని సందర్శించారు. ఉత్పత్తి విభాగాన్ని పరిశీలించి, అక్కడి అధికారుల వివరణ విన్నారు. కిమ్ డాండాంగ్ నుంచి తిరుగు ప్రయాణమైనప్పుడు, యాలు నదిపై ఉన్న కొత్త వంతెన వద్ద వాంగ్ ఆయనకు వీడ్కోలు పలికారు.

2018 నాటి పరువునష్టం కేసులో
రాహుల్ గాంధీ నిర్దోషి

లక్నో :
2018నాటి పరువునష్టం కేసులో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఉపశమనం లభించింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై 2018లో చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన పరువునష్టం కేసులో సుల్తాన్‌పూర్ జిల్లాలోని ఎంపి/ఎమ్మెల్యే కోర్టు సోమవారం రాహుల్ గాంధీని నిర్దోషిగా ప్రకటించింది. ''కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయంలో బెంగళూరులో చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన పరువు నష్టం కేసును సుల్తాన్‌పూర్‌లోని ప్రత్యేక ఎంపీఎమ్మెల్యే కోర్టు జడ్జి జస్టిస్ శుభం వర్మ కొట్టివేశారు'' అని ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా విభాగం చైర్మన్ కున్వర్ సింగ్ నిషాద్ తెలిపారు.2023లో రాహుల్‌గాంధీ కోర్టుకు హాజరై బెయిల్ పొందారు. ఈ కేసులో అక్టోబర్ 13న తీర్పు వెల్లడించనున్నట్లు కోర్టు గతంలో ప్రకటించింది. అనంతరం ఆ తేదీని అక్టోబర్ 26కి మార్చింది.ఈ కేసు విచారణకు హాజరయ్యేందుకు ఆయన సోమవారం ఉదయం లక్నోలోని చౌదరి చరణ్ సింగ్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అనంతరం సుల్తాన్‌పూర్ బయలుదేరారు. సుల్తాన్ పూర్ వెళుతుండగా పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్ వేపై ఆయన కాన్వాయ్ ప్రమాదానికి గురైంది. అయితే, ఈ ప్రమాదం నుండి రాహుల్ తృటిలో తప్పించుకున్నారు. కాన్వాయ్‌లో ఉన్న వాహనాల్లో ఒకటి అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో వెనుకనున్న వాహనాలు ఒకదానినొకటి ఢీకొన్నాయని పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యార్థుల నిరసనకు దిగివచ్చిన
జామియా మిలియా యాజమాన్యం ..

న్యూఢిల్లీ :
విద్యార్థుల నిరసనకు జామియా మిలియా ఇస్లామియా యూనివర్శిటీ యాజమాన్యం దిగివచ్చింది. విద్యార్థి సంఘం రాజ్యాంగానికి ఆమోదం లభించిన 15 రోజుల్లోగా ఎన్నికలు నిర్వహిస్తామని జామియా మిలియా ఇస్లామియా సోమవారం ప్రకటించింది. విద్యార్థులకు జారీ చేసిన సస్పెన్షన్ మరియు షోకాజ్ నోటీసులను యూనివర్శిటీ రద్దు చేసింది. అలాగే, యాజమన్యంపై చేసిన పరువునష్టం కలిగించే వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలని విద్యార్థులను కోరింది. రెండు వారాలుగా విద్యార్థులు నిరాహారదీక్ష చేపడుతున్న సంగతి తెలిసిందే. ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించిన యాజమాన్యం, వైస్‌ఛాన్సలర్, చీఫ్ ప్రోక్టర్ రాజీనామాలపై ఎలాంటి హామీ ఇవ్వలేదు. దీంతో ఇద్దరు విద్యార్థులు తమ నిరాహార దీక్షను కొనసాగిస్తున్నారు. నిరసన సమయంలోభద్రతా సిబ్బంది ప్రవర్తనపై విచారణ జరిపేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేయాలని రిజిస్ట్రార్ ఎండి మహతాబ్ ఆలం రిజ్వీ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఎన్నికలపై నిర్వహణపై స్పష్టతనివ్వాలని

, తమ యూనియన్‌ను పునరుద్ధరించాలని కోరుతూ యూనివర్శిటీ విద్యార్థులు అక్టోబర్ 11 నుంచి నిరసన తెలుపుతున్నారు. నిరసన చేస్తున్న విద్యార్థులను బలవంతంగా తొలగించేందుకు ప్రయత్నాలు జరగడంతో ఆదివారం పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. తరగతులను నిలిపివేయడంతో పాటు, క్యాంపస్‌లో నీటి సరఫరాను నిలిపివేశారు. ఆన్‌లైన్ తరగతులను నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. భారీగా పోలీసులను మోహరించినప్పటికీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో గుమిగూడి నిరసన చేపట్టారు.

విద్యార్థుల చేతుల్లో అలెగ్జాండర్ వుచిచ్ పరాజయం

బెల్గ్రేడ్ :
సెర్బియాలో ఆదివారం జరిగిన ముందస్తు పార్లమెంటరీ ఎన్నికల్లో అలెగ్జాండర్ వుచిచ్ పరాజయం పాలయ్యారు. దశాబ్దానికి పైగా సెర్బియా రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించిన ఆయనను విద్యార్థుల ఉద్యమం ఓడించింది.హోరాహోరీ పోరు తర్వాత, 30 ఏళ్లకు పైగా అత్యధిక స్థాయిలో ఓటింగ్ శాతం నమోదైన ఆదివారం నాటి ఎన్నికలలో, వుచిచ్ విద్యార్థుల చేతిలో తన ఓటమిని అంగీకరించారు. ''మనం ఈ ఎన్నికల్లో ఓడిపోయామన్న ది స్పష్టమైంది'' సెర్బియన్ ప్రొగ్రెసివ్ పార్టీ (ఎస్ఎన్ఎస్) నేత అలెగ్జాండర్ వుచిచ్ తన మద్దతుదారులతో పేర్కొన్నారు. 250 సీట్లు కలిగిన పార్లమెంటులో ఆయన పార్టీకి 105 స్థానాలు లభించే అవకాశం ఉండగా, స్టూడెంట్ లిస్ట్ 135 నుండి 140 స్థానాలను గెలుచుకునే అవకాశం ఉందని అన్నారు.
2024 నవంబర్ 1న నోవి సాద్ నగరంలో రైల్వే స్టేషన్ పైకప్పు కూలిపోవడంతో 16 మంది మరణించిన ఘటన తర్వాత, ఈ విద్యార్థి ఉద్యమం ప్రారంభమైన సంగతి తెలిసిందే. యువత నేతృత్వంలోని ఈ నిరసనలు దేశవ్యాప్తంగా తీవ్రమయ్యాయి. అవినీతిని నిర్మూలించడం, ప్రభుత్వ సంస్థలను రాజకీయాలకు అతీతంగా ఉంచడం, పౌరుల హక్కులను పునరుద్ధరించడం వంటి వాగ్దానాలు చేసిన 'స్టూడెంట్ లిస్ట్' అనే రాజకీయ వేదికగా రూపుదిద్దుకుంది. నోవి సాద్‌లోని వైద్య విభాగంలో ప్రొఫెసర్ అయిన ఇలియా స్రనోవిచ్ ఈ ఉద్యమానికి నాయకత్వం వహించారు. "ఇక సెర్బియా ఒక స్వేచ్ఛాయుతమైన దేశం అవుతుంది'' అని ప్రధాన అభ్యర్థి ఇలియా స్రానోవిచ్ అన్నారు. యూనివర్శిటీ ప్రొఫెసర్లు, వైద్యులు, కార్మికులతో కూడిన ప్రదర్శనకారులను వుచిచ్ "దిగ్బంధకులు"గా అభివర్ణించి, వారు సెర్బియాను అస్థిరపరిచేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. వుచిచ్ రెండు పర్యాయాలు అధ్యక్షుడిగా పనిచేశారు. మూడవసారి పోటీ చేయలేకపోయారు. దీంతో 2017లో ప్రధాని పదవిని చేపట్టాలనే లక్ష్యంతో సెర్బియన్ ప్రొగ్రెసివ్ పార్టీ (ఎస్ఎన్ఎస్)కి నేతృత్వం వహించారు.

ధనుష్ దీపావళి గిఫ్ట్‌లపై 'కమలం' గుర్తు
పొలిటికల్ ఎంట్రీపై క్లారిటీ ఇచ్చిన ఫ్యాన్స్!

చెన్నై :
దీపాలపై కమలం గుర్తు.. హాట్ టాపిక్‌గా ధనుష్ గిఫ్ట్‌లు
తమిళ స్టార్ హీరో ధనుష్ రాజకీయాల్లోకి వస్తారనే ప్రచారం మరోసారి తెరపైకి వచ్చింది. మహిళా అభిమానులకు ఆయన బహుమతిగా ఇచ్చిన వెండి దీపాలపై కమలం గుర్తు కనిపించడంతో తమిళనాడు రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. అయితే, ఆ గుర్తుకు రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదని ధనుష్ నర్పణి ఇయక్కం (ధనుష్ అభిమాన సంఘం) ప్రతినిధి స్పష్టం చేశారు.

చెన్నైలో నిర్వహించిన సమావేశంలో ధనుష్ (Dhanush) తన అభిమాన సంఘం మహిళా విభాగం సభ్యులను కలిశారు. దాదాపు 3000 మంది మహిళలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారితో ఫొటోలు దిగిన ఆయన.. దీపావళి కానుకగా వారందరికీ వెండి దీపాలను అందజేశారు. వాటిపై భాజపా ఎన్నికల గుర్తు అయిన కమలం ముద్ర ఉండటంతో రాజకీయంగా హాట్ టాపిక్‌గా మారింది. అయితే, దీపాలపై ఉన్న కమలం గుర్తు తయారీదారుకు చెందిన ముద్ర మాత్రమేనని..దానికి రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదని ధనుష్ అభిమాన సంఘం ప్రతినిధి స్పష్టం చేశారు. మరోవైపు, ఈ వ్యవహారంపై కాంగ్రెస్ సహా కొందరు రాజకీయ నాయకులు వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశమైంది.
ఇక ధనుష్ 'తమిళగ ఎళుచ్చి కళగం' పేరుతో కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రచారం జోరందుకుంది. ఆ పేరును ఎన్నికల సంఘం వద్ద నమోదు చేశారంటూ వార్తలు వచ్చాయి. ఇటీవల ఆయన అభిమాన సంఘం పేరును కూడా 'ధనుష్ నర్పణి ఇయక్కం' అని మార్చడం.. రాష్ట్రవ్యాప్తంగా కొత్త నిర్వాహకులను నియమించడం ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూర్చాయి.

చైనా కమ్యూనిస్ట్ పార్టీ 5వ ప్లీనమ్ ప్రారంభం

బీజింగ్ : చైనా కమ్యూనిస్ట్ పార్టీ 5వ ప్లీనమ్ సమావేశాలు సోమవారం బీజింగ్‌లో ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాలు నాలుగు రోజుల పాటు కొనసాగుతాయి. ఈ కేంద్ర కమిటీ ప్లీనమ్‌కు జిన్‌పింగ్ నాయకత్వం వహిస్తున్నారు. పార్టీలో క్రమశిక్షణను బలోపేతం చేయడం, అవినీతిని అరికట్టడం, పాలనా సామర్థ్యాన్ని పెంచడం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. ప్లీనమ్‌లో కేంద్ర కమిటీకి చెందిన సుమారు 300 మంది సభ్యులు పాల్గొంటున్నారు. అవినీతిని అరికట్టడంతో పాటు పార్టీ నాయకత్వం తీసుకునే నిర్ణయాలు కచ్చితంగా అమలయ్యేలా చూడటం, బాధ్యతల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం, పాలనా వ్యవస్థ సామర్థ్యాన్ని మెరుగుపరచడం వంటి అంశాలు కూడా ఈ సమావేశం పరిశీలనలో ఉన్నాయి. ప్లీనమ్‌లో పార్టీ భవిష్యత్తు కార్యాచరణకు సంబంధించి షీ జిన్‌పింగ్ ముసాయిదా పత్రాన్ని సమర్పించారు. 2012లో అధికారంలోకి వచ్చినప్పటి నుండి జిన్‌పింగ్ అవినీతిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. సీనియర్ అధికారులు, సైనిక అధికారులతో సహా పలువురిపై ఇప్పటివరకు చర్యలు తీసుకున్నారు. 2022లో ఏర్పాటైన ప్రస్తుత కేంద్ర కమిటీకి ఇది ఐదవ ప్లీనమ్. 2027లో జరగబోయే పార్టీ కాంగ్రెస్‌కు ముందు జరుగుతున్న కీలక సమావేశంగా ఈ ప్లీనమ్‌కు ఎంతో ప్రాధాన్యత ఉంది.



అల్బేనియాలో విద్యార్థుల ఆగ్రహం

- **అవినీతి, నిరుద్యోగం, నాసిరకం విద్యపై ఆందోళన**

తిరానా :
అల్బేనియాలో ప్రభుత్వ అవినీతి, నిరుద్యోగం, విద్యా ప్రమాణాల దిగజారుడుపై విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. శనివారం రాజధాని తిరానాలో నిరసనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు, నీటి ఫిరంగులు, రబ్బరు బుల్లెట్లు ప్రయోగించారు. నిరసనకారులు పోలీసులపై రాళ్లు రువ్వడంతో పాటు వ్యవసాయ మంత్రిత్వ శాఖ భవనం ద్వారం వద్ద నిప్పు పెట్టారు. ప్రధాని ఎడి రామా రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు ఈ నెలలో చేపట్టిన నిరసనలు తిరానా నగరమంతటా విస్తరించడంతో పాటు ఇతర నగరాలకూ పాకాయి. ప్రభుత్వ భవనాలు, బ్యాంకులకు నిప్పు పెట్టడం, దుకాణాల అద్దాలు పగులగొట్టడం, రోడ్లపై రాళ్లు

పెకిలించి పోలీసులపై విసరడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. వేసవిలో వివాదాస్పద విలాసవంతమైన తీరప్రాంత అభివృద్ధి ప్రాజెక్టుకు వ్యతిరేకంగా శాంతియుతంగా ప్రారంభమైన ఆందోళనలు ప్రస్తుతం తీవ్ర రూపం దాల్చాయి. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్నర్ మద్దతున్న ఈ ప్రాజెక్టుపై స్థానికుల్లోనూ వ్యతిరేకత ఉంది. 2013 నుంచి అధికారంలో ఉన్న రామా గతేడాది నాలుగోసారి ప్రధానిగా ఎన్నికయ్యారు. తాజా నిరసనలు ఆయన ప్రభుత్వానికి అతిపెద్ద సవాలుగా మారాయి. 'అల్బేనియా ప్రజలు మేల్కొన్నారు. ప్రజాస్వామ్యం ముసుగులో నియంతృత్వ పాలన సాగుతోంది' అని నిరసనకారుడు డేనియల్ తాహిరి వ్యాఖ్యానించారు. అవినీతి, కుంభకోణాలతో విసిగిపోయిన ప్రజలు ఇక రామా పాలనను కోరుకోవడం లేదని మరో నిరసనకారుడు ఒర్గెటా లికాజ్ అన్నారు.

సూపర్ ట్యాంకర్లపై దాడులు

పశ్చిమాసియా ఉద్రిక్తతలు మొదలైన నాటి నుంచి హర్మూజ్ జలసంధి అల్లకల్లోలంగానే ఉంటోంది. ఈ మార్గంలో తరచూ చమురు నౌకలపై దాడులతో అంతర్జాతీయ మార్కెట్‌లో ఇంధన ధరలు భగ్గుమంటున్నాయి. దాడులకు గురైన నౌకల్లో సూపర్‌ట్యాంకర్లు కూడా ఉండటం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఈ ఘర్షణల్లో) దాదాపు 3.5 శాతం సూపర్‌ట్యాంకర్లు ధ్వంసమైనట్లు మెరైన్ ట్రాఫిక్ డేటా గణాంకాలు వెల్లడిస్తున్నాయి.ఈ ఏడాది ఫిబ్రవరి చివరి నాటి నుంచి ఇప్పటివరకు హర్మూజ్ జలసంధిలో దాదాపు 30 వెరీ లార్జ్ క్రూడ్ క్యారియర్లు దాడుల కారణంగా

దెబ్బతిన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మొత్తం వీఎల్‌సీసీ (900కు పైగా) నౌకల్లో ఈ సంఖ్య దాదాపు 3.5 శాతానికి సమానం. ఒక్క అక్టోబరు నెలలోనే 11 సూపర్ ట్యాంకర్లపై దాడులు జరిగినట్లు ఇంటర్నేషనల్ మారిటైమ్ ఆర్గనైజేషన్ (ఐఎంఓ) వెల్లడించింది. ఈ సూపర్ ట్యాంకర్ ఒక్కోటి 20 లక్షల బ్యారెళ్ల చొప్పున చమురు (Crude Oil) ను మోసుకెళ్తుంది. డిస్కౌంట్లు, రవాణా వ్యయాల వంటి కారణాలతో ఈ భారీ నౌకల్లో చమురు నింపేందుకు షిప్ యజమానులు ఆసక్తి చూపుతుంటారు. ఈ క్రమంలోనే ఉద్రిక్తతల సమయంలో ఈ ట్యాంకర్లు దాడులకు గురైనట్లు ఐఎంఓ వెల్లడించింది.ఇదిలా ఉండగా.. ఈ నెలలో హర్మూజ్‌లో వాణిజ్య నౌకలపై విపరీతమైన దాడులు జరిగాయి. యుద్ధం మొదలైన నాటి నుంచి అక్టోబరులోనే రికార్డు స్థాయిలో దాడులు చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 28 నుంచి ఇప్పటివరకు ఈ జలమార్గంలో 130కి పైగా నౌకలు దెబ్బతిన్నాయి. ఇందులో ఒక్క అక్టోబరులోనే 28 నౌకలపై దాడులు జరిగినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అక్టోబరు 22న అయితే ఏకంగా ఒక్కరోజే ఏడు నౌకలను లక్ష్యంగా చేసుకోవడం గమనార్హం.
మరోవైపు, ఉద్రిక్తతల కారణంగా ఇటీవల రికార్డు స్థాయిలో పెరిగిన చమురు ధర సోమవారం స్వల్పంగా దిగొచ్చింది. నేటి ట్రేడింగ్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 115.19 డాలర్లకు చేరింది. క్రితం రోజుతో పోలిస్తే ధర 1.3శాతం మేర తగ్గింది. ఇరాన్‌తో డీల్ కుదుర్చుకునేందుకు దౌత్య మార్గాలను అన్వేషిస్తున్నామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన తర్వాత వీటి ధరలు స్వల్పంగా తగ్గాయి.

నాలుగవ సారి బ్రెజిల్ అధ్యక్షుడిగా ఎన్నికై చరిత్ర సృష్టించిన లూలా

బ్రసీలియా :
నాలుగవ సారి బ్రెజిల్ అధ్యక్షుడిగా ఎన్నికై లూయిజ్ ఇనాసియో లూలా డా సిల్వా (80 ఏళ్లు) చరిత్ర సృష్టించారు. దాదాపు నాలుగు దశాబ్దాలుగా బ్రెజిల్ అధ్యక్ష ఎన్నికల్లో ఏ అభ్యర్థీ సాధించని రీతిలో లూలా రాజకీయంగా అద్భుతమైన పునరాగమనం సాధించారు.'' ట్రంప్ మద్దతున్న మాజీ అధ్యక్షుడు

బొల్సెనారో కుమారుడు, సెనేటర్ ఫ్లావియో ఓడిపోయారు. 2003 నుంచి 2011 వరకు అధ్యక్షుడిగా సేవలందించిన లూలా 2022లో మూడోసారి బాధ్యతలు చేపట్టారు. మితవాద పార్టీ దూకుడు, పెరిగిన ధరలు, అవినీతి సవాళ్లను ఎదుర్కొని తాజాగా మరోసారి అధికారం చేపట్టారు. ఫస్ట్ రౌండ్‌లో వెనకబడినా నాలుగో రౌండ్‌లో విజయం సాధించిన తొలి వ్యక్తిగా నిలిచారు. లూలా 51శాతానికి పైగా ఓట్లు సాధించగా, బొల్సెనారో 48శాతం ఓట్లు పొందారు.

వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలి

శాఖల వారీగా బ్యాక్ లాక్ వేకెన్సీల నివేదికను వెంటనే సమర్పించాలి. జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.

మహబూబాబాద్ జిల్లా అక్టోబర్ 26 వుదయ జిల్లా ప్రతినిధి

సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు రెవెన్యూ కె అనిల్ కుమార్, ఇన్చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు హౌసింగ్ పిడి పురుషోత్తం, డిఆర్ఓ నాగలక్ష్మి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు,* సంబంధిత అన్ని విభాగాల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్* ప్రజావాణి కార్య ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజావాణి కార్యక్రమంలో తీసుకున్న దరఖాస్తులను పరిశీలించి వేగంగా పరిష్కరించాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని విభాగాలకు సంబంధించి బ్యాక్లాగ్ వేకెన్సీ ల వివరాలను తక్షణమే నివేదికను అందించాలని, సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎల్ ని నో కారణంగా జిల్లా వ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని, వసతి గృహాల నిర్వహణ, కార్యాలయ విధుల ముఖచిత్రం హాజరు,

శాఖల పరిధిలో పెండింగ్లో ఉన్న అన్ని పనులను తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. సోమవారం వివిధ మండలాల నుండి జిల్లా,డివిజన్, మండలాల వారీగా మొత్తం (134)దరఖాస్తులు వచ్చాయి, నెల్లికుదురు మండలం మునిగలవీడు గ్రామానికి చెందిన ఇసంపెల్లి రమేష్ తాను ఒంటరిగా ఉంటూ పూరి గుడిసెలో నివసిస్తున్నానని తనకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని కోరారు. సీరోలు మండలం మన్యగూడెం తాల్య తండకు చెందిన భీమా ఎన్నో ఏళ్లుగా తాము సాగుచేసుకుంటున్న భూమి వేరే ఇతర వ్యక్తులపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని విచారణ చేసి మా యొక్క భూమిని మా పేరుపై రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వగలరని కోరారు. తెలంగాణ రాష్ట్ర దళిత బందు సాధన సమితి దళిత బందు బాధితులు తమ ఎకౌంట్లలో రెండో విడత దళితబందు డబ్బులు 2 లక్షల రూపాయలను జమచేయాలని కోరారు. డోర్నకల్ మండలం గుర్రాల కుంట గ్రామానికి చెందిన ఇస్లావత్ మాన్ సింగ్ తమకు పూర్వీకుల నుండి సంక్రమించిన భూమిని అధికారులు వేరేవారికి పట్టా చేస్తారని చెపుతున్నారని పట్టాపాసు పుస్తకాల ప్రకారం తమకు ఉన్న భూమిని ఇతర వ్యక్తులకు పట్టా చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజావాణి కార్యక్రమంలో న్యాయ సేవ సంస్థ ప్రతినిధి, అన్ని విభాగాల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపర్డెంట్లు, పరిపాలన అధికారి పవన్ కుమార్, పాల్గొన్నారు.

ఎంబిబిఎస్ పేద విద్యార్థినికి 'టిపియుఎస్' దాత్రృత్వం

ఐదేళ్ల పాటు ట్యూషన్ ఫీజు చెల్లింపునకు నిర్ణయం
ప్రభుత్వ మెడికల్ కాలేజీలో కట్టిన తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం

వరంగల్ సిటీ, అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి) :

ఆర్థిక ఇబ్బందులు ప్రతిభావంతులైన పేద విద్యార్థుల ఉన్నత విద్యకు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం వరంగల్ జిల్లా కమిటీ గొప్ప ఉదారతను చాటుకుంది. నిరుపేద పద్మశాలి కుటుంబానికి చెందిన కొంతం వైష్ణవి అనే విద్యార్థిని ఎంబీబీఎస్ చదువుకు కావలసిన ఐదేళ్ల ట్యూషన్ ఫీజును పూర్తిస్థాయిలో చెల్లించేందుకు సంఘం ముందుకు వచ్చింది. వరంగల్లో నిర్వహించిన పో.పా. పద్మశాలి ప్రతిభా పురస్కార ఆత్మీయ సన్మానోత్సవ' కార్యక్రమంలో సంగెం మండలం గవిచర్ల గ్రామానికి చెందిన కొంతం వైష్ణవి తనకు మహబూబాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు లభించిందని, కుటుంబ పేదరికం దృష్ట్యా ఆర్థిక సాయం అందించాలని కోరింది. విద్యార్థిని అభ్యర్థనపై సానుకూలంగా స్పందించిన టిపియుఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు, సంఘం తరపున ఏటా రూ.29,000 చొప్పున ఐదేళ్లకు కావలసిన ఫీజు మొత్తాన్ని చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు సోమవారం రోజున మహబూబాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో కళాశాల ఫీజును సంఘం ప్రతినిధులు చెల్లించారు. పేద విద్యార్థులకు ఆసరాగా నిలుస్తూ వైద్య విద్యను ప్రోత్సహిస్తున్న తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం సేవా నిరతిని పలువురు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో పీటీయూఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు, పో.పా. రాష్ట్ర అధ్యక్షులు సామంతుల శ్రీనివాస్, టీపీఆర్ యూ ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బిట్ల వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శులు గుర్రపు రాజమౌళి, గుండు కామేశ్వరరావు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ బేతి అశోక్ బాబు, నాయకులు చేరాల మురళీకృష్ణ, దేవులపల్లి సాయిరాజ్, కొండబత్తుల రాజమౌళి, గోరంట్ల అశోక్, కోడూరి రమేష్, క్యాతం ఆనందరావు, గోషికొండ సుధాకర్, పాము శ్రీనివాస్, మాటేటి అశోక్ కుమార్, మాటేటి సంతోష్, బైరి శ్యాంసుందర్, రాజగోవిందు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి

- **జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశం**
- **జనగామ కలెక్టరేట్లో 375 వినతుల స్వీకరణ**

జనగామ, అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి) :

ప్రజావాణికి వచ్చే ప్రజల సమస్యల అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్‌తో కలిసి ఆయన ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ ప్రజావాణిలో మొత్తం 375 అర్జీలు నమోదయ్యాయి. కలెక్టర్ వినతులను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని స్పష్టం చేశారు. బాలాజీ నగర్‌కు చెందిన బి. శైలజ, జిరాక్స్ షాప్‌లో పాస్‌పోర్ట్ ఫోటోల లైసెన్స్ రద్దు విషయంలో యూనియన్ సభ్యులు గొడవ చేస్తూ వేధిస్తున్నారని, న్యాయం చేయాలని కోరారు. భూ రికార్డుల సవరణ: బచ్చన్నపేట (కొడవటూర్)కు చెందిన మల్లం శ్రీహరి, జఫర్గడ్ (తిడుగు)కు చెందిన కడారి యాదగిరి తమ భూములు ఇతరుల పేరిట తప్పుగా నమోదయ్యాయని,

సవరించి పట్టాలు ఇవ్వాలని విన్నవించారు. పట్టా భూమి అభ్యర్థన: పాలకుర్తి (పల్మిడి)కి చెందిన చెరుకు చిన్న రాములు తన రెండు ఎకరాల భూమికి పట్టా చేయాలని అర్జీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇల్లు: తరిగొప్పుల (బొత్తలపర్రె)కి చెందిన ఎం. భద్రమ్మ ఇల్లు కూలే స్థితిలో ఉందని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో బలరామ రావు, డీఆర్డీఓ భాస్కర్, మునిసిపల్ కమిషనర్ రాజశేఖర్ రెడ్డి, సీపీఓ చిన కోట్యా నాయక్, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ రెడ్డి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రామాయణ కావ్యాన్ని అందించిన వాల్మీకి మహర్షి

— జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

— జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

హనుమకొండ, అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి) :

రామాయణం మహా కావ్యాన్ని అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రామాయణ కావ్య కర్త మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి , అదనపు కలెక్టర్ ఎన్. రవి, తదితరులు పూలమాలవేశారు. మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ మహర్షి వాల్మీకి చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని అభివృద్ధి మార్గంలో ముందుకు నడవాలని సూచించారు. మహర్షి వాల్మీకి కేవలం ఒక కవి మాత్రమే కాదు అని మన సంస్కృతి, ధర్మానికి మూలాలకు వెలుగునిచ్చిన మార్గదర్శి అని తెలిపారు. మహర్షి వాల్మీకి చూపిన ధర్మ మార్గంలో నడవడం, సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఎస్. లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్చార్జి అడిషనల్ కలెక్టర్ శేషాద్రి, డిఆర్డిఓ మేన శ్రీను, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బిల్లులపై డీపీఓ సీరియస్.. నివేదికకు ఆదేశం

అవకతవకలు నిర్ధారణ అయితే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవు: జిల్లా పంచాయతీ అధికారి అనూష

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి):

గౌతంపూర్‌లో చెట్ల కొమ్మల తొలగింపునకు సంబంధించిన బిల్లుల వ్యవహారంపై జిల్లా పంచాయతీ అధికారి అనూష స్పందించారు. ఈ వ్యవహారానికి సంబంధించి పూర్తి వివరాలతో నివేదిక అందించాలని చుంచుపల్లి మండల అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. నివేదిక పరిశీలన అనంతరం బిల్లుల చెల్లింపుల్లో ఏవైనా అవకతవకలు జరిగినట్లు నిర్ధారణ అయితే బాధ్యులైన అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఈ వ్యవహారంపై జిల్లా పంచాయతీ అధికారి అనూష తొలుత స్పందిస్తూ, వార్తలో ప్రస్తావించిన బిల్లుల ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదని, సంబంధిత ఎంపీఓ సంధ్య శిక్షణలో ఉన్న సమయంలో బిల్లులు సమర్పించలేదని పేర్కొన్నారు. సమాచార మార్పిడిలో లోపం కారణంగా అపార్థం ఏర్పడి ఉండవచ్చని అభిప్రాయపడ్డారు.

ఈ విషయంపై చుంచుపల్లి ఎంపీఓ సంధ్య గతంలో ఒక చెల్లింపు జరిగినట్లు తెలిపిన నేపథ్యంలో, జిల్లా పంచాయతీ అధికారి సంబంధిత అధికారిని ఫోన్‌లో సంప్రదించి వివరాలు తెలుసుకున్నట్లు సమాచారం. ఒకవైపు బిల్లుల ప్రక్రియ పూర్తికాలేదని చెబుతుండగా, మరోవైపు చెల్లింపు జరిగినట్లు సమాచారం రావడం ఈ వ్యవహారంపై స్పష్టత అవసరాన్ని తెలియజేస్తుంది.

నివేదికతో వెలుగులోకి రానున్న వాస్తవాలు

చెట్ల కొమ్మల తొలగింపు పనులకు సంబంధించిన తీర్మానం, పనులు నిర్వహించిన రోజుల వివరాలు, హాజరు పట్టిక, నోట్ ఫైల్, బిల్లుల సమర్పణ, చెల్లింపుల వివరాలను సమగ్రంగా పరిశీలించినప్పుడే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. నివేదిక అందిన అనంతరం బిల్లుల చెల్లింపుల్లో నిబంధనల ఉల్లంఘన లేదా ఇతర అవకతవకలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఈ వ్యవహారంలో అసలు ఏం జరిగింది? బిల్లులు సమర్పించారా? చెల్లింపులు జరిగాయా? జరిగితే ఎవరి ఆమోదంతో జరిగాయి? అనే ప్రశ్నలకు అధికారిక విచారణతో స్పష్టత రావాల్సి ఉంది. అధికారుల భిన్నమైన ప్రకటనలతో గందరగోళం నెలకొన్న నేపథ్యంలో, జిల్లా పంచాయతీ అధికారి కోరిన నివేదికపై ప్రజల్లో ఆసక్తి నెలకొంది. విచారణలో వెల్లడయ్యే వాస్తవాలు, అధికారులు తీసుకునే తదుపరి చర్యలపై స్థానికంగా చర్చ జరుగుతోంది.

నేలకొండపల్లి బౌద్ధ స్తూపానికి పూర్వ వైభవం

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
గొప్ప బౌద్ధ క్షేత్రంగా తీర్చిదిద్దుతాం
నేలకొండపల్లి బౌద్ధ స్తూప అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి

ఖమ్మం వుదయం బ్యూరో /నేలకొండపల్లి, అక్టోబర్-26

పాలేరు నియోజకవర్గ పరిధిలోని నేలకొండపల్లిలో ఉన్న 3వ శతాబ్దానికి చెందిన చారిత్రక బౌద్ధ స్తూపాన్ని, పరిసర ప్రాంతాలను అంతర్జాతీయ బౌద్ధ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం నేలకొండపల్లిలో పర్యాటక సదుపాయాల కల్పన, బౌద్ధ స్థల సంరక్షణ/పునరుద్ధరణ పనులకు మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలిసి శంకుస్థాపన వేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 3 వ శతాబ్దానికి చెందిన బౌద్ధ స్థూపాన్ని సుమారు 5055 సంవత్సరాల క్రితం నేలకొండపల్లి గ్రామంలో గుర్తించారని, దేశంలోనే అత్యంత పెద్ద బౌద్ధ స్తూపాల్లో ఒకటిగా నిలిచిందని తెలిపారు. గత ప్రభుత్వాలు ఈ ప్రాంత అభివృద్ధిని ప్రారంభించినప్పటికీ పనులు పూర్తి చేయలేకపోయాయని అన్నారు. స్తూపం చుట్టూ ఉన్న ఒకటిన్నర కిలోమీటరు పరిధిలో పురావస్తు శాఖ అధికారులు గతంలో జరిపిన తవ్వకాల్లో ఎన్నో పురాతన వస్తువులు లభ్యమయ్యాయని, వాటిని భద్రపరిచేందుకు స్థానికంగా వసతులు లేకపోవడంతో హైదరాబాద్ మ్యూజియంలో ఉంచారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వచ్చిన బౌద్ధ మతస్థులు, చారిత్రక ప్రాధాన్యత కలిగిన ప్రదేశాన్ని అభివృద్ధి చేయడానికి ఎంత ఖర్చయినా వెనుకాడబోమని, బౌద్ధులకు ప్రత్యేకాకర్షణగా నిలిచేలా రాష్ట్రప్రభుత్వం తరపున అన్ని చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెరిటేజ్ శాఖ డైరెక్టర్ కుతాడి అర్జున్ రావు, హెరిటేజ్ శాఖ ఉప సంచాలకులు నాగరాజు, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, తహశీల్దార్ రాంప్రసాద్, కన్సల్టెంట్ శ్రీనివాస్, టూరిజం డీఈ రామకృష్ణ, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి,

స్థానిక సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

యాదాద్రి భువనగిరి జిల్లా,అక్టోబర్26 (వుదయం ప్రతి నిధి):

సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్,రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి తోకలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 127 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 65, సర్వే ల్యాండ్స్ 13, హౌసింగ్ 10,వైద్య ఆరోగ్య శాఖ 6,పంచాయతీ 5,ఉపాధి కల్పన 4, జిల్లా పరిషత్ 4,మున్సిపాలిటీ 3, వ్యవసాయ శాఖ 2,ఇరిగేషన్ 2, ఎల్.డి.యం, సివిల్ సప్లై, గ్రామీణాభివృద్ధి, సంక్షేమ,మైన్స్,మెడికల్ కాలేజీ,పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్,విద్య, విద్యుత్, ఆర్ అండ్ బి, ఆర్టీసీ,డి.ఎల్.పి.ఓ, శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పెండింగ్ లేకుండా ఎప్పటికపుడు డిస్పోస్ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, డిప్యూటీ కలెక్టర్లు కృతిక, సాత్విక్,జెడ్పీ సీఈఓ శోభా రాణి, హౌసింగ్ పీడీ అలివేలు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వెట్టిచాకిరీ నిర్మూలనే లక్ష్యం

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్

'స్వేచ్ఛా రథం' ప్రచార వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్

హనుమకొండ, అక్టోబర్ 26 (వుదయం జిల్లా ప్రతినిధి) :

జిల్లాలో వెట్టిచాకిరీ నిర్మూలన, అక్రమ రవాణా అడ్డుకోవడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రాష్ట్ర వ్యాప్త ప్రచారంలో భాగంగా 'స్వేచ్ఛా రథం' అవగాహన వాహనాన్ని సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో వెట్టిచాకిరీ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అసంఘటిత రంగంలైన వ్యవసాయం, ఇటుక బట్టీలు, గనులు, క్వారీలలో పనిచేసే కార్మికుల హక్కులపై ఈ రథం ద్వారా విస్తృత అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్, వెట్టిచాకిరీ లేదా దోపిడీకి గురైన కార్మికులు సహాయం కోసం 08069434343 టోల్‌ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

వెట్టిచాకిరీలో చిక్కుకున్న వారిని గుర్తించి, రక్షించి, తగిన పునరావాసం కల్పించేలా ప్రచార కార్యక్రమాలు ఉండాలన్నారు. ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ స్వచ్ఛంద సంస్థ బృందం వెట్టిచాకిరీ నిర్మూలనపై ప్రదర్శించిన వీధి నాటకం ఆకట్టుకుంది.

బాధితులను రక్షించి న్యాయం చేస్తామని ఈ సందర్భంగా అధికారులు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రవి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ భార్గవ్, కార్మిక, పోలీస్ జిల్లా న్యాయ సేవల సంస్థ, మహిళ, శిశు సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వెట్టిచాకిరీ నిర్మూలనపై విస్తృత అవగాహన కల్పించాలి

స్వేచ్ఛా రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి అక్టోబర్ 26.

వెట్టిచాకిరీ నిర్మూలనపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి కె.ఆర్. నాగరాజు పిలుపునిచ్చారు. వెట్టిచాకిరీకి గురవుతున్న కార్మికులను గుర్తించి, వారిని రక్షించడంతోపాటు పునరావాసం కల్పించేందుకు సంబంధిత ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రాష్ట్రవ్యాప్త అవగాహన ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మేర కార్పొరేషన్ చైర్మన్ వెంకట్రాజం, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'మీ పని మీ జీవితం మీ స్వేచ్ఛ' అనే నినాదంతో రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించి, వెట్టిచాకిరీ నిర్మూలనపై అవగాహన కల్పించే 'స్వేచ్ఛా రథం' ప్రచార వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు మాట్లాడుతూ వ్యవసాయం, ఇటుక బట్టీలు, ఆక్వాకల్చర్, గనులు, క్వారీలతోపాటు ఇతర అసంఘటిత కార్మిక రంగాల్లో వెట్టిచాకిరీ జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ముందస్తు అప్పులు, వేతనాల నిలిపివేత, బెదిరింపులు, బలవంతం, మోసం వంటి పద్ధతులతో కార్మికులను పనిలో బంధించే పరిస్థితులు ఏర్పడవచ్చని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలను గుర్తించడంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, బాధితులకు సకాలంలో రక్షణ, పునరావాసం, అవసరమైన సహాయం అందించాలని సూచించారు. కొందరు బాధితులకు తమ హక్కులపై అవగాహన లేకపోవడం, యజమానుల నుంచి ప్రతీకార చర్యలు ఎదురవుతాయనే భయంతో ఫిర్యాదు చేయకపోవడం వల్ల వెట్టిచాకిరీ ఘటనలు వెలుగులోకి రావడం లేదన్నారు. కార్మికులకు తమ హక్కులపై అవగాహన కల్పించాలని, ఎక్కడైనా వెట్టిచాకిరీ జరుగుతున్నట్లు గుర్తిస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వెట్టిచాకిరీ నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు బాధితులు ఫిర్యాదు చేసేందుకు అందుబాటులో ఉన్న బాండెడ్ లేబర్ టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 080 69434343 గురించి విస్తృతంగా ప్రచారం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. స్వేచ్ఛా రథం వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి, వెట్టిచాకిరీకి గురయ్యే ప్రమాదం ఉన్న కార్మికులకు అవగాహన కల్పిస్తుందని తెలిపారు. వెట్టిచాకిరీని ఎలా గుర్తించాలి, ఎక్కడ ఫిర్యాదు చేయాలి, బాధితులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సహాయాన్ని ఎలా పొందాలి అనే అంశాలను ఈ ప్రచార వాహనం ద్వారా వివరించనున్నట్లు పేర్కొన్నారు.

అధికారులతో ప్రతిజ్ఞ

కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ భార్గవ్ అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. వెట్టిచాకిరీకి గురైన వ్యక్తులను గుర్తించడం, వారిని రక్షించడం, పునరావాసం కల్పించడం, బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయడం తమ బాధ్యతగా నిర్వర్తిస్తామని అధికారులు ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ, పోలీసు శాఖ, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏ హెచ్ టి యు), జిల్లా న్యాయ సేవల సంస్థ (డి ఎల్ ఎస్ ఏ), మహిళా, శిశు అభివృద్ధి శాఖ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

సమాచార, పౌర సంబంధాలశాఖ (డి ఐ పి ఆర్), మీడియా అకాడమీ సహకారంతో ప్రచార కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు అధికారులు తెలిపారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎల్. కిషోర్ కుమార్‌తోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఢిల్లీలో బ్రిక్స్ సమావేశాలు

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి
శాసన సభపతి గడ్డం ప్రసాద్

నల్గొండ జిల్లా అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి.):

హైదరాబాద్, ఢిల్లీలో జరుగుతున్న బ్రిక్స్ సమావేశాల్లో పాల్గొనేందుకు తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ సోమవారం ఉదయం బయలుదేరి వెళ్లారు. శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వారు ఢిల్లీకి పయనమయ్యారు.ఈ సందర్భంగా విమానాశ్రయంలో గుత్తా సుఖేందర్‌రెడ్డి, గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ.. బ్రిక్స్ సమావేశాల వేదికపై తెలంగాణ గొంతును బలంగా వినిపిస్తామని స్పష్టం చేశారు.

వారితోపాటు శాసనమండలి కార్యదర్శి డాక్టర్ నరసింహాచార్యులు, శాసనసభాపతి ఓఎస్డీ వెంకటేశ్, శాసనమండలి చైర్మన్ ఓఎస్డీ గోవర్ధన్‌రెడ్డి తదితరులు ఢిల్లీకి వెళ్లారు.

బాణాసంచా విక్రయాలకు దరఖాస్తు చేసుకోండి

— పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత

వరంగల్ క్రైం , అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి) :

రానున్న దీపావళి పండుగ సందర్భంగా తాత్కాలిక బాణాసంచా విక్రయ కేంద్రాల ఏర్పాటుకు అనుమతులు కోరే వారు, అవసరమైన ధ్రువపత్రాలతో కూడిన పూర్తి దరఖాస్తులను నవంబర్ 2వ తేదీలోపు సంబంధిత డీసీపీ కార్యాలయంలో సమర్పించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత తెలిపారు. దరఖాస్తుతో పాటు అగ్నిమాపక శాఖ జారీ చేసిన ఎన్ఓసీ, స్థల యజమాని లేదా సంబంధిత ప్రభుత్వ అధికారి అనుమతి పత్రం, జీఎస్టీ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, గతంలో లైసెన్స్ ఉంటే దాని ప్రతితో పాటు, అవసరమైన చోట్ల పక్క స్థల యజమానుల అనుమతి పత్రాలు, సైట్ ప్లాన్ బ్లూప్రింట్ సమర్పించాలి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆధాలత్ శాఖలో ప్రభుత్వ ఖజానాకు రూ.800 చెల్లించిన బ్యాంక్ చలాన్‌ను జత

కరీంనగర్ |అదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి- కలెక్టర్

పెద్దపల్లి, అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి)

మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మహాకవి వాల్మీకి జయంతి పురస్కరించుకొని సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఆదనపు కలెక్టర్ బి. శ్రీరాములు తో కలిసి పాల్గొన్నారు.శ్రీ మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూల మాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మహాకవి వాల్మీకి హైందవ ధర్మానికి అతి ముఖ్యమైన గ్రంథం రామాయణాన్ని రచించారని, రామాయణ గ్రంథం ద్వారా అనేక విలువలను సమాజానికి అందించారని కలెక్టర్ పేర్కొన్నారు. రామాయణం ద్వారా ఆదర్శ మానవుడికి ఉండవలసిన లక్షణాలు, మానవ సంబంధాలు, విలువలను మహాకవి మనందరికీ బోధించారని అన్నారు. హాకవి వాల్మీకి రచించిన రామాయణం కారణంగానే మన దేశంలో కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉందని కలెక్టర్ తెలిపారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన వసుధైక కుటుంబం అనే భావన రామాయణంతో ముడిబడి ఉందని కలెక్టర్ తెలిపారు. మహాకావ్యం రామాయణాన్ని రచించిన మహా కవి వాల్మీకి జయంతిని పండగగా జరుపుకోవడం సంతోషకరమని కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఎం. రవీందర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్, బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షికి ఘనంగా నివాళులర్పించిన సీపీ గౌష్ ఆలం

కరీంనగర్ అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి);

మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుత మానవాళికి సత్యం, ధర్మం, నైతిక విలువలను బోధించిన వాల్మీకి మహర్షి చూపిన మార్గం సమాజానికి ఎల్లప్పుడూ ఆదర్శనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొని వాల్మీకి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

జగిత్యాల అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి)

ప్రజావాణి ద్వారా ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులు వినతులపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నారని తెలిపారు. ప్రజల నుండి అందుతున్న ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతాయుతంగా తీసుకొని సంబంధిత సమస్యపై సమగ్ర విచారణ జరిపి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణి ద్వారా అందిన అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తేదీ 26 10 2026 సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 45ఫిర్యాదులు వినతులు అందాయని వాటిని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి దరఖాస్తును అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడంతో పాటు దరఖాస్తుదారులకు తగిన సమాచారం అందించాలని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్ ప్రసూనాంబ డిఆర్ఓ కెవై ప్రసాద్ ఆర్డీవోలు మధు సూదన్ జీవాకర్ రెడ్డి జిల్లా అధికారులు వివిధ శాఖల అధికారులు మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

మందమర్రి ఏరియాలో ఘనంగా విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ప్రారంభం..

"నిజాయితీతో సమృద్ధి" నినాదంతో వారోత్సవాలు.. పారదర్శకత, జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలి: ఇన్‌చార్జి జీఎం జి.ఎల్. ప్రసాద్

మంచిర్యాల/ మందమర్రి / అక్టోబర్ 26(వుదయం ప్రతినిధి)

మందమర్రి ఏరియాలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఇన్‌చార్జి జీఎం శ్రీ జి.ఎల్. ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై వారోత్సవాలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జి.ఎల్. ప్రసాద్ మాట్లాడుతూ, కేంద్ర విజిలెన్స్ కమిషన్ (CVC) ఆదేశాల మేరకు ఈ ఏడాది "నిజాయితీతో సమృద్ధి" అనే ప్రధాన నినాదంతో అక్టోబర్ 26 నుంచి నవంబర్ 1వ తేదీ వరకు మందమర్రి ఏరియాలోని అన్ని గనులు, విభాగాలు, కార్యాలయాల్లో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వతంత్ర భారత తొలి హోంశాఖ మంత్రి, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఈ అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని గుర్తుచేశారు. ఏ సంస్థలోనైనా లక్ష్యాలు ఎంత ఉన్నతంగా ఉన్నా, ప్రణాళికలు ఎంత పకడ్బందీగా రూపొందించినా, వాటి అమలులో అవినీతి, అక్రమాలు, అవకతవకలు, అధికార దుర్వినియోగం చోటుచేసుకుంటే ఆశించిన లక్ష్యాలు దెబ్బతింటాయని ఆయన పేర్కొన్నారు. అవినీతి కారణంగా ఉద్యోగుల్లో నైతిక స్థైర్యం తగ్గడమే కాకుండా, సంస్థ మనుగడకు సైతం ముప్పు ఏర్పడుతుందని అన్నారు. ప్రతి ఉద్యోగి, అధికారి తమ విధుల నిర్వహణలో పారదర్శకత, నిజాయితీ, జవాబుదారీతనాన్ని పాటించాలని పిలుపునిచ్చారు. అక్రమాలు, అవకతవకల నివారణలో సింగరేణి విజిలెన్స్ విభాగం కీలక పాత్ర పోషిస్తూ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తోందని, ఉద్యోగుల్లో నిరంతరం అవగాహన కల్పిస్తోందని కొనియాడారు. సింగరేణి సంస్థను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతిఒక్కరూ నిజాయితీని జీవన విధానంగా మార్చుకుని సంస్థ అభ్యున్నతికి పునరంకితం కావాలని కోరారు.అనంతరం అధికారులు, ఉద్యోగులు, సిబ్బందితో కలిసి విజిలెన్స్ పౌరుల సత్యనిష్ఠ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, సీఎంఓఏఐ జాయింట్ సెక్రటరీ రవి, డీజీఎం (పర్సనల్) సీహెచ్. అశోక్, కమ్యూనికేషన్ సెల్ అండ్ సేవా కోఆర్డినేటింగ్ ఆఫీసర్, సీనియర్ పీఓ సత్యనారాయణ, జీఎం కార్యాలయ ఫిట్ సెక్రటరీ గీతికతో పాటు జీఎం కార్యాలయ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణికి 8 దరఖాస్తులు

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)

బెజ్జూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలకు సంబంధించి ఎనిమిది దరఖాస్తులు వచ్చినట్లు ప్రజావాణి నోడల్ అధికారి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖలకు సంబంధించిన 12 మంది అధికారులు హాజరు అయినట్లు ఆయన తెలిపారు. ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేస్తూ సంబంధిత అధికారులకు అందజేస్తూ సాధ్యమైనంత తొందరగా సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నాగరాజు, పశువైద్యాధికార, ఏపిఎం, ఐసిడిఎస్ సూపర్వైజర్ అలేఖ్య, హౌసింగ్ ఏఈ సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుడు శ్రీ వాల్మీకి మహర్షి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్ ప్రసూనాంబ

కలెక్టరేట్లో శ్రీ వాల్మీకి జయంతి వేడుకలు

జగిత్యాల అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి)

ప్రపంచానికి ధర్మం న్యాయం సత్యం సేవా మార్గాలను చాటిన శ్రీ రామాయణ మహాకావ్య రచయిత ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ప్రసూనాంబ ఆమహనీయుని చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్ ప్రసూనాంబ మాట్లాడుతూ ఇతిహాస రామాయణ మహాకావ్యాన్ని గ్రంథం రూపంలో మానవాళికి అందించిన మహనీయుడు మహర్షి అన్నదమ్ముల బంధాన్ని ఇచ్చిన మాటకు కట్టుబడే విధానం గురు భక్తి లాంటి ఆచరనీయమైన పద్ధతులను రామాయణం ద్వారా రచించారని గుర్తు చేశారు. శ్రీ వాల్మీకి జయంతి సందర్భంగా మనకు జీవిత పాఠాలను నేర్పిన రామాయణాన్ని గుర్తు చేసుకోవాలని పేర్కొన్నారు. శ్రీ వాల్మీకి రచించిన రామాయణం చెడు మీద మంచి విజయం సాధిస్తుందన్న సందేశాన్ని అందిస్తుందన్నారు ఇది కేవలం ఒక కథ మాత్రమే కాదు ధర్మం నీతి స్నేహం కుటుంబ విలువలను మనకు నేర్పే ఒక అద్భుత పాఠంలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు సుధన్ బిసి వెల్ఫేర్ అధికారి జయ రాజ్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాసర ఐఐఐటిలో నీటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు:

రెండు, మూడు రోజుల్లో విద్యార్థులకు భౌతిక తరగతులు ప్రారంభిస్తాం: కలెక్టర్

నిర్మల్ జిల్లా వుదయం ప్రతినిధి 26 అక్టోబర్ 2026

బాసర ఐఐఐటి (ఆర్జియుకేటీ)లో విద్యార్థులకు నీటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, బాసర ఐఐఐటి ను సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఐఐఐటి లో విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది కలిపి పదివేల మంది వరకు ఉంటారని, వారికి తాగునీరు, రోజువారి అవసరాల నిమిత్తం ప్రతి రోజూ దాదాపు 15 లక్షల లీటర్ల వరకు నీరు కావాలని అన్నారు. గోదావరి నది వద్ద ప్రత్యేకంగా ఐఐఐటి కోసం 60 హెచ్ పి సామర్థ్యం గల మూడు మోటార్లు అందుబాటులో ఉండగా, వాటిలో ప్రస్తుతం ఒకటి పూర్తి స్థాయిలో పని చేయగా, రెండు పనిచేయడం లేదని అన్నారు. ఈ విషయం తమ దృష్టికి రాగానే రెండు మోటార్ల మరమ్మత్తుల కొరకు 8 లక్షల రూపాయలను కేటాయించినట్లు వివరించారు. ఇప్పటికే సంబంధిత సాంకేతిక నిపుణుల బృందం ఇంటెక్ వెల్ ను సందర్శించిందని తెలిపారు. పది రోజుల్లోనే రెండు మోటార్లను బాగు చేసి నీటి సరఫరాకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ప్రస్తుతం పని చేస్తున్న ఒక మోటారు దాదాపు రోజుకు 25 లక్షల లీటర్లను సరఫరా చేయగలదని వివరించారు. ఈ నీరు ఐఐఐటి రోజువారీ అవసరాలకు సరిపోతుందని చెప్పారు. పెరుగుతున్న నీటి అవసరాలు, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మరొక నూతన మోటార్ ను త్వరలోనే ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఐఐఐటి అవసరాలకు ఇంకనూ నీరు అవసరమైతే రోజుకు 10 లక్షల లీటర్ల నీటిని సరఫరా చేయగలిగే సామర్థ్యం ఉన్న గ్రామపంచాయతీ ఇంటెక్ వెల్ నుంచి 1.3 నుంచి 1.5 ఎంఎల్ డి నీటిని అందిస్తామని అన్నారు. అంతేకాకుండా గ్రామపంచాయతీ నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామన్నారు. ఐఐఐటి ప్రాంగణంలో 29 ఎకరాల విస్తీర్ణంలో నీటి నిల్వ కుంట అందుబాటులో ఉందని, దాని ద్వారా కూడా ఐఐఐటి అవసరాలకు ఉపయోగపడుతుందని అన్నారు. ప్రస్తుతం ఆ కుంటను శుభ్రం చేసి మరింత మెరుగ్గా అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం నీటి అవసరాలకు ఎటువంటి ఇబ్బందులు లేవని, విద్యార్థులకు రెండు, మూడు రోజుల్లోనే భౌతిక తరగతులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వెంటనే భౌతిక తరగతులు ప్రారంభించేలా సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులకు రోజువారి నీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని వివరించారు. నీరు తగినంత లభ్యంగా ఉందని, నీటి సరఫరా లోనే కొన్ని ఇబ్బందులు ఉన్నాయని, ఇబ్బందులను తొలగించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. అంతకుముందు గోదావరి నది వద్ద గల ఐఐఐటికి నీటిని సరఫరా చేసే ఇంటెక్ వెల్ ను పరిశీలించారు. నీటి సరఫరా కు సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రెండు మోటార్లకు అవసరమైన పరికరాలను తెప్పించి, వీలైనంత త్వరగా మరమ్మతులను పూర్తి చేయాలని అన్నారు. ఆ తర్వాత ఐఐఐటి ప్రాంగణంలోని నీటి కుంటను, పంపు హౌస్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో ఖైసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, గ్రేడ్ డిఈఈ, ఈఈ లు రాజేశ్వర్ రావు రాఘవేంద్ర రెడ్డి, తహసీల్దార్ పవన్ చంద్ర, ఎంపిడివో దేవేందర్ రెడ్డి, ఐఐఐటి డీన్ లు మహేష్, విఠల్, విద్యార్థి సంక్షేమ అధికారి నాగరాజు, సర్పంచ్ వెంకటేష్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీల అభ్యున్నతే కొమురం భీమ్‌కు నిజమైన నివాళి

– మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 26:

ఆదివాసీల అభ్యున్నతికి కృషి చేయడమే కొమురం భీమ్‌కు అర్పించే నిజమైన నివాళి అని మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ అన్నారు. కొమురం భీమ్ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జల్–జంగల్–జమీన్ నినాదంతో గిరిజన హక్కుల పరిరక్షణ కోసం కొమురం భీమ్ సాగించిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ఆదివాసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఆదివాసీ యువత విద్యకు ప్రాధాన్యమిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని, వ్యాపార, వైద్య, రాజకీయ రంగాల్లోనూ రాణించాలని ఆమె సూచించారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ఆదివాసీలు అన్ని రంగాల్లో ముందుకు సాగినప్పుడే కొమురం భీమ్ ఆశయాలు నెరవేరుతాయని మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ అన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

ఇందిరమ్మ ఇళ్ల మార్క్ ఔట్ విజిబి– జీ రామ్ జీ పనులను వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి, అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి):

కామారెడ్డి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 79 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజలు సమర్పించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు పరిశీలించి, నిబంధనల ప్రకారం సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్. వై. గిరి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి చందర్, జిల్లా రెవెన్యూ అధికారి పాండు తదితరులు పాల్గొన్నారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ అన్ని మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మార్కౌట్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే విజిబి–జీ రామ్ జీ పథకం కింద చేపట్టిన పనులను ప్రతి చోటా 20 నుంచి 30 మంది కూలీలతో నిర్వహించి, పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం వహించకుండా, నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

కామారెడ్డి ఇందిరాగాంధీ స్టేడియాన్ని క్రికెట్ అభివృద్ధికి కేంద్రంగా తీర్చిదిద్దుతాం

ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి, అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి):

కామారెడ్డి పట్టణంలోని ఇందిరాగాంధీ స్టేడియాన్ని క్రికెట్ క్రీడాభివృద్ధికి అనువుగా తీర్చిదిద్ది, స్థానిక యువతకు మెరుగైన క్రీడా సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు.కామారెడ్డి యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, జిల్లా నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయి క్రికెట్ క్రీడాకారులను తయారు చేయడానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. సోమవారం కామారెడ్డి పట్టణంలోని ఇందిరాగాంధీ స్టేడియాన్ని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (HCA) కార్యదర్శి జీవన్ రెడ్డి, హెచ్ సి ఏ సీఈఓ ఇంతియాజ్ ఖాన్‌లతో కలిసి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పరిశీలించారు.స్టేడియంలోని ప్రస్తుత సౌకర్యాలు, క్రికెట్ ప్రాక్టీస్‌కు అవసరమైన మౌలిక వసతులు, పిచ్ నిర్మాణం, ప్రాక్టీస్ నెట్స్ ఏర్పాటు తదితర అంశాలను పరిశీలించి, క్రికెట్ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ.. కామారెడ్డి ప్రాంతంలో క్రీడలకు, ముఖ్యంగా క్రికెట్‌కు మంచి ఆదరణ ఉందని, స్థానిక యువతకు సరైన శిక్షణ, ఆధునిక సౌకర్యాలు అందిస్తే ఎంతో మంది ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి వస్తారని అన్నారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ప్రతిభ ఉన్న విద్యార్థులు నాణ్యమైన క్రికెట్ శిక్షణకు దూరం కాకూడదని, వారికి స్థానికంగానే మెరుగైన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతోఇందిరాగాంధీ స్టేడియంలో క్రికెట్ సౌకర్యాల అభివృద్ధికి ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని తెలిపారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన, జట్టుగా పనిచేసే నైపుణ్యాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. నేటి యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ ఉన్నప్పటికీ సరైన శిక్షణా వేదికలు లేక చాలా మంది వెనుకబడుతున్నారని, అలాంటి పరిస్థితులను మార్చేందుకు అవసరమైన క్రీడా వసతుల కల్పనకు కృషి చేస్తామని చెప్పారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సహకారంతో కామారెడ్డి ఇందిరాగాంధీ స్టేడియంలో క్రికెట్ ప్రాక్టీస్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో బహిరంగ వేలం పాట

ధర్మపురి, అక్టోబర్26 (వుదయం ప్రతినిధి):

ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో వివిధ సేవా హక్కులకై బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.మంగళవారం మధ్యాహ్నం ఈ బహి రంగ వేలం పాట ప్రారంభం కానుంది.దేవాలయ ఆవరణలో కొబ్బరి ముక్కలు పోగు చేసుకు నే లైసెన్సు హక్కు,భక్తులు సమర్పించిన అన్ని రకాల వస్తుము లు పోగు చేసుకొని అమ్ముకొను టకు సంబంధించిన లైసెన్సు హక్కుల కోసం ఈ వేలం నిర్వ హిస్తున్నారు.ఈ లైసెన్సులు సుమారు రెండు సంవత్సరాల కాలపరిమితితో (2027 నుండి 2029 వరకు) కేటాయించబ డతాయి.ఆసక్తి గల వారు తగిన సెక్యూరిటీ డిపాజిట్,ఈ.ఎమ్.డి. డిపాజిట్,షెడ్యూల్ ధర చె ల్లించి ఈ వేలంలో పాల్గొనాల్సిం దిగా ఈఓ కోరారు.

ధర్మపురి బస్తీ దవాఖానాలో ఛాతీ వ్యాధుల నిర్ధారణ శిబిరం..60 మందికి పరీక్షలు

ధర్మపురి, అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి)

ధర్మపురి పట్టణంలోని కమలాపూర్ రోడ్డులో గల బస్తీ దవాఖానాలో సోమవారం ఛాతీవ్యాధుల నిర్ధారణ అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 60మందికి ఛాతీ ఎక్స్‌రే పరీక్షలు చేసి,శ్వాసకోశ సమస్య లపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా టీబీ, లెప్రసీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రెండు వారాలకు పైగా దగ్గు, జ్వరం,బరువు తగ్గడం, రాత్రి పూట చెమటలు పట్టడం వంటి లక్షణాలున్నవారు వెంటనే పరీ క్షలు చేయించుకోవాలని సూ చించారు. ఆయాసం, దీర్ఘకాలిక దగ్గు వంటి లక్ష ణాలను నిర్లక్ష్యం చేయకుండా సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని కోరారు. టీబీని ముందుగానే గుర్తించి చికిత్స పొందడం ద్వారా పూర్తిస్థాయి లో నయం చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ దవాఖానా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భువ నేశ్వర్ రావు, ఎస్‌టీఎస్ మహే ష్, రేడియా లజిస్ట్ వికాస్, హెల్త్ అసిస్టెంట్ మహేందర్ గోనాల్, పీహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాలకు తక్షణమే రోడ్లు వేయండి..

సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని జోడేఘాట్ గ్రామంలో సోమవారం రోజు ఆదివాసీల హక్కుల కోసం, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి అసువులు బాసిన కొమురం భీం వర్ధంతి సందర్భంగా నిర్వహించిన గిరిజన దర్బార్‌లో పాల్గొని ప్రసంగించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ తో కలిసి కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి, ఆయన సమాధి వద్ద నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సుమారు 100 గిరిజన గ్రామాలకు ఇప్పటికీ రోడ్డు సౌకర్యం లేదని, దీంతో ఆ గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో మిగిలిపోయాయని తెలిపారు. వెంటనే ఈ 100 గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కలను సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు కోరారు.ఐటీడీఏ ఉత్సవ విగ్రహంలా మారిందని, దానిని క్రియాశీలకంగా మార్చి గిరిజనులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి ,వెడ్మ బొజ్జు పటేల్, ఎమ్మెల్సీ దండే విట్టల్, కలెక్టర్ కె. హరిత, ఐటీడీఏ పీవో మకరందు, అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మట్, ఎస్పీ నిఖిత పంత్, అదనపు ఎస్పీ చిత్తరంజన్, సబ్ కలెక్టర్ హర్ష చౌదరి, వివిధ గిరిజన తెగలకు చెంద

మహబూబ్‌నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

మహబూబ్‌నగర్
కలెక్టరేట్‌లోని ఎన్.ఐ.సి కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం బి.సి. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తావాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో డీఆర్ఓ నిర్మల, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి విష్ణు నందన్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ అనుమిత్ర,ముదిరాజ్ సంఘం నాయకుడు మెట్టుకాడి ప్రభాకర్ తదితరులు

ఫైళ్ల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలి

- రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలి: జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా
- కలెక్టరేట్ రికార్డు రూమ్, 'హెచ్', 'ఏ' సెక్షన్లలో ఆకస్మిక తనిఖీలు

మహబూబ్‌నగర్ :
కలెక్టరేట్‌లో ఫైళ్ల పరిష్కారంలో వేగం పెంచడంతో పాటు రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని రికార్డు రూమ్‌తో పాటు 'హెచ్', 'ఏ' సెక్షన్లను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డుల నిర్వహణ, ఫైళ్ల కదలిక, ఇన్‌వార్డ్, అవుట్‌వార్డ్ రిజిస్టర్ల నమోదును పరిశీలించారు.కలెక్టరేట్ గ్రౌండ్ ఫ్లోర్‌లోని రికార్డు రూమ్‌ను సందర్శించిన కలెక్టర్ రికార్డుల భద్రత, వర్గీకరణ, నిర్వహణ తీరును తనిఖీ చేశారు. రికార్డులను క్రమపద్ధతిలో భద్రపరచాలని, అవసరమైన సమయంలో సంబంధిత దస్త్రాలు సులభంగా అందుబాటులో ఉండేలా చూడాలని సిబ్బందికి సూచించారు. రికార్డుల నిర్వహణలో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. అనంతరం 'హెచ్', 'ఏ' సెక్షన్లలో ఫైళ్ల కదలికలను పరిశీలించి, ఇన్‌వార్డ్, అవుట్‌వార్డ్ రిజిస్టర్లలో నమోదైన వివరాలను తనిఖీ చేశారు. కార్యాలయానికి వచ్చే దరఖాస్తులు, వివిధ అంశాలకు సంబంధించిన ఫైళ్ల పరిష్కారంలో అనుసరిస్తున్న విధానాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే దరఖాస్తులు, ఫైళ్లను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత సమయంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఫైల్ కదలికను సక్రమంగా నమోదు చేయాలని, రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. కార్యాలయ నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.ఈ తనిఖీల్లో జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల,కలెక్టరేట్ ఏ.ఓ.సువర్ణరాజ్,సంబంధిత అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

రబీలో వరి సాగు వద్దు.. నీటి వృథాకు చెక్!

- ఎల్‌నినో ప్రభావంపై గ్రామసభల్లో విస్తృత అవగాహన
- విద్యాసంస్థలు, వసతి గృహాలపై నిరంతర పర్యవేక్షణ
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాలు

గద్వాల, అక్టోబర్ 26 (వుదయం బ్యూరో):
వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రబీ సీజన్‌లో వరి సాగుకు దూరంగా ఉండేలా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. నీటి లభ్యతకు అనుగుణంగా ఆరుతడి పంటలను ప్రోత్సహించాలని, నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని సూచించారు.సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంపై గ్రామసభల్లో విస్తృత ప్రచారం నిర్వహించి, బోర్లు, బావుల్లో నీటి లభ్యతను బట్టి పంటల సాగుపై రైతులకు సూచనలు ఇవ్వాలన్నారు. తాగునీటి పైప్‌లైన్ల లీకేజీలను తక్షణమే అరికట్టి, ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జల సంరక్షణకు ప్రాధాన్యం వి.బి.జి రామ్ జీ పథకం కింద ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తూ పంట కుంటలు, ఇంకుడు గుంతల నిర్మాణాలను విస్తృతంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వర్షపు నీటిని సంరక్షించే పనులకు ప్రాధాన్య మివ్వాల న్నారు. విద్యార్థుల సంక్షేమంపై నిఘాదసరా సెలవుల అనంతరం పాఠశాలల్లో తగ్గిన విద్యార్థుల హాజరును పెంచేందుకు ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో మాట్లాడాలని ఆదేశించారు. వసతి గృహాలు, గురుకులాలను ప్రత్యేక అధికారులు తరచూ సందర్శించి పర్యవేక్షించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని, ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి పర్యటనల నివేదికలను ఎప్పటికప్పుడు సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రాజ్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ కె. హైమావతి

సిద్దిపేట, అక్టోబర్ 26 (వుదయం బ్యూరో)
ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల వినతిపత్రాలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణి ప్రారంభానికి ముందు అధికారులతో పలు అంశాలపై సమీక్షించిన కలెక్టర్, రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నవంబర్ మొదటి, రెండు వారాల్లో ప్రతి ఇంటికి తాగునీరు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజాపాలనప్రగతి ప్రణాళికలలో భాగంగా మిషన్ భగీరథ ద్వారా నీటి తొట్టెలను (ట్యాంకులను) శుభ్రం చేయడం, నీటి లీకేజీలు లేకుండా చూడటం, రికార్డుల నిర్వహణ సరిగ్గా చేపట్టడం మరియు తాగునీటిని వృధా చేయకుండా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం వంటి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం శాఖల వారీగా ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలు మరియు వాటి పరిష్కార గడువుపై ఆరా తీసిన కలెక్టర్, వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి దరఖాస్తుదారునికి స్పష్టమైన సమాధానం ఇవ్వాలని స్పష్టం చేశారు. కేవలం కలెక్టరేట్ ప్రజావాణి మాత్రమే కాకుండా నియోజకవర్గ, మండల స్థాయిలలో జరిగే ప్రజావాణి దరఖాస్తులను సైతం త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. తమ సమస్యలు ఖచ్చితంగా పరిష్కారమవుతాయనే నమ్మకంతోనే ప్రజలు ప్రజావాణికి వస్తారని, వారి అర్హతల మేరకు వెంటనే సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. కాగా ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా వ్యాప్తంగా ప్రజల నుండి మొత్తం 103 దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రాబడి అధికారి (డిఆర్ఓ) నాగ రాజమ్మ, ప్రత్యేక ఉప కలెక్టర్లు (ఎస్‌డిసి) సుదర్శన్ రెడ్డి, విజయలక్ష్మి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ భవ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును కాపాడేందుకే చలో ఢిల్లీ

- ఓటరు దరఖాస్తుల పరిష్కారం, రికార్డుల నిర్వహణపై సీఈవో సుదర్శన్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు,
- వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,

మెదక్, అక్టోబర్ 26: (వుదయంప్రతినిధి.)
రాష్ట్రంలో చేపడుతున్న ఎస్ఐఆర్-2026 ఎస్ఐ ఆర్ 2026 ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సీఈవో సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. ఓటరు దరఖాస్తుల పరిష్కారం,సంబంధిత రికార్డుల పకడ్బందీ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.
సోమవారం హైదరాబాద్‌లోని తమ కార్యాలయం నుంచి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో సీఈవో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్-2026 పురోగతిపై సమీక్ష జరిపారు. మెదక్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ ఇతర అధికారులతో కలిసి ఈ సమావేశానికి హాజరయ్యారు.సమీక్ష సమావేశంలో సీఈవో జారీ చేసిన కీలక ఆదేశాలు. ఎస్ఐఆర్‌కు సంబంధించిన అన్ని నోటీసులపై ప్రక్రియను వచ్చే వారంలోగా పూర్తి చేయాలి. అనర్హులుగా గుర్తించిన ఓటర్ల వివరాలను సరైన ఆధారాలతో మాత్రమే నమోదు చేయాలి. తిరస్కరించిన కేసులకు సంబంధించి స్పష్టమైన కారణాలు తెలుపుతూ 'స్పీకింగ్ ఆర్డర్' తప్పనిసరిగా జారీ చేయాలి. ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను నవంబర్ 5వ తేదీలోగా పరిష్కరించాలి. బూత్ స్థాయి అధికారులు బిఎల్ఓ లు, సహాయ ఎన్నికల నమోదు అధికారులు ఏఈఆర్ ఓలు ఎస్ఐఆర్-2026 రికార్డులను తమ కార్యాలయాల్లో భద్రంగా నిర్వహించాలి. శాసనమండలి ఓటర్ల జాబితా: శాసనమండలి నియోజకవర్గ ఓటర్ల జాబితా తయారీలో పూర్తి పారదర్శకత పాటించాలని, ఫారం-18 దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. శాసనమండలి ఎన్నికల నివేదికను మీడియాకు అందజేయడంతో పాటు ఏఈఆర్ ఓలు, సంబంధిత అధికారుల కార్యాలయాల నోటీసు బోర్డులపై ప్రదర్శించాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లాకు చెందిన పలువురు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయం ద్వారా వనపర్తి విద్యార్థులకు జాతీయ స్థాయి విద్య

నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి
వనపర్తి అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి)
వనపర్తి జిల్లా నాగవరం శివారులో ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయాన్ని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి సోమవారం ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు. ఇప్పటికే నాలుగు నెలల క్రితం ప్రారంభమైన ఈ విద్యాలయానికి నేడు అధికారిక ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పాల్గొన్నారు.
ప్రారంభోత్సవం అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్ విద్యాలయంలోని తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్యాబోధన, పాఠశాల నిర్వహణ, ప్రవేశాల ప్రక్రియ, బోధనా విధానం, విద్యా ప్రమాణాల గురించి ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు జాతీయ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ వనపర్తి జిల్లాకు కేంద్రీయ విద్యాలయం మంజూరు కావడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. అతి తక్కువ సమయంలోనే విద్యాలయాన్ని ప్రారంభించి విద్యార్థులకు విద్యను అందుబాటులోకి తీసుకురావడం ఆనందంగా ఉందని తెలిపారు. విద్యాలయం నిర్వహణ కోసం జిల్లా కలెక్టర్ అనువైన భవనాన్ని కేటాయించారని పేర్కొన్నారు. కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులకు దేశవ్యాప్తంగా అమలవుతున్న ప్రమాణాలకు అనుగుణంగా విద్యాబోధన అందుతుందని చెప్పారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని ఆకాంక్షించారు. ఇప్పటికే ప్రవేశాల ప్రక్రియ పూర్తిచేసుకొని విద్యాలయం విజయవంతంగా కొనసాగుతోందని అన్నారు. త్వరలో కేంద్రీయ విద్యాలయానికి సొంత భవనం అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. అదేవిధంగా వనపర్తిలో ఎంపీ మల్లు రవి సహకారంతో రూ.9 కోట్ల విలువైన సీఎస్ఆర్ నిధుల ద్వారా విద్యాలయానికి అవసరమైన పలు సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని వివరించారు. వనపర్తి జిల్లాలో నవోదయ విద్యాలయం ఏర్పాటుకు కూడా ప్రతిపాదనలు పంపించామని, ఇందుకోసం అనువైన భూమిని ఇప్పటికే పరిశీలించామని తెలిపారు. జిల్లాలో విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయం భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతిష్టాత్మక విద్యాసంస్థ అని తెలిపారు. విద్యాలయం మంజూరుకు అవసరమైన అన్ని ప్రమాణాలను పరిశీలించిన అనంతరమే అనుమతులు లభిస్తాయని వివరించారు. వనపర్తి లో అందుకు తగ్గ ప్రమాణాలను మనం చూపించడంలో సఫలమయ్యామని అందుకే ఏర్పాటు సాధ్యమైందని తెలిపారు. వనపర్తి జిల్లాకు కేంద్రీయ విద్యాలయం తీసుకురావడంలో ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఎంతో సహకరించారని అన్నారు. విద్యాలయంలో ప్రవేశాల కోసం అధిక సంఖ్యలో దరఖాస్తులు రావడంతో నిబంధనల ప్రకారం లక్కీ డ్రా ద్వారా విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవడంతో పాటు ఈ విద్యాసంస్థకు, వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మాజీ డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలి

- ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి కరస్పాండెంట్ , అక్టోబర్ 26:వుదయం
ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ సంగీతతో కలిసి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.
ప్రజావాణికి వచ్చే ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించాలని, సమస్యకు సంబంధించిన వివరాలను నిర్ధారించుకుని నిబంధనల మేరకు పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఫిర్యాదుల పరిష్కారంలో అనవసర జాప్యం చేయకుండా, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని ఆదేశించారు.
ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 49 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. వీటిలో సంగారెడ్డి డివిజన్ కు 9, నారాయణఖేడ్ డివిజన్ కు 2, జహీరాబాద్ డివిజన్ కు 3 ఫిర్యాదులు అందగా,కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కి 35 ఫిర్యాదులు అందాయని,అందోల్ డివిజన్ నుంచి ఎలాంటి ఫిర్యాదులు అందలేదని తెలిపారు.
ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్, అక్టోబర్ 26 (వుదయం బ్యూరో) :
ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సూచించారు.సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు బి. చేన్నయ్య, దేవ సహాయం, డిఆర్ఓ పాండు తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా నేటి ప్రజావాణికి మొత్తం 33 దరఖాస్తులు వచ్చాయి. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమర్పించిన దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులు ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
ప్రజావాణికి వచ్చే ప్రతి ఫిర్యాదుకు ప్రాధాన్యతనిస్తూ, బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.అనంతరం జిల్లాలో ఎఫ్ఆర్ఎస్ (FRS) విధానాన్ని 100 శాతం అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని శాఖల్లో ఎఫ్ఆర్ఎస్ అమలు పక్కాగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
ఎఫ్ఆర్ఎస్ అమలులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని, సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. శాఖల వారీగా రోజువారి అటెండెన్స్ ను సమీక్షించిన కలెక్టర్, కొన్ని శాఖల ఎఫ్ఆర్ఎస్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విధిగా సిబ్బంది 100 శాతం ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని అమలు చేయాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

2008 సం,లో ఇచ్చిన ఇళ్ల స్థలాలకు ఇంటి నంబర్లు ఎప్పుడు

- 18 ఏళ్లుగా నిరుపేదలకు ఎదురుచూపులేనా
- ఇళ్లు నిర్మించుకున్నా.. ఇంటి నంబర్లు కరువు
- బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శివశేఖర్

చిన్నంబావి మండలం 26 వుదయం రిపోర్టర్
చిన్నంబావి మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామంలో పేదలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు 2008 సం,లో అప్పటి ప్రభుత్వం పంపిణీ చేసిన ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగింది. కొంత మంది లబ్ధిదారులు తమ స్థలాలను ఇతరులకు విక్రయించగా, కొనుగోలు చేసిన వారు అప్పటి నుంచి ఇప్పటివరకు వాటిలో ఇళ్లను నిర్మించుకుని నివాసం ఉంటున్నారు. అయితే, ఇళ్ల నిర్మాణాలు పూర్తయినప్పటికీ గ్రామపంచాయతీ నుంచి ఇంటి నంబర్లు కేటాయించక పోవడం సమస్యగా మారిందని గ్రామ ప్రజలు మరియు శివ శేఖర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి నంబర్లు లేక ఇబ్బందులు ఏళ్ల తరబడి కష్టపడి సొంత ఇళ్లను నిర్మించుకున్నఇప్పటికీ, వాటికి అధికారికంగా ఇంటి నంబర్లు కేటాయించక పోవడం వల్ల ఇళ్లకు సంబంధించిన పంచాయతీ రికార్డులు, ఇతర స్థానిక పరిపాలనా అవసరాల విషయంలో ఇబ్బందులు ఎదుర్యే అవకాశం ఉందని బాధితులు పేర్కొంటున్నారు. ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్న ఇళ్లకు నంబర్లు కేటాయించక పోవడంపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు. అధికారులు స్పందించాలి. పేదలు సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు నిర్మించుకున్న ఇళ్లకు గుర్తింపు కల్పించే విషయంలో అధికారులు చొరవ చూపాలని, సమస్యను కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితికి వదిలేయకుండా నిర్ణీత సమయంలో పరిష్కరించాలని శివ శేఖర్ అధికారులను విన్నవించారు. జిల్లా కలెక్టర్, సంబంధిత పంచాయతీరాజ్ అధికారులు ఈ అంశంపై దృష్టి సారించి, అయ్యవారిపల్లి గ్రామంలోని బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఇళ్ల స్థలాలకు సంబంధించిన లబ్ధిదారులు మరియు కొనుగోలుదారులు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు, ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

మహబూబ్‌నగర్
- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, జిల్లాల్లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.
సోమవారం హైదరాబాద్ నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో సమీక్ష నిర్వహించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు, దరఖాస్తుల పరిశీలన, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం తో పాటు ఓటర్ల నమోదు చివరి తేదీ 6.11.2026 ఉన్నందున రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ, నమోదుపై ప్రజల్లో అవగాహన పెంచాలని తెలిపారు
FAQs తెలుగులో మరియు ఇంగ్లీష్‌లో ప్రింట్ మీడియా లో పబ్లిష్ చేయమన్నారు.ఓటరు నమోదు కోసం అందిన దరఖాస్తులను నిర్దేశిత నిబంధనల ప్రకారం పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.దరఖాస్తుల పరిశీలనలో విద్యార్హత ధ్రువపత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అవసరమైన సందర్భాల్లో అసలు ధ్రువపత్రాలను పరిశీలించి నిర్ధారించుకోవాలని సూచించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, జిల్లా రెవెన్యూ అధికారి నవీన్, ఎన్నికల విభాగం డీటీ జఫర్, మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జడ్జిగా ఎంపికైన సత్యనారాయణ రెడ్డికి ఘన సన్మానం

నారాయణపేట టౌన్ అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి)
నారాయణపేట పట్టణానికి చెందిన యువ న్యాయవాది సత్యనారాయణరెడ్డి జడ్జిగా ఎంపికైన సందర్భంగా సోమవారం నారాయణపేట జిల్లా కోర్టులో బార్ అసోసియే షన్ ఆధ్వర్యం లో ఘనంగా సన్మానించారు.ఈ కార్య క్రమంలో న్యాయ మూర్తు లు శ్రీనివాస్, వింధ్య నాయక్,అవినాష్,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, ఉపాధ్య క్షుడు నందు నామాజీ, న్యాయవాదులు పాల్గొని సన్మానించారు.

విద్యార్థులకు అల్పాహారం

(వుదయం ప్రతినిధి) పాపన్నపేట అక్టోబర్ :26
మండల పరిధిలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు ఉదయం అల్పాహారం పంపిణీ చేశారు. పాపన్నపేట ఉన్నత పాఠశాలలో గ్రామ సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని విద్యార్థులందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఉదయం ప్రతి ఒక్కరు పాఠశాలలో తినాలని ,ఆకలితో ఉండవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ గౌడ్, పాఠశాల చైర్మన్ భవాని, ప్రధానో పాధ్యాయులు మహేశ్వర్,మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్ ,మాజీ ఉప సర్పంచ్ ఖలీమ్ , ముశెట్టి కిష్టయ్య , శివయ్య ,సంగమేశ్వర్, శ

ఓడేడ్‌లో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులు

ముత్తారం అక్టోబర్ 26(వుదయం ప్రతినిధి):

పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడ్ గ్రామంలో సోమవారం వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి పాల్గొని మహర్షి వాల్మీకి చిత్రపటానికి పాలాభిషేకం చేసి,పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కవిత కిషన్ రెడ్డి మాట్లాడుతూ మహర్షి వాల్మీకి జీవితం,ఆయన రచించిన రామాయణం సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.వాల్మీకి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని,ఆయన బోధించిన సత్యం,ధర్మం,నైతిక విలువలను ఆచరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బుర్ల రాజేందర్,గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, బోయ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

సర్ ప్రక్రియలో ప్రతి అంశాన్ని పక్కాగా నమోదు చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన అధికారి

పెద్దపల్లి, అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి)

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ప్రక్రియలో ప్రతి అంశాన్ని పక్కాగా నమోదు చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీరాములు తో కలిసి సంబంధిత అధికారులతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

పారదర్శకంగా, పక్కాగా

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని పారదర్శకంగా, పక్కాగా నమోదు చేయాలని సూచించారు. ఈ ప్రక్రియకు సంబంధించి ఎదైన సమాచారం అడిగిన వెంటనే వివరాలు అందించేందుకు అవసరమైన రికార్డులు, ఆధారాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఓటరు జాబితాలో పేర్లను చేర్చడానికి లేదా తొలగించడానికి సంబంధించి తగిన ధ్రువీకరణ పత్రాలు, ఆధారాలను తప్పనిసరిగా భద్రపరచాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియ దాదాపు ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలో, మిగిలి ఉన్న సుమారు 4.50 లక్షల పెండింగ్ పనులను రాబోయే మూడు నుంచి నాలుగు రోజుల్లో, ఈ వారం చివరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఎస్ఐఆర్ నోటీసుల విచారణను త్వరితగతిన పూర్తి చేసి, నిర్దేశిత గడువులోగా ప్రక్రియను ముగించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వనజ,ఆర్.డి.ఓ.లు గంగయ్య , సురేష్, ఈ సెక్షన్ సూపర్డెంట్ విజయ్,తదితరులు పాల్గొన్నారు.

కరాటే విద్యార్థినీలను సన్మానించిన ప్రభుత్వ విప్. చింతకుంట విజయ రమణారావు

పెద్దపల్లి, అక్టోబర్ 26 (వుదయ ప్రతినిధి)

భారతదేశ అంచులు దాటి శ్రీలంకలో లోని కొలంబియాలో నిర్వహించిన ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో బంగారు పథకాలను కైవసం చేసుకున్న తెలంగాణ విద్యార్థినీలను పెద్దపల్లి శాసనసభ్యులు ప్రభుత్వ విప్. చింతకుంట విజయ రమణారావు నివాసంలో ఇటీవల పోటీలలో గెలుపొంది వచ్చిన కరాటే చిచ్చరపిడుగులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. దాసరి ధనస్విని. వినూత్న. శరణ్య. చందన వీరిని పోటీలకు తీసుకెళ్లిన మాస్టర్ కల్వల రమేష్. ఓదెల మండల నాయకులు ఆకుల మహేందర్. కాల్వ శ్రీరాంపూర్ నాయకులు మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్. కాల్వ శ్రీరాంపూర్ సర్పంచ్ బంగారి రమేష్ వీరి తల్లిదండ్రులు వీరందరిని సన్మానిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

కాల్వ శ్రీరాంపూర్ గ్రామ పాలన అధికారుల కార్యాలయంలో బాధితులకు ఇక్కట్లు..?

పెద్దపల్లి, అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి)

తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సమస్యలు భూమి కొనుగోలు పత్రాలు అధికారులతో మాట్లాడాలన్నా రైతాంగం సమస్యలు చెప్పాలన్న రెవెన్యూ అధికారులను కలవాల్సిందే..సమస్యలు ఇలా ఉంటే గోస చెప్పుకుందామని వెళ్ళిన అధికారి కార్యాలయంలో సరియైన కూర్చోవడానికి కూడా ఫర్నిచర్ కుర్చీలు, బెంచీలు కూర్చుందాం అంటే లేక పలు ఇక్కట్లకు గురవుతున్న అన్నదాతలు, రైతులు, ప్రజలు, సామాన్యులు సరియైన దారి లేక ఇబ్బందులు పడవలసి వస్తుందని ఆందోళన వ్యక్తం అవుతుంది. గ్రామ పాలన అధికారుల కార్యాలయంలో సమస్య చెప్పుకుందాం అని వెళ్ళిన బాధితుని కష్టాలు ఎవరికి చెప్పాలో తెలియక అయోమయంలో పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పలువురు.

జిల్లా యంత్రాంగం పరిశీలనకు వచ్చిన సందర్భాలు ఎన్నో అయినా కూడా తహసిల్దార్ కార్యాలయంలో అరకొర వసతులు ఉండడం వలన ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని మండల కేంద్రానికి చెందిన పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తహసిల్దార్ కార్యాలయంలో మౌలిక వసతులు కల్పించి ప్రజలను ఇబ్బందులకు గురికాకుండా చూడాలని ప్రభుత్వ సంబంధిత అధికారులను పాలన యంత్రాంగాన్ని ప్రజలు కోరుతున్నారు.

రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ పోటీలకు కేరళ హైస్కూల్ విద్యార్థుల ఎంపిక

కోరుట్ల అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల జిల్లాలో నిర్వహిస్తున్న ఎస్ జి ఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) క్రీడా పోటీలలో కోరుట్ల పట్టణ కేరళ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాలు సాధించారు రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపికై పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు పాఠశాలకు చెందిన అబ్దుల్ ముజిల్ (10వ తరగతి) అండర్-17 కరాటే విభాగంలో -66 కేజీల వెయిట్ కేటగిరీలో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు అదేవిధంగా కారుణ్యదీప్ అండర్ 17 పరుగు పందెం 200మీటర్లు విభాగంలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సంపాదించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు అబ్దుల్ రెహమాన్ (9వ తరగతి) అండర్-14 పరుగు పందెం విభాగంలో 100 మీటర్లు 200 మీటర్లు 400 మీటర్ల పోటీలలో ప్రథమ స్థానాలు సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు

అఫీరాఖానమ్ (8 వ తరగతి) అండర్ 17 కరాటే కుమిటే విభాగంలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సంపాదించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు ఈ సందర్భంగా విద్యార్థుల విజయంపై పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ బారీ ప్రిన్సిపల్ సెలెన్ బారి చైర్మన్ ఎంఏ హాది హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులను అభినందించారు . పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ బారి ప్రిన్సిపల్ సెలన్ బారీ చైర్మన్ ఎంఏ హాది ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి)

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.

సమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ,అదనపు కలెక్టర్ బి. శ్రీరాముల తో కలిసి కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి మండలం తుర్కలమద్దికుంట గ్రామం సర్పంచ్ గోగు రాజయ్య సర్వే నెంబర్ 390 మట్టి తవ్వకాలు రవణాకు సంబంధించి అనుమతులు లీజు పరిమితి అంశాలపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు సమర్పించగా ఏడి మైన్స్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. శ్రీరాంపూర్ మండలం మంగపేట గ్రామానికి చెందిన గుర్రం రామస్వామి సర్వేనెంబర్ 83,83/సి1, 83/సి3 లో తనకు వ్యవసాయ భూమి ఎకరం 35 గుంటలు ఉందని, తనకు పాస్ పుస్తకం ఇప్పించి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ శ్రీరాంపూర్ కు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ మండలం చిన్న బొంకూరు గ్రామానికి చెందిన చింతల చుక్కమ్మ తన పేరు మీద ఉన్న ఇంట్లోని ఖాళీ స్థలాన్ని ఆక్రమించుకొని దొంగ పట్టా చేయించుకోవడానికి చూస్తున్న గుజ్జుల నారాయణ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ సుల్తానాబాద్ కు. రాస్తూ విచారించి చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. శ్రీరాంపూర్ మండలం కూనారం గ్రామానికి చెందిన మామిడి రామ్ కి గృహ జ్యోతి పథకం తన కుటుంబానికి మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా శ్రీరాంపూర్ ఎంపీడీవో కు రాస్తూ పరిశీలించి అర్హత ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో బి. ప్రకాష్ సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

చిన్నరాతుపల్లిలో గుంతలమయమైన సీసీ రోడ్డు.. ప్రమాదాలకు నిలయం!

పెద్దపల్లి, అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి)

కాలం గడుస్తున్నా రోడ్డు దుస్థితి మారడం లేదు.. గుంతలు పూడ్చే నాథుడే కరువయ్యాడు..నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణికులకు ప్రమాద భయం వెంటాడుతోంది! పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం చిన్నరాతుపల్లి గ్రామంలోని సీసీ రోడ్డు పూర్తిగా ధ్వంసమై గుంతలమయంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.హుజురాబాద్ నుంచి గోదావరిఖని వెళ్లే ప్రధాన మార్గంలో గ్రామం గుండా ఉన్న ఈ రహదారి దెబ్బతినడంతో వాహనదారులకు నరకయాతన తప్పడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సుమారు 15 ఏళ్ల క్రితం నిర్మించిన సీసీ రోడ్డుపై భారీ వాహనాల రాకపోకలతో పగుళ్లు ఏర్పడి, పలుచోట్ల పెద్ద గుంతలు ఏర్పడ్డాయని స్థానికులు చెబుతున్నారు. రహదారి నిర్మాణంలో నాణ్యత లోపించిందని, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, సంబంధిత అధికారుల పట్టించుకోకపోవడమే ప్రస్తుత దుస్థితికి కారణమని ఆరోపిస్తున్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నా మరమ్మతులు చేపట్టకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రమాదాలు జరిగినా పట్టించుకోరా?

రద్దీగా ఉండే ఈ రహదారిపై గుంతల కారణంగా ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడే పరిస్థితి నెలకొందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారిని పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలతో కొత్త సీసీ రోడ్డు నిర్మించాలని కోరుతున్నారు. గ్రామానికి చెందిన కోట శ్రీనివాస్ మాట్లాడుతూ.. సీసీ రోడ్డు నిర్మించి ఏళ్లు గడిచినా, ప్రస్తుతం పూర్తిగా దెబ్బతిన్నా పట్టించుకునేవారు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తొలగాలంటే పాత రోడ్డును తొలగించి కొత్త రహదారి నిర్మించాలని కోరారు. మరో గ్రామస్థుడు ఓలాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. రోడ్డు నాణ్యత లోపించడం వల్లే త్వరగా దెబ్బతిన్నదని ఆరోపించారు. తరచూ ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి, సంబంధిత శాఖ అధికారులు నిధులు మంజూరు చేయించి రహదారిని పునర్నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

జాబితాపూర్‌లో నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

20 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన నూతన భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని గ్రామ పంచాయతీ భవనాలు ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందించేందుకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు రాజకీయాలు ఎన్నికల వరకు పరిమితం అని అభివృద్ధి నిరంతర ప్రక్రియ అన్నారు ఇందిరమ్మ ఇళ్లు మంజూరుతో పేద ప్రజల సొంతింటి కల సాకారం అవుతుందన్నారు ఎల్ నీ నో సూపర్ ఎల్ నీ నో గా మారబోతోందని ప్రజలు అప్రమత్తంగా ఉండి కరెంట్ నీరు పొదుపుగా వాడాలన్నారు రైతులు ఆరుతడి పంటలు సాగు వైపు ఆలోచన చేయాలని సూచించారు రైతుల పంట ఉత్పత్తుల అమ్మకం ప్రక్రియలో కరెంట్ విషయంలో సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేష్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి పీఏసీఎస్ చైర్మన్ కొలుగూరి దామోదర్ రావు ఉపసర్పంచ్ లక్ష్మణ్ ఎంపీడీఓ రమాదేవి తహసీల్దార్ హకీం ఎంపీఓ రవి బాబు ఏఈ విజయ్ మాజీ సర్పంచ్ అంకం సతీష్ పెండెం రాములు, నక్కల రవీందర్ రెడ్డి బాల ముకుందం వార్డు సభ్యులు గ్రామస్తులు నాయకులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన సదస్సు

కరీంనగర్ అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి):

బాలలపై లైంగిక నేరాలను అరికట్టి, వారి హక్కులను పరిరక్షించడంతోపాటు ప్రతి చిన్నారికి సురక్షితమైన బాల్యాన్ని అందించడమే లక్ష్యంగా చేపట్టిన 'సురక్షిత్ బ్యాచ్పన్ అభియాన్'లో భాగంగా కరీంనగర్ జిల్లాలో పాఠశాలల్లో న్యాయ అవగాహన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా తీగలగుట్టపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) మార్గదర్శకాలు, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శివ కుమార్ అనుమతితో అక్టోబర్ 26 నుంచి 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి యశ్వంత్ సింగ్ తెలిపారు. తీగలగుట్టపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, న్యాయవాదులు ఏ. కిరణ్ కుమార్, సీహెచ్. చంద్ర ప్రకాష్ రెడ్డి, పి. రంగయ్య లు విద్యార్థులకు బాలలపై లైంగిక నేరాల నుంచి రక్షణ చట్టం-2012 (పోక్సో చట్టం)పై అవగాహన కల్పించారు. బాలలపై లైంగిక వేధింపులను గుర్తించడం, అనుచిత ప్రవర్తన ఎదురైనప్పుడు ఎలా స్పందించాలి, అలాంటి ఘటనలను తల్లిదండ్రులు లేదా విశ్వసనీయ పెద్దల దృష్టికి ఎలా తీసుకెళ్లాలి అనే అంశాలను వివరించారు. బాధిత బాలలకు చట్టం కల్పిస్తున్న రక్షణ, అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సహాయ సేవల గురించి తెలియజేశారు. ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా, మౌనంగా ఉండకుండా విశ్వసనీయ పెద్దలకు తెలియజేసి సహాయం పొందాలని న్యాయవాదులు విద్యార్థులకు సూచించారు. బాలల భద్రత విషయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యాలు అప్రమత్తంగా ఉండాలని, పిల్లలు తమ సమస్యలను నిర్భయంగా చెప్పగలిగే వాతావరణాన్ని కల్పించాలని పేర్కొన్నారు. బాలల హక్కులపై అవగాహన పెంపొందించడం, పోక్సో చట్టంపై విద్యార్థులకు ప్రాథమిక పరిజ్ఞానం కల్పించడం, బాలలపై లైంగిక నేరాల నివారణకు సామాజిక చైతన్యం తీసుకురావడమే ఈ ప్రచారం ప్రధాన ఉద్దేశమని సంస్థ కార్యదర్శి యశ్వంత్ సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరుణశ్రీ, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ దూస మమత, విద్యార్థులు పాల్గొన్నారు.

గోదావరి పుష్కరాల సిసి రోడ్ల నిర్మాణం కోసం 5 కోట్ల నిధులు

కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి)



వచ్చే 2027 సంవత్సరంలో జరగనున్న గోదావరి పుష్కరాల కోసం కోరుట్ల నియోజకవర్గంలోని గోదావరి తీర ప్రాంత గ్రామాలైన మల్లాపూర్ మండలం వాల్గొండ ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామాల నుండి గోదావరి గాట్ల వరకు సిసి రోడ్ల నిర్మాణం కోసం 5కోట్ల రూపాయల నిధులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు తెలిపారు సోమవారం పత్రిక విలేకరులతో అయన మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం మండలం ఏద్దండి గ్రామం నుండి గోదావరి ఘాట్ వరకు సిసి రోడ్డు నిర్మాణం కోసం 2 కోట్ల రూపాయలు మల్లాపూర్ మండలంలోని వాల్గొండ గ్రామం నుండి గోదావరి ఘాట్ వరకు సీసీ రోడ్డు నిర్మాణం కోసం 3 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని ఈ నిధులతో పుష్కర ఘాట్ల వరకు సిసి రోడ్లు నిర్మిస్తామని తెలిపారు కొరుట్ల నియోజకవర్గంలో గోదావరి పుష్కరాల కోసం గత నెలలో మంజూరైన నిధులకు ఇవి అదనమని తెలిపారు గోదావరి పుష్కరాల కోసం త్వరలో మరిన్ని నిధులు ప్రభుత్వం ద్వారా మంజూరు చేస్తామని ఆ రోజే తెలిపిన విషయాన్ని జువ్వడి కృష్ణారావు గుర్తు చేశారు ఈ నిధులు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగ రావు ప్రతిపాదనల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నీటిపారుదల శాఖ ద్వారా ఈ నిధులు మంజూరు చేశారని తెలిపారు ఇట్టి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకరించిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు.

పోక్సో చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్

పెద్దపల్లి, (సుల్తానాబాద్) అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి)

పోక్సో చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. సోమవారం పాన్ ఇండియా సురక్షిత్ బచ్ పన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని జడ్పీ హైస్కూల్ (బాలికల)లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 26 నుండి 31 వరకు పోక్సో చట్టం పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. 18 సం.ల లోపు బాల బాలికలకు పోక్సో చట్టం వర్తిస్తుందని, చట్టంలో పొందుపరిచిన అంశాల ఆధారంగా బాల బాలికలకు రక్షణ ఉంటుందని తెలిపారు. సోషల్ మీడియా పట్ల అమ్మాయిలు అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల వలలో పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బాలికలకు ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే మండల న్యాయ సేవాధికార సంస్థ సంప్రదించినట్లయితే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వొడ్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఆవుల శివకృష్ణ, న్యాయవాదులు ఆకారపు సరోత్తం రెడ్డి, బొయిని భూమయ్య, సామల రాజేంద్ర ప్రసాద్, వేముల స్నేహ, స్కూల్ ప్రిన్సిపాల్ దివాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ జగిత్యాల (ప్రభుత్వ) పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్

జగిత్యాల అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల పట్టణంలోని తహసీల్దార్ ఆఫీస్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన జగిత్యాల కలెక్టరేట్ ప్రభుత్వ పెట్రోల్ బంక్ ను జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ సోమవారం ప్రారంభించారు జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారి సహకారంతో ఈ పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేశారు పట్టణంలోని తహసీల్దార్ ఆఫీస్ చౌరస్తాకు వచ్చే ప్రజలు అధికారులు ఉద్యోగులు వాహనదారులకు ఇంధనాన్ని సులభంగా అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా దీనిని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెట్రోల్ బంక్‌లో నాణ్యత ప్రమాణాలు సరైన కొలతలు భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన సేవలు అందించాలని పెట్రోల్ బంక్ నిర్వహణలో పారదర్శకత పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ప్రజలకు నాణ్యమైన ఇంధనాన్ని అందించడంతో పాటు వాహనదారులకు సౌకర్యవంతంగా సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా రెవెన్యూ అధికారి కె వై ప్రసాద్ (డీఆర్ఓ) ఆర్డీఓ మధుసూదన్ కలెక్టరేట్ ఏఓ కిషన్ జిల్లా పౌరసరఫరాల శాఖకు సంబంధించిన అధికారులు పెట్రోల్ బంక్‌కు సంబంధించిన అధికారులు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి థాంగ్-టా మార్షల్ ఆర్ట్స్ పోటీలలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన ట్రినిటీ విద్యార్థి

కరీంనగర్, ఆక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి):

కరీంనగర్ ట్రినిటీ – ది స్కూల్ ఆఫ్ లెర్నింగ్ విద్యార్థి ఎస్. రోహిత్ రెడ్డి, 70వ రాష్ట్రస్థాయి థాంగ్-టా (మార్షల్ ఆర్ట్స్) పోటీలలో పాల్గొని అద్భుత ప్రతిభను కనబరిచాడు. ఈ పోటీలు 2026 అక్టోబర్ 17వ తేదీన హైదరాబాద్‌లోని షేక్‌పేట్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో రోహిత్ రెడ్డి తన అసాధారణ ప్రతిభను, మార్షల్ ఆర్ట్స్ నైపుణ్యాలను ప్రదర్శించి బంగారు పతకాన్ని సాధించాడు. ఈ ఘన విజయంతో పాటు, జాతీయస్థాయ

చక్కని ఆరోగ్యం

బరువు తగ్గిన కొంతకాలానికే మళ్లీ పెరుగుతున్నారా?

ఈరోజుల్లో చాలామందిని అధిక బరువు సమస్య వేధిస్తోంది. దీన్నుంచి బయటపడాలంటే వ్యాయామం చేయడంతో పాటు ఆహార నియమాలు పాటించడం ఎంతో అవసరం. అలాగే శరీరానికి తగినంత విశ్రాంతి ఉంటేనే ఆశించిన ప్రయోజనాలు పొందే అవకాశం ఉంటుందంటున్నారు నిపుణులు. అయితే వివిధ డైట్లు పాటించే క్రమంలో మొదట్లో కనిపించిన పురోగతి.. కొన్ని నెలల తర్వాత చాలామందిలో తగ్గిపోతుంటుంది. దీంతో వారు తమను తాము నిందించుకోవడం మొదలుపెడుతుంటారు. అయితే ఇందుకు వారు చేసే చిన్న చిన్న తప్పులే కారణమంటున్నారు. అవేంటో తెలుసుకుందాం రండి..

సాధారణంగా బరువు తగ్గాలనుకునే వారు.. తీసుకునే ఆహారంలో అవసరమైన వాటికంటే తక్కువ క్యాలరీలు ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటారు. దీనివల్ల మొదట్లో సానుకూల ప్రయోజనాలు పొందుతుంటారు కూడా. కానీ, దీర్ఘకాలం ఇలా తక్కువ క్యాలరీలు తీసుకోవడం వల్ల శరీరం దీన్ని ప్రమాదకర సంకేతంగా గుర్తిస్తుంది. దాంతో శరీరం తనను తాను రిపేర్ చేసుకునే క్రమంలో జీవక్రియలు మందగించడం, ఆకలి ఎక్కువ వేయడం, శక్తి తగ్గిపోవడం, మూడ్ మారిపోతుండడం.. వంటి లక్షణాలు కనిపిస్తాయట. ఆకలి కోరికలు పెరగడం వల్ల తెలియకుండానే అతిగా తింటుంటారు. దానివల్ల సహజంగానే కొంతకాలం తర్వాత ఆశించిన ప్రయోజనాలను పొందలేకపోతుంటారు. అయితే వీటిని సహజ మార్పులుగానే గుర్తించాలంటున్నారు నిపుణులు. కొంతమంది ఒకే రకమైన ఆహార నియమాలను ఎక్కువకాలం పాటిస్తుంటారు. ఇలా చేయడం వల్ల శరీరంలో అనవసర కొవ్వులు కరగడం వంటి సానుకూల మార్పులు కనిపిస్తుంటాయి కూడా. కానీ, అదే డైట్‌ను ఎక్కువ రోజులు పాటించడం వల్ల శరీరం అందుకు తగ్గట్లుగా అలవాటుపడుతుంది. ఒక్కోసారి ఇది బరువు తగ్గే అంశం పైనా ప్రభావం చూపిస్తుంది. అందుకే పాటించే ఆహార నియమాలకు తగ్గట్లుగా శరీరం స్పందించాలంటే ఎప్పటికప్పుడు స్వల్ప మార్పులు చేసుకోవాలంటున్నారు నిపుణులు. ఇందులో భాగంగా ప్రత్యామ్నాయ ఆహార పదార్థాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచిస్తున్నారు.

కొంతమంది డైట్ విషయంలో చాలా కఠినంగా ఉంటారు. అయితే ఇలా కఠినమైన ఆహార నియమాలు పాటించడం వల్ల ఒక్కోసారి కండరాలు క్షీణించే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. ముఖ్యంగా వ్యాయామానికి తగ్గట్లుగా ప్రొటీన్ తీసుకోకపోతే ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. క్యాలరీలను ఖర్చు చేయడంలో కండరాలు కీలకంగా వ్యవహరిస్తాయి. అలాగే కొన్ని వారాలకొకసారి వ్యాయామ తీవ్రతను కూడా మార్చుకోవాలని సూచిస్తున్నారు.

కఠినమైన ఆహార నియమాలు పాటించడం వల్ల తెలియకుండానే ఆహారంతో అనారోగ్యకరమైన బంధం ఏర్పడుతుందట. ఇందులో భాగంగా ఇష్టమైన ఆహారానికి దూరంగా ఉండడం.. సంప్రదాయ భోజనం చేయకపోవడం.. వంటివి చేస్తుంటారు. కొంతకాలం తర్వాత అపరాధ భావనకు లోనై.. తిరిగి సాధారణ డైట్‌కు మారుతుంటారని నిపుణులు చెబుతున్నారు. అలాగే బరువు తగ్గడానికి అనుసరించే ప్రతి డైట్ సత్ఫలితం ఇవ్వదని సూచిస్తున్నారు.

మరికొంతమందిలో సరైన డైట్ పాటించినా పీఎంఓఎస్, థైరాయిడ్, ఇన్సులిన్ నిరోధకత.. వంటి సమస్యలు బరువు తగ్గే అంశం పైన ప్రభావం చూపుతాయని చెబుతున్నారు. అందుకే బరువు తగ్గాలనుకునేవారు తాత్కాలిక డైట్ల మీద ఆధారపడకుండా దీర్ఘకాలిక ప్రయోజనాలు పొందేలా జీవనశైలిలో మార్పులు చేసుకోవాలని సూచిస్తున్నారు.

తల్లి మానసిక ఆరోగ్యం... బిడ్డకూ మేలు!

కుంగుబాటు, తీవ్ర ఒత్తిడితో బాధపడే గర్భిణులకు కౌన్సెలింగ్ ఇస్తే వాళ్ల ఆరోగ్యం మెరుగవ్వడంతో పాటు బిడ్డకూ మేలని ఓ తాజా పరిశోధన చెబుతోంది. ప్రెగ్నన్సీ సమయంలో సాధారణ తనిఖీకి వచ్చిన వాళ్లలో కుంగుబాటు సమస్యతో బాధపడుతున్న 234 మందిని ఎంపికచేసుకుని ఈ పరిశోధన చేశారు. వీళ్లంతా తొలి, ద్వితీయ

త్రైమాసికంలో ఉన్నవాళ్లు. వీళ్లకు కొద్దిరోజులపాటు సైకోథెరపీ(మాటలతో మనసును సానుకూలంగా మార్చడం) ఇచ్చారు. 'మామ్‌కేర్' పేరుతో చేపట్టిన ఈ కౌన్సెలింగ్‌ని వారాల వ్యవధిలో 50 నిమిషాలు చొప్పున ఎనిమిది సార్లు ఇచ్చారు. భావోద్వేగాల నియంత్రణ, వాగ్వాదాలకు దూరంగా సమస్యల్ని పరిష్కరించుకోవడం పైన దృష్టిపెట్టారు. పరిశోధనలో భాగమైన వాళ్లని రెండు బృందాలుగా విభజించారు. ఒక బృందంలో ఉన్నవారికి 'మామ్‌కేర్' కౌన్సెలింగ్‌నీ, రెండో బృందంలో ఉన్నవారికి మానసిక ఆరోగ్యాన్ని రక్షించుకోవడంపైన సమాచారాన్నీ అందించారు. రెండు బృందాలకూ ప్రామాణిక థెరపీ, మందులూ అందాయి. మామ్‌కేర్‌లో భాగమైన తల్లులపైన కౌన్సెలింగ్ ప్రభావవంతంగా పనిచేసిందని తేల్చారు. అదే సమయంలో ఆ తల్లులకు పుట్టిన పిల్లలు తక్కువ రోజులే హాస్పిటల్‌లో ఉన్నారట. తర్వాత కాలంలో ఎదుగుదల ఎంతో ఆరోగ్యంగా ఉంటూ స్కూళ్లోనూ మెరుగ్గా రాణించారట.

మాట్లాడుతూ... తింటున్నారా?

ఇంట్లో అందరూ కలిసి భోజనం చేసేటప్పుడు కబుర్లు చెప్పుకోవడం మనకు అలవాటే. ఒక్కోసారి ఫోన్లో కబుర్లు చెబుతూ తినేస్తుంటాం. ఇది సాధారణ విషయంలా అనిపిస్తోంది కదా. కానీ, ఇలా చేయడం ఆరోగ్యానికి మంచిది కాదంటున్నారు నిపుణులు. మన గొంతులో అన్నవాహిక, శ్వాసనాళం పక్కపక్కనే ఉంటాయి. ఆహారం మింగేటప్పుడు 'ఎపిగ్లోటిస్' అనే చిన్న కండరాల పొర శ్వాసనాళాన్ని మూసివేస్తుంది. దీనివల్ల ఆహారం జీర్ణాశయంలోకి వెళ్తుంది. కానీ, తింటూ మాట్లాడేటప్పుడు ఈ ఎపిగ్లోటిస్ తెరుచుకుంటుంది. దీనివల్ల ఆహార రేణువులు పొరపాటున శ్వాసనాళంలోకి వెళ్తాయి, దీనినే మనం 'పొలమారడం' అంటాం. మాట్లాడుతూ తింటున్నప్పుడు తీవ్రమైన దగ్గు, ఊపిరి ఆడకపోవడం జరుగుతుంది.

ఇది చిన్నపిల్లలు, వృద్ధుల్లో ప్రాణాపాయానికీ దారి తీయొచ్చు. దీంతో పాటు ఎక్కువ మొత్తంలో గాలి కూడా పొట్టలోకి వెళ్తుంది. ఇది గ్యాస్, ఎసిడిటీ, కడుపు ఉబ్బరంగా అనిపించడానికి కారణమవుతుంది. అందుకే తినేటప్పుడు మన దృష్టి ఆహారంపైనే ఉండాలి. మాట్లాడుతూ తినడంవల్ల దృష్టి ఇతర అంశాల మీదకి మళ్లుతుంది. దీనివల్ల నోట్లో లాలాజలం సరిగ్గా విడుదల కాక జీర్ణక్రియ మందగించి కడుపులో అసౌకర్యం కలుగుతుంది. అంతేకాదు ఆహారం బాగా నమలకుండా మింగేయడంతో ఆఫీసు, ఇంటి బాధ్యతల్ని సమన్వయం చేసుకునే క్రమంలో మహిళలు ఒత్తిడి బారిన పడుతున్నారు. ఈ ప్రభావం మనసు మీదే కాదు... చర్మ ఆరోగ్యంపైనా పడుతుందంటున్నారు నిపుణులు. ముఖ్యంగా మొటిమలు, చర్మం పొడిబారడం, ఎగ్జిమా వంటి సమస్యలు తలెత్తుతాయట. పరిష్కారం ఏంటంటే...

ఒత్తిడి వల్ల హార్మోన్లలో సమతుల్యత లోపిస్తుంది. ఇది చర్మంలో నూనె ఉత్పత్తిని పెంచుతుంది. దాంతో చర్మ రంధ్రాలు మూసుకుపోయి ముఖంపై ఉన్నట్టుండి మొటిమలు వస్తాయి. చర్మం పొడిబారుతుంది. ఒకవేళ ఎగ్జిమా ఉంటే ఎర్రటి మచ్చలు, దురద, మంట పెరుగుతాయి. వీటికితోడు శరీరంలో నీటి శాతం తగ్గితే చర్మం మరింత నిర్జీవంగా మారుతుంది. నిద్రలోనే మన శరీరం కొత్త ఉత్సాహాన్ని నింపుకొంటుంది. కాబట్టి రోజుకి కనీసం ఆరేడు గంటలు నిద్రపోవాలి. రోజుకో అరగంట యోగ, మెడిటేషన్ చేయాలి. వీటితోపాటు ముఖాన్ని మైల్డ్ ఫేస్‌వాష్‌తో శుభ్రం చేసి, మాయిశ్చరైజర్, సన్‌స్క్రీన్ రాస్తుండాలి. ఒకవేళ ఫేస్ మీద మొటిమలు ఉంటే గిల్లడం, గిచ్చడం వంటివి చేయకూడదు. దానివల్ల మచ్చలు, వాపు పెరిగే అవకాశం ఎక్కువ. అంతేకాదు, జీవనశైలిలో మార్పులు చేసుకుంటూ... పోషకాహారం తీసుకోవడం, తగినన్ని నీళ్లు తాగడంపైనా దృష్టి పెట్టాలి. అంతేకాదు, సంగీతం వినడం, స్నేహితులతో మాట కలపడం, ఇష్టమైన ప్రదేశాల్ని చుట్టి రావడం వల్ల ఒత్తిడి నుంచి బయటపడొచ్చు అంటున్నారు.

ఉంగరాల జుట్టు చిక్కుల్లేకుండా!

కర్లీ హెయిర్ ఉన్నవాళ్లు పొడిగా ఉన్నప్పుడు తల దువ్వకూడదు. తలస్నానం చేసిన వెంటనే కండిషనర్ లేదా సీరమ్ రాశాకే చిక్కులు తీయాలి. లేదంటే జుట్టు ఒంపులు దెబ్బతినడమే కాదు... పీచులా మారుతుంది.

మొత్తం జుట్టును ఒకేసారి దువ్వడానికి ప్రయత్నించొద్దు. నాలుగైదు చిన్న చిన్న భాగాలుగా విభజించి, ఒక్కో భాగాన్ని నిదానంగా వేళ్లతోనో, వెడల్పాటి దువ్వెనతోనో దువ్వండి. దీనివల్ల వెంట్రుకలపై ఒత్తిడి పడదు. సన్నటి పళ్లు ఉండే సాధారణ దువ్వెనలు, బ్రష్‌లను ఉపయోగిస్తే జుట్టు తెగిపోతుంది. వెడల్పాటి పళ్లున్న చెక్క దువ్వెన, డిటాంగ్లింగ్ బ్రష్‌లను మాత్రమే ఎంచుకోవాలి. లేదంటే వేళ్లతో చిక్కులు తీసుకోగలిగినా మేలే. చాలామంది చేసే పొరపాటు తల పైభాగం నుంచి కిందకు గట్టిగా దువ్వడం. దీనివల్ల చిక్కులన్నీ కిందకు చేరి, జుట్టు ఊడిపోతుంది. ముందుగా శిరోజాల చివర్లలో ఉన్న చిక్కులను మెల్లగా తొలగించాలి. ఆపై కొద్దికొద్దిగా పైకి వెళ్తూ కుదుళ్ల వరకు దువ్వుకోవాలి.

తడి జుట్టుకు కండిషనర్ రాసి, అరచేతులతో కింద నుంచి పైకి మెల్లగా నొక్కడం వల్ల జుట్టు ఒంపులు స్పష్టంగా, అందంగా కనిపిస్తాయి. దీన్నే స్క్రంచింగ్ పద్ధతి అని పిలుస్తారు. గిరజాల జుట్టుకు తేమ చాలా అవసరం. వీలైనంత వరకు సల్ఫేట్‌రహిత షాంపూలు, కండిషనర్లను ఉపయోగిస్తే ఆరోగ్యంగా, అందంగా మెరుస్తూ ఉంటుంది.

ఒత్తుగా, మెలికలు తిరిగిన ఉంగరాల జుట్టుని ఈతరం అమ్మాయిలు తెగ ఇష్టపడుతున్నారు. ప్రత్యేకంగా కర్లింగ్ కూడా చేయించుకుంటున్నారు. అయితే, ఈ తరహా శిరోజాలను సరిగా మెయింటెయిన్ చేయలేకపోతే... వెంట్రుకలు తెగిపోవడమే కాకుండా, పొడిగా మారి రాలిపోయే ప్రమాదమూ ఎక్కువే. అలాకాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలంటే...

పసుపుతో... మెరుపు!

మన అమ్మమ్మలు, నానమ్మల కాలంలో ఫేస్ ప్యాక్ అంటే పసుపుతోనే. ఫేస్ క్రీమ్‌లు లేని ఆ రోజుల్లో వాళ్ల ముఖాల్లోని మెరుపు వెనకున్న కారణం ఇదే. కానీ, ఇప్పుడు పసుపు రాయాలంటే ఏ రకమైన మిశ్రమాన్ని వాడాలి? దేనితో రాసుకోవాలి? ఎలా రాసుకోవాలి? ఇలా ఎన్నో ప్రశ్నలు. అందుకే...

బయట పసుపు దొరుకుతున్నప్పటికీ కొన్నింటిలో రసాయనాలు కలిసే అవకాశం ఉంటుంది. అందుకే మార్కెట్‌లో లభించే పసుపు కంటే ఇంట్లో తయారు చేసుకున్నదే మేలు. పసుపు ఒక్కటే ముఖానికి రాయకూడదు. ఇతర పదార్థాలు కలిపి ఆ మిశ్రమాన్ని రాయాలి. ఎందుకంటే దీనిలోని 'కర్క్యుమిన్' అనే పదార్థం వల్ల సున్నితమైన చర్మానికి అలర్జీలు రావచ్చు. అందరి చర్మతత్వం ఒకేలా ఉండదు. కొందరిది పొడిచర్మం అయితే, మరికొందరిది జిడ్డుగా ఉంటుంది. అందుకే చర్మతత్వాన్ని బట్టి పసుపు మిశ్రమాన్ని ఎంపిక చేసుకోవాలి. మీది పొడి చర్మం అయితే పాలు, తేనె కలిపిన మిశ్రమాన్ని రాసుకోవాలి. ఇది చర్మానికి మంచి తేమని అందిస్తుంది. మీ చర్మం జిడ్డుగా ఉంటే శనగపిండి, నిమ్మరసం లేదా పెరుగుతో కలిపి ప్యాక్‌లా వేసుకోవాలి. ఇది అదనపు జిడ్డునూ, మొటిమలను తగ్గిస్తుంది. ఒకవేళ సాధారణ చర్మం అయితే రోజ్ వాటర్ లేదా అలోవెరా జెల్‌తో కలిపి రాసుకోవచ్చు. ఇది చర్మాన్ని ప్రకాశవంతంగా, తాజాగా ఉంచుతుంది. దీనికోసం ముందుగా ముఖాన్ని నీటితో శుభ్రంగా కడుక్కోవాలి. తర్వాత పసుపు మిశ్రమాన్ని నేరుగా ముఖానికి రాయకుండా చేతిపై లేదా చెవి వెనక భాగంలో కొద్దిగా రాసి 15 నిమిషాలు ఉంచండి. దురద లేదా ఎర్రగా అవ్వకపోతేనే ముఖానికి, మెడకు సమానంగా రాసుకోవచ్చు. చేతులతో కాకుండా బ్రష్‌తోగానీ, కాటన్‌తోగానీ సున్నితంగా ముఖానికి అద్దండి. పసుపు మరకలు దుస్తులపై పడితే వదలడం కష్టం. కాబట్టి, పాతవి వేసుకుని ప్యాక్ రాసుకోండి.

పసుపు ప్యాక్‌ను ముఖంపై 10-15 నిమిషాల కంటే ఎక్కువ సమయం ఉంచకండి. ఎందుకంటే ప్యాక్ పూర్తిగా ఎండిపోయేలా ఉంచితే చర్మం పొడిబారిపోతుంది. ప్యాక్ వేసుకున్న వెంటనే ఎండలోకి వెళ్లకూడదు. దీనివల్ల చర్మం త్వరగా నల్లబడే అవకాశం ఉంది. కాబట్టి రాత్రి పడుకునే ముందు రాసుకోవడం ఉత్తమం. పసుపు గుణాలు పనిచేయడానికి సమయం పడుతుంది. అందువల్ల కడిగిన తర్వాత కనీసం 24గంటలు వరకూ ముఖానికి ఎలాంటి సబ్బులు, ఫేస్ వాష్‌లు ఉపయోగించొద్దు. చల్లని లేదా గోరువెచ్చని నీళ్లతో ముఖాన్ని శుభ్రంగా కడగాలి. తర్వాత ముఖాన్ని గట్టిగా రుద్దకుండా.. మెత్తని టవల్‌తో అద్దుకోవాలి. పసుపు రాసుకోవడం వల్ల రక్తప్రసరణ మెరుగవుతుంది, చర్మం లోపలి నుంచి శుభ్రపడి ప్రకాశవంతమైన ఛాయను ఇస్తుంది.

దీనిలోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు మొటిమలకు కారణమయ్యే బ్యాక్టీరియాను నశింపజేస్తాయి. ఇది చర్మంలోని 'టైరోసినేస్' అనే ఎంజైమ్‌ను అదుపు చేసి నల్లటి మచ్చలను, పిగ్మెంటేషన్‌ను తగ్గిస్తుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మకణాలను దెబ్బతినకుండా కాపాడి, చర్మంపై ముడతలు రాకుండా చేస్తాయి.

మానసిక ప్రశాంతతకు... అష్టాంగ ఆసనం

టప్పుడు రెండు పాదాలు, మోకాళ్లు, అరచేతులు, ఛాతీ, గడ్డం నేలను తాకుతాయి. అందుకే దీన్ని ఎనిమిది అంగాల భంగిమ అని కూడా అంటారు.

చేసేవిధానం: మ్యాట్‌పై వజ్రాసనం లేదా సుఖాసనంలో కూర్చొని, దీర్ఘ శ్వాస తీసుకో

వాలి. తర్వాత బోర్లా పడుకోవాలి. ఇప్పుడు నెమ్మదిగా రెండు చేతుల్ని భుజాల కిందకు ఫొటోలో చూపించిన విధంగా తీసుకురావాలి. ఈ స్థితిలో శరీరం మొత్తం సరళరేఖలో ఉండేలా చూసుకోవాలి. ఇప్పుడు రెండు మోకాళ్లూ నేలకు ఆన్చి ఉంచి, నడుము, తుంటి భాగాల్ని సాధ్యమైనంత వరకు పైకి ఎత్తాలి. ఛాతీ, గడ్డాన్నీ మెల్లగా రెండు చేతుల మధ్య నేలకు తాకించాలి. ఈ భంగిమలో పొట్ట భాగం నేలకు తగలకుండా, మోచేతులు బయటికి రాకుండా పక్కటెముకలకు దగ్గరగా ఉండేలా చూసుకోవాలి. ఇప్పుడు సాధారణ శ్వాస తీసుకుంటూ... వదులుతూ.. 10-15 సెకన్లు ఈ భంగిమలో ఉండాలి. తర్వాత కాళ్లను వెనక్కి చాచి మకరాసనంలోకి వచ్చి విశ్రాంతి తీసుకోవాలి. జాగ్రత్త: మోకాళ్లు, తుంటి సర్జరీలు అయినవాళ్లు, గర్భిణులు ఈ ఆసనం వేయకూడదు. ఉపయోగాలు: శరీరానికి ఆక్సిజన్ సరఫరా జరిగి, రక్తప్రసరణ వ్యవస్థ మెరుగుపడుతుంది. భుజాలు, ఛాతీ, నడుము కండరాలకు బలం చేకూరుతుంది. అలాగే బీట్‌రూట్, క్యారెట్ వంటి కాయగూరలు, దానిమ్మ, బొప్పాయి, ద్రాక్ష లాంటి పండ్లను ఆహారంలో భాగం చేసుకోవాలి.

ఒత్తిడి పెరిగితే... అందం తగ్గుతోంది!

స్ట్రెచ్‌మార్క్స్... తగ్గాలంటే!

ప్రసవానంతరం చాలామంది మహిళల్ని ఇబ్బంది పెట్టే సమస్య స్ట్రెచ్‌మార్క్స్. ఒక్కోసారి వీటి వల్ల నచ్చిన దుస్తులు ధరించలేం.. అసౌకర్యంగానూ అనిపిస్తుంటుంది. అయితే ఈ సమస్యకు పరిష్కారంగా వైద్యులు సూచించిన మందులు, క్రీమ్‌లతో పాటు చిన్న చిన్న చిట్కాలు పాటించడం వల్ల కూడా ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. రోజూ మాయిశ్చరైజర్ రాసుకోవడం వల్ల చర్మం సాగే గుణాన్ని కోల్పోకుండా ఉంటుంది. ఇలా చేయడం వల్ల బరువు పెరిగినా లేదా తగ్గినా చారలు ఏర్పడకుండా జాగ్రత్తపడచ్చు. ఒకవేళ స్ట్రెచ్‌మార్క్స్ ఏర్పడ్డా.. ఆ ప్రదేశంలో క్రమం తప్పకుండా మాయిశ్చరైజర్ రాసుకోవడం వల్ల చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు.

కలబందలో ఉండే ఔషధ గుణాలు కొన్ని రకాల చర్మ సంబంధిత సమస్యలకూ చక్కటి పరిష్కారం చూపుతాయి. కలబంద గుజ్జుని స్ట్రెచ్‌మార్క్స్ ఉన్న చోట రాసి మర్దన చేసుకోవాలి. తర్వాత నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల మంచి ఫలితం ఉంటుందట.

ఇంట్లో మనకు అందుబాటులో ఉండే ఆముదం, కొబ్బరి నూనె, ఆలివ్ ఆయిల్.. వీటిలో ఏదో ఒకటి ఎంచుకొని రోజూ పది నిమిషాల పాటు స్ట్రెచ్‌మార్క్స్ ఉన్న చోట మర్దన చేసుకోవాలి. దీనివల్ల కూడా మంచి ఫలితం ఉంటుందని చెబుతున్నారు నిపుణులు.

4 ఖండాల్లో గనుల సమీకరణకు ఎన్ఎండీసీ యత్నం

దక్షిణ అమెరికా, ఆస్ట్రేలియా, ఆఫ్రికా, ఆసియా ఖండాల్లోని పలు ప్రాంతాల్లో కీలక ఖనిజాలతో సహా వివిధ గనుల ఆస్తులను సమీకరించేందుకు ప్రభుత్వ రంగ సంస్థ ఎన్ఎండీసీ ప్రయత్నిస్తోంది. ఇందువల్ల వాహన, పునరుత్పాదక ఇంధనం, ఎలక్ట్రానిక్స్, ఉక్కు, అంతరిక్షం, రక్షణ, రైల్వేలు, మెట్రో రైలు వ్యవస్థల వంటి కీలక పరిశ్రమలకు అవసరమైన ముడి పదార్థాలను అందించొచ్చని సంస్థ భావిస్తోంది. ప్రస్తుతం మన దేశ ఇనుప ఖనిజ డిమాండ్‌లో దాదాపు నాలుగో వంతు అవసరాలను ఎన్ఎండీసీనే తీరుస్తోంది. భవిష్యత్తు ఆదాయంలో కనీసం 20 శాతాన్ని ఇతర ఖనిజాల విక్రయాల ద్వారా సంపాదించాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది.

4 రోజుల నష్టాలకు బ్రేక్.. లాభాల్లో ముగిసిన సూచీలు

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ఓ వైపు అంతర్జాతీయంగా చమురు ధరలు గరిష్ఠ స్థాయిల వద్ద కొనసాగుతున్నప్పటికీ.. ఫార్మా, హెల్త్‌కేర్, మెటల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. దీంతో నాలుగు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. సెన్సెక్స్ ఉదయం 72,990.04 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 73,123.83) నష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటి తర్వాత లాభాల్లోకి వచ్చిన సూచీ.. చివరికి 482.92 పాయింట్ల లాభంతో 73,606.75 వద్ద ముగిసింది. నిఫ్టీ 153.20 పాయింట్ల లాభంతో 22,753.20 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.19గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, ఎటర్నల్, కోటక్ మహీంద్రా, ట్రెంట్, టాటా స్టీల్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, మారుతీ సుజుకీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 115 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4018 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

నగదు చలామణిలో వృద్ధి అయిదేళ్ల గరిష్ఠానికి

దేశీయంగా ఈనెల 15వ తేదీ నాటికి చలామణిలో ఉన్న నగదు విలువ రూ.43.46 లక్షల కోట్లకు చేరిందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తెలిపింది. గతేడాది ఇదే సమయం కంటే ఇది 13.5% ఎక్కువని, ఈ వృద్ధి అయిదేళ్ల గరిష్ఠమని వెల్లడించింది. రిజర్వ్ మనీ కూడా 10.3% వృద్ధితో రూ.53.24 లక్షల కోట్లకు చేరుకుంది. సెప్టెంబరు 30తో ముగిసిన పక్షంలో కూడా చలామణిలో ఉన్న నగదు వృద్ధి 13.3 శాతంగా నమోదైంది.

ఎఫ్‌సీఎన్ఆర్(బీ) డిపాజిట్ల వల్లేనా?

రూపాయి పతనాన్ని ఆపే లక్ష్యంతో జూన్ 8న ప్రవేశపెట్టిన ఫారిన్ కరెన్సీ నాన్-రెసిడెంట్ (బ్యాంక్) /ఎఫ్‌సీఎన్ఆర్(బీ) డిపాజిట్ పథకమూ చలామణిలో ఉన్న కరెన్సీ వృద్ధికి ప్రధాన కారణాల్లో ఒకటిగా భావిస్తున్నారు. ఈ పథకం కింద ఆగస్టు 31 వరకు బ్యాంకులు 133 బిలియన్ డాలర్లు సమీకరించాయి. 2025-26లో బహిరంగ మార్కెట్ కార్యకలాపాల ద్వారా రూ.8.8 లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీలను ఆర్‌బీఐ కొనుగోలు చేసి, వ్యవస్థలో ద్రవ్య లభ్యత పెంచింది. ఈ ఆర్థిక సంవత్సరంలోనూ స్వాప్ సదుపాయాల ద్వారా ద్రవ్య లభ్యత పెంచింది. ప్రస్తుతం అదనపు ద్రవ్య లభ్యతను ఉపసంహరించుకోవడాన్ని ఆర్‌బీఐ ప్రారంభించింది. విదేశీ మారకపు ద్రవ్య మార్కెట్లో ఆర్‌బీఐ జోక్యం కొనసాగడం, పండగల సమయంలో ప్రజలు అధికంగా నగదు వినియోగించడం వల్ల.. బ్యాంకింగ్ వ్యవస్థలో ద్రవ్య లభ్యత మరింత తగ్గొచ్చు. దీనివల్ల రిజర్వ్ మనీ వృద్ధి మందగించే అవకాశం ఉంది.

ఒడుదొడుకులు తట్టుకుంటున్నాం

మన దేశం ఇంధనాన్ని అధికంగా దిగుమతి చేసుకుంటున్నా.. దేశీయ వినియోగం/సేవల రంగం బలంగా ఉండటం వల్ల ప్రపంచ ఆర్థిక పరిణామాల ప్రభావాన్ని తట్టుకోగలుగుతున్నట్లు ఆర్‌బీఐ వివరించింది. రిటెయిల్ ద్రవ్యోల్బణం పెరుగుతూ, వివిధ వస్తువుల ధరలు అధికమవుతున్నందున.. నియంత్రణకు తగిన ద్రవ్య విధాన చర్యలు అవసరమని ఆర్థిక వేత్తలు భావిస్తున్నారు.

తక్కువ ధర వల్లే బియ్యం ఎగుమతులు పుంజుకుంటాయ్

అంతర్జాతీయంగా బియ్యానికి గిరాకీ పెరుగుతుండగా, పోటీ దేశాల కంటే మనదగ్గర ధర తక్కువగా ఉండటంతో.. ఇక్కడి నుంచి బియ్యం ఎగుమతులు మరింత పుంజుకుంటాయని ఇండియన్ రైస్ ఎక్స్‌పోర్టర్స్ ఫెడరేషన్ (ఐఆర్ఈఎఫ్) తెలిపింది. ఈ ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో మన

దేశం నుంచి రూ.54,937.71 కోట్ల విలువైన బియ్యం ఎగుమతి అయ్యాయి. ఏడాది క్రితం ఇదే సమయం కంటే ఈ విలువ 13% ఎక్కువ. థాయిలాండ్, మయన్మార్ వంటి దేశాలతో పోలిస్తే మన బియ్యం ధర కనీసం 10% చౌక. ఎల్‌నినో ముప్పు కారణంగా, ప్రపంచ వ్యాప్తంగా వరి దిగుబడి తగ్గే అవకాశం ఉండటంతో, మన బియ్యానికి అంతర్జాతీయంగా గిరాకీ పెరుగుతోంది. 2025-26 పంట కాలంలో మనదేశం 154 మిలియన్ టన్నుల కంటే ఎక్కువ బియ్యాన్ని ఉత్పత్తి చేసింది. గత ఏడాది 22 మి.టన్నులుగా ఉన్న బియ్యం ఎగుమతులు, ఈఏడాది 24మి.టన్నులకు మించొచ్చని ఐఆర్ఈఎఫ్ వైస్ ప్రెసిడెంట్ దేవ్ గార్గ్ ధీమా వ్యక్తం చేశారు. గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ.1,12,000 కోట్ల విలువైన బాస్మతి, బాస్మతీయేతర బియ్యం ఎగుమతి అయ్యాయి. మన దేశం మొత్తం బాస్మతి బియ్యం ఎగుమతుల్లో 74 శాతానికి పైగా పశ్చిమాసియా దేశాలకే చేరుతున్నాయి. ప్రస్తుత యుద్ధ వాతావరణం వల్ల బియ్యానికి గిరాకీ పెరిగింది. యుద్ధం సుదీర్ఘకాలం కొనసాగితే, కొనుగోలుదార్లు మరీ ఎక్కువ ధరలు చెల్లించలేకపోవచ్చు.

5 ఐపీఓలు.. రూ.2,600 కోట్ల సమీకరణ

ఈఏఏఏ ఇండియా ఆల్టర్నేటివ్స్, ఎస్ఎఫ్‌సీ ఎన్విరాన్‌మెంటల్ టెక్నాలజీస్, ఎంకే సన్స్ ఫైన్ జువెల్స్, బీఎల్ఎస్ పాలిమర్స్, బాంబే కోటెడ్ అండ్ స్పెషల్ స్టీల్స్ కంపెనీలు ఈ వారం ఐపీఓకు రాబోతున్నాయి. ఇవన్నీ కలిపి ప్రాథమిక మార్కెట్ నుంచి రూ.2,600 కోట్లు సమీకరించనున్నాయి.

గుజరాత్ విక్టరీ ఫోర్జింగ్, మైల్‌స్టోన్ గేర్స్, అవాడా ఎలక్ట్రో, స్వరా బేబీ ప్రోడక్ట్స్, ఇంటిగ్రిస్ మెడ్‌టెక్, ఏజీఎస్ హెల్త్ తదితర కంపెనీలు కూడా త్వరలో ఐపీఓలకు రాబోతున్నాయి. వీటి ధరల శ్రేణి నవంబరు 5 లోపు ప్రకటించే అవకాశం ఉంది. నవంబరు 6 నుంచి 15 వరకు గుజరాత్‌లో 'లాభ్ పంచమ్' సెలవుల కారణంగా, కంపెనీలు ముందుగా ఐపీఓ ప్రణాళికలను ప్రకటిస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ రంగ సంస్థలైన ఇండియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ కంపెనీ (ఐఐఎఫ్‌సీఎల్), మహానది కోల్‌ఫీల్డ్స్, సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ (ఎస్ఈసీఎల్) లను స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదు చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.

హ్యుందాయ్ నుంచి మిడ్‌సైజ్ ఎస్‌యూవీ..

హ్యుందాయ్ మోటార్ ఇండియా మిడ్‌సైజ్ ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో బేయాన్‌ను లాంచ్ చేసింది. దీని ధరను రూ.9.99 లక్షలుగా (ఎక్స్ షోరూమ్) కంపెనీ నిర్ణయించింది. హ్యుందాయ్ వెబ్‌సైట్ లేదా ఆథరైజ్డ్ డీలర్‌షిప్స్ వద్ద రూ.11 వేలు చెల్లించి దీనిని బుక్ చేసుకోవచ్చు. మిడ్‌సైజ్ ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో మారుతీ సుజుకీ విక్టోరిస్‌తో ఇది పోటీ పడనుంది.

హ్యుందాయ్ బేయాన్ 4,245 ఎంఎం పొడవు, 1810 ఎంఎం వెడల్పు, 2600 ఎంఎం వీల్‌బేస్‌తో వస్తోంది. 205 ఎంఎం గ్రౌండ్ క్లియరెన్స్ ఇచ్చారు. స్ప్లిట్ హెడ్‌ల్యాంప్, స్లిమ్ ఎల్ఈడీ డీఆర్ఎల్స్ ఉన్నాయి. పెటల్ స్టైల్ అల్లాయ్ వీల్స్ ఇచ్చారు. 505 లీటర్ల బూట్ స్పేస్ కల్పించారు.

ఇంటీరియర్ విషయానికొస్తే.. 12.3 అంగుళాలు కలిగిన రెండు డ్యాష్‌బోర్డులు ఇచ్చారు. ఒకటి ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, మరొకటి ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ కోసం కేటాయించారు. దేశంలోనే తొలిసారి జనరేటివ్ ఏఐ వాయిస్ అసిస్టెంట్ సదుపాయాన్ని ఇందులో అందిస్తున్నారు. 70 రకాల కనెక్టెడ్ ఫీచర్లు కలిగిన హ్యుందాయ్ బ్లూలింక్ సదుపాయం ఉంది. ఇందులో 1.5 లీటర్ ఫోర్ సిలిండర్ నేచురల్ యాస్పిరేటెడ్ ఎంపీఐ

పెట్రోల్ ఇంజిన్ ఇచ్చారు. ఇది 115 బీహెచ్‌పీ పవర్‌ను, 144 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. సిక్స్ స్పీడ్ మాన్యువల్ గేర్ బాక్స్, హ్యుందాయ్ ఇంటిలిజెంట్ వేరియబుల్ ట్రాన్స్‌మిషన్ (iVT), CVT ఆప్షన్లతో లభిస్తుంది. సీవీటీ వేరియంట్ లీటర్‌కు 18.6 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుందని తెలిపింది.

ఇందులో ఎకో, నార్మల్, స్పోర్ట్ డ్రైవ్ మోడ్స్ ఉన్నాయి. ఆరు ఎయిర్‌బ్యాగులు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, హ్యుందాయ్ స్మార్ట్‌సెన్స్ లెవల్ 2 ప్రో ADAS ఫీచర్లు ఉన్నాయి. ఫార్వర్డ్ కొలిజన్ వార్నింగ్, బ్లైండ్ స్పాట్ కొలిజన్ వార్నింగ్, లేన్ కీపింగ్ అసిస్ట్, లేన్ డిపాచుర్ వార్నింగ్, డ్రైవింగ్ అటెన్షన్ వార్నింగ్ వంటి సదుపాయాలు ఉన్నాయి.

సింధు మళ్లీ..

ఆన్ సి యాంగ్.. ఈ కొరియా అమ్మాయితో ఆడిన గత పది మ్యాచ్‌ల్లో భారత బ్యాడ్మింటన్ స్టార్ పి.వి.సింధు గెలవలేదు. అదే ఫలితం పునరావృతమైంది. మరోసారి ఆన్ సి యాంగ్ చేతిలో సింధు ఓడిపోయింది. ఈసారి ఆమె తలొంచింది ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్లో! ఆదివారం జరిగిన మహిళల సింగిల్స్ తుది పోరులో సింధు 21-16, 11-21, 12-21తో ఒలింపిక్ ఛాంపియన్ ఆన్ సె యాంగ్ చేతిలో ఓడింది. తొలి గేమ్ గెలిచి జోరు మీద కనిపించిన సింధు.. అక్కడ నుంచి తడబడింది. తప్పిదాలు చేసి ప్రత్యర్థికి అవకాశం ఇచ్చింది. దీంతో రెండో గేమ్‌లో యాంగ్ 3-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. సింధు కాస్త పుంజుకున్నా.. కొరియా అమ్మాయి మాత్రం పట్టువదల్లేదు. బలమైన క్రాస్‌కోర్టు షాట్లు, మెరుపు స్మాష్‌లతో పాయింట్లు రాబట్టిన ఆమె, 13-7తో ఆధిక్యంలోకి వెళ్లింది. అదే జోరుతో గేమ్‌గెలుచుకుని మ్యాచ్‌లో నిలిచింది. నిర్ణయాత్మక మూడో గేమ్ ఆరంభంలో సింధు-యాంగ్ నువ్వానేనా అన్నట్లు ఆడారు.

ఇక మాకు చావోరేవో..

భారత్ మమ్మల్ని ఒత్తిడికి గురి చేసింది: బ్రాస్‌వెల్

సొంత గడ్డపై వరుసగా రెండు టీ20ల్లో న్యూజిలాండ్ ఓడిపోయింది. భారత్‌తో ఐదు టీ20ల సిరీస్ రేసులో నిలవాలంటే మంగళవారం జరగబోయే మూడో మ్యాచ్‌లో కివీస్ కచ్చితంగా నెగ్గాలి. మూడో టీ20కి వెల్లింగ్టన్ వేదిక కానుంది. ఇప్పటికే స్టార్ పేసర్లు మాట్ హెన్రీ, ఫెర్గూసన్ గాయం కారణంగా కీలక సమయంలో దూరం కావడం ఆ జట్టుకు పెద్ద దెబ్బే. ఈ క్రమంలో కివీస్ స్పిన్ ఆల్‌రౌండర్ మైకెల్ బ్రాస్‌వెల్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడాడు. గత మ్యాచుల్లో టీమ్‌ఇండియా తమను ఒత్తిడిలోకి నెట్టిందని అంగీకరించాడు. అయితే, ఆ ఓటముల్లోనూ సానుకూల అంశాలను నేర్చుకున్నట్లు వెల్లడించాడు. 'ఈ సిరీస్ చాలా ఉత్సాహంగా సాగుతోంది. గత రెండు మ్యాచుల్లో పొరపాట్లు చేశాం. ఇప్పటి వరకు జరిగిన టీ20ల్లోనూ చివరి వరకూ పోరాడాం. ఓటముల నుంచి పాఠాలు నేర్చుకుని బరిలోకి దిగుతాం. వెల్లింగ్టన్‌లో విజయం సాధించి మళ్లీ సిరీస్ రేసులోకి వస్తాం. అంతర్జాతీయ క్రికెట్‌లో టీమ్‌ఇండియా టాప్. ఇలాంటి జట్టును ఓడించాలంటే అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించాలి. గత కొన్నేళ్లుగా మేం ఇలానే ఆడుతున్నాం. కానీ, ఈ రెండు మ్యాచుల్లో పూర్తి స్థాయిలో ప్రదర్శన చేయలేకపోయాం. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో ఇంకాస్త మెరుగ్గా రాణించాలి. ఈ సిరీస్‌లో మమ్మల్ని టీమ్‌ఇండియా ఒత్తిడికి గురిచేసిందనేది అంగీకరించాలి. డెత్ ఓవర్లలో మా బ్యాటింగ్ లైనప్‌ను వారి బౌలర్లు బాగా అడ్డుకొన్నారు. అదే సమయంలో ఆ జట్టు బ్యాటర్లు బాగా ఆడారు. నా స్పెల్ చివరి బంతిని ఓసారి గమనిస్తే.. భారీ సిక్స్‌ను భారత బ్యాటర్ కొట్టాడు. ఒకవేళ అతడి మిస్‌టైమ్ అయితే నాకు వికెట్ లభించేది. కానీ, అలా జరగలేదు. టీ20 క్రికెట్‌లో ఇలాంటి చిన్నవే పెద్ద ప్రభావం చూపిస్తాయి. ఇక రాబోయే చావోరేవో మ్యాచుల్లో సత్తా చాటుతాం'' అని బ్రాస్‌వెల్ అన్నాడు.

కివీస్ Aతో మ్యాచ్.. వివాదాస్పదమైన ఔట్.. పడిక్కల్ ద్విశతకం మిస్!

ఇది కదా అసలైన పోరాటం.. ఇన్నింగ్స్ తేడాతో ఓటమి తప్పదేమో అన్న పరిస్థితి నుంచి ప్రత్యర్థికి మంచి లక్ష్యం నిర్దేశించే స్థాయికి భారత్ A జట్టు చేరుకుంది. ప్రధాన బ్యాటర్లు విఫలమైనా సరే.. మేమున్నామంటూ ముందుకొచ్చారు యువ ఆటగాళ్లు. మరీ ముఖ్యంగా దేవదత్ పడిక్కల్ అద్భుతమైన ఆటతో అబ్బురపరిచాడు. అయితే, 199 పరుగుల వద్ద ఉన్నప్పుడు అంపైర్ వివాదాస్పదమైన నిర్ణయంతో పడిక్కల్ పెవిలియన్‌కు చేరి డబుల్ సెంచరీని మిస్ చేసుకున్నాడు. న్యూజిలాండ్ ఏ జట్టుతో జరుగుతోన్న అనధికారిక తొలి టెస్టు మ్యాచ్‌లో భారత్ పటిష్ఠ స్థితిలో నిలిచింది. మూడో రోజు ఆట ముగిసేసమయానికి టీమ్‌ఇండియా 8 వికెట్ల నష్టానికి 488 పరుగులు చేసింది.

క్రీజ్‌లో వాషింగ్టన్ సుందర్ (51★)తోపాటు ఆకాశ్ దీప్ ఉన్నాడు. ప్రస్తుతం 284 పరుగుల ఆధిక్యంలో భారత్ ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో కివీస్ 317 పరుగులకు ఆలౌట్ కాగా.. టీమ్‌ఇండియా 113 పరుగులకే కుప్పకూలింది. కేవలం పది పరుగులకే ఓపెనర్లను కోల్పోయిన జట్టును దేవదత్ పడిక్కల్ (199: 248 బంతుల్లో 24 ఫోర్లు, 3 సిక్స్‌లు), సాయి సుదర్శన్ (91: 184 బంతుల్లో 12 ఫోర్లు) ఆదుకున్నారు. ఓవర్‌నైట్ 106/2 స్కోరుతో మూడో రోజు ఆట ప్రారంభించిన భారత్‌కు గొప్ప పునాది వేశారు. మూడో వికెట్‌కు ఏకంగా 215 పరుగులను జోడించారు. అయితే, కాస్తలో సెంచరీని చేజార్చుకున్న సాయి సుదర్శన్‌తోపాటు కెప్టెన్ ధ్రువ్ జురెల్ (1) పెవిలియన్‌కు చేరడంతో మళ్లీ కష్టాల్లోకి వెళ్లింది జట్టు. కానీ, యశ్ రాథోడ్ (66)తో కలిసి దేవదత్ ఇన్నింగ్స్‌ను నడిపించాడు. వీరిద్దరూ 142 పరుగులు జోడించారు. అయితే, కేవలం ఒక్క పరుగు తేడాతో పడిక్కల్ డబుల్ సెంచరీని మిస్ చేసుకున్నాడు. లెగ్‌సైడ్ పడిన బంతిని ఆడేందుకు పడిక్కల్ ప్రయత్నించాడు. కానీ, అది మిస్ అయింది. అంపైర్ మాత్రం ఎడ్జ్ తీసుకుందని భావించి ఔట్ ఇచ్చేశాడు. దీంతో పడిక్కల్ తీవ్ర అసహనంతో మైదానం వీడాడు. ఇప్పుడీ వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. కనీసం సరైన నిర్ణయం కూడా తీసుకోలేరా? అని విమర్శలు వస్తున్నాయి. దేవదత్ పడిక్కల్‌తోపాటు యశ్ కూడా వెంటనే ఔటయ్యాడు. కానీ, అన్షుల్ కాంబోజ్ (23), అకిబ్ నబీ (38)తో కలిసి వాషింగ్టన్ సుందర్ ఇన్నింగ్స్‌ను నడిపించాడు. దీంతో టీమ్‌ఇండియా 500 పరుగులకు చేరువగా వచ్చింది. ఈ క్రమంలో సుందర్ తన హాఫ్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు.

మరో మ్యాచ్‌కూ ఇషాన్ దూరం..

భారత ఆటగాడు ఇషాన్ కిషన్ గాయం నుంచి కోలుకున్నా.. మ్యాచ్ ఆడేంత ఫిట్‌నెస్ సాధించలేదు. దీంతో న్యూజిలాండ్‌తో మూడో టీ20లోనూ అతడు ఆడటం లేదని భారత బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ వెల్లడించాడు. ఇదే విషయాన్ని బీసీసీఐ కూడా తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసింది. దీంతో వైభవ్ సూర్యవంశీకి మరో అవకాశం వచ్చినట్లైంది. ఇప్పటికే ఐదు టీ20ల (IND vs NZ) సిరీస్‌లో టీమ్‌ఇండియా 2-0 ఆధిక్యంలో ఉన్న సంగతి తెలిసిందే. వెల్లింగ్టన్ వేదికగా మంగళవారం జరిగే మూడో మ్యాచ్‌లోనూ గెలిచి సిరీస్‌ను సొంతం చేసుకోవాలని టీమ్‌ఇండియా భావిస్తోంది. ఈ క్రమంలో మోర్నీ మోర్కెల్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడాడు. ''ఇషాన్ కిషన్ ఇంకా పూర్తిస్థాయిలో మ్యాచ్ ఫిట్‌నెస్ సాధించలేదు. మూడో టీ20 కోసం బరిలోకి దిగడం లేదు. బీసీసీఐ వైద్య బృందం నిరంతరం అతడి పరిస్థితిని పర్యవేక్షిస్తోంది. భువనేశ్వర్ కుమార్ పునరాగమనం తర్వాత ప్రదర్శనపై బయట చర్చ జరుగుతోంది. అతడిపై భారీగా అంచనాలు ఉంటాయి. అతడి రీ ఎంట్రీ దాదాపు నాలుగేళ్ల తర్వాత జరిగింది. గత రెండు ఐపీఎల్ సీజన్లలో అద్భుతమైన ఆటతీరు ప్రదర్శించాడు. కానీ, అంతర్జాతీయంగా పరిస్థితులు కాస్త భిన్నం. కచ్చితంగా అతడి నైపుణ్యం, అనుభవం జట్టుకు ఉపయోగపడుతుంది. కుదురుకోవడానికి కాస్త సమయం ఇవ్వాలి. రెండో టీ20లో మయాంక్ బదులు ప్రిన్స్‌ను తీసుకోవడం వెనుక వ్యూహం ఉంది. డెత్ ఓవర్లలో ప్రిన్స్ మెరుగ్గా బౌలింగ్ చేస్తాడు. ఎక్కువగా యార్కర్లను సంధిస్తాడు.

రోహిత్ శర్మ వరౌట్లు చేయడన్నది కేవలం భ్రమే: సోహమ్ దేశాయ్

టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ 39 ఏళ్ల వయసులోనూ మైదానంలో చురుగ్గా ఉంటున్నాడు. గతంతో పోలిస్తే స్లిమ్‌గానూ మారాడు. అంతకుముందు పెద్దగా వర్కౌట్లు చేసేవాడు కాదని.. ఇప్పుడే వాటిపై దృష్టిపెట్టినట్లు కొందరు వ్యాఖ్యలు చేశారు. కానీ, అదంతా అవాస్తవమని భారత మాజీ కండీషనింగ్ అండ్ స్ట్రెంగ్త్ కోచ్ సోహమ్ దేశాయ్ స్పష్టం చేశారు. 2017లో తుంటి గాయంతో బాధపడిన రోహిత్.. అప్పట్నుంచి వారానికి రెండుసార్లైనా స్ట్రెంగ్త్ ట్రైనింగ్‌లు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం కేవలం వన్డేల్లోనే కొనసాగుతున్న రోహిత్.. వచ్చే ఏడాది 50 ఓవర్ల క్రికెట్ వరల్డ్ కప్‌లో ఆడాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు.

''చాలా మంది రోహిత్‌ను .. లావుగా ఉంటాడు.. ఫిట్‌నెస్ కోసం ఏమీ చేయడని అంటుంటారు. కానీ, వారు అర్థం చేసుకోవాల్సిన విషయం ఒకటుంది. కెరీర్‌నే ప్రమాదంలోకి నెట్టేలా 2017లో రోహిత్ గాయపడ్డాడు.

ఎన్టీఆర్ 'డ్రాగన్' పై లేటెస్ట్ అప్ డేట్

వుదయం సినిమా: యాక్షన్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ – ఎన్టీఆర్ కలయికలో రాబోతున్న సినిమా డ్రాగన్. ఈ భారీ పాన్ ఇండియా చిత్రం షూటింగ్ మళ్లీ ఊపందుకుంది. ప్రస్తుతం హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో కీలక సన్నివేశాల చిత్రీకరణ కొనసాగుతుంది. లాస్ట్ షెడ్యూల్ లో అనిల్ కపూర్‌తో పాటు ఇతర నటీనటులపై కొన్ని ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరించారు. ప్రస్తుతం ఎన్టీఆర్‌పై మరికొన్ని కీలకమైన సన్నివేశాలు, భారీ యాక్షన్ ఎపిసోడ్స్ ను చిత్రీకరిస్తున్నారు. మిగిలిన షూటింగ్ పార్ట్ మొత్తం డిసెంబర్ సెకండ్ వీక్ లోపు ఫినిష్ చేయాలని చిత్రబృందం లక్ష్యంగా పెట్టుకుంది.అన్నట్టు భారీ స్థాయిలో వీఎఫ్ఎక్స్, సౌండ్ డిజైన్, ఇతర పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా ఆల్ రెడీ మొదలు అయ్యాయట. మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి ఈ సినిమాని నిర్మిస్తున్నాయి. ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. మొత్తానికి ఈ సినిమా పై భారీ అంచనాలు ఉన్నాయి. అన్నట్టు ప్రశాంత్ నీల్ సినిమా అనగానే ఫుల్ బ్లాక్ అండ్ గ్రే షేడ్ ఫ్రేమ్ మాత్రమే ఎక్కువ కనిపిస్తోంది. కానీ, ఎన్టీఆర్ తో తీస్తున్న ఈ సినిమా ఫ్లాష్ బ్యాక్ మొత్తం ఫుల్ కలర్ ఫుల్ గా ఉంటుందట.

'ధర్మన్'లో లేడీ సూపర్‌స్టార్ నయనతార

వుదయం సినిమా: సూపర్‌స్టార్ రజనీకాంత్ 'ధర్మన్' సినిమా నుంచి మేకర్స్ మరో ఆసక్తికరమైన అప్‌డేట్ ఇచ్చారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో లేడీ సూపర్‌స్టార్ నయనతార చేరినట్లు ప్రకటిస్తూ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. రజనీకాంత్, నయనతార మరోసారి జతకట్టడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ సమర్పణలో రూపొందుతున్న ఈ పాన్ ఇండియా ఎంటర్‌టైనర్‌ను కమల్ హాసన్, ఆర్. మహేంద్రన్ నిర్మిస్తుండగా, అశ్వత్ మారిముత్తు దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్‌తో సినిమా అందరి దృష్టిని ఆకర్షించింది. ఇందులో రజనీకాంత్ ఓ మిస్టీరియస్ డాక్టర్‌గా, చేతిలో రక్తపు మరకలున్న స్కాల్ పెల్‌తో 'ది డెడ్లీ డాక్టర్' అనే విభిన్నమైన అవతార్‌లో కనిపించారు. తాజాగా విడుదల చేసిన పోస్టర్‌లో రజనీకాంత్, నయనతార భారీ కిటికీ ముందు ఎదురెదురుగా నిలబడి కనిపించారు. కిటికీ నుంచి ప్రసరిస్తున్న బంగారు కాంతి మధ్యలో వారి సిల్హౌట్స్ ఆకట్టుకుంటున్నాయి. ఈ పోస్టర్‌లోని విజువల్స్‌తో పాటు, సినిమాలో వారి పాత్రలు ఎలా ఉండబోతున్నాయనే ఆసక్తి కూడా పెరిగింది. రజనీకాంత్, నయనతార కలిసి నటించడం ఇది ఐదోసారి. గతంలో వీరిద్దరూ 'చంద్రముఖి', 'కథానాయకుడు', 'దర్బార్', 'పెద్దన్న' సినిమా ల్లో కలిసి నటించారు. ఇప్పుడు 'ధర్మన్'తో మరోసారి ప్రేక్షకుల ముందుకు రానుండటంతో ఈ క్రేజీ పెయిర్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది.ఈ చిత్రానికి రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, నికేత్ బొమ్మి సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రదీప్ ఈ. రాఘవ్ ఎడిటింగ్. ప్రముఖ స్టంట్ కొరియోగ్రాఫర్లు అన్బరివ్ ఈ సినిమా యాక్షన్ సీక్వెన్స్‌లను రూపొందిస్తున్నారు.రజనీకాంత్‌ను మిస్టీరియస్ డాక్టర్‌గా పరిచయం చేసిన ఫస్ట్ లుక్, ఇప్పుడు నయనతార ఎంట్రీతో 'ధర్మన్'పై ఆసక్తి మరింత పెరిగింది. విభిన్నమైన కథాంశం, టాప్ స్టార్స్, సాంకేతిక నిపుణుల కలయికతో ఈ సినిమా ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచుతోంది.

'డార్క్ చాక్లెట్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్

వుదయం సినిమా: రానా దగ్గుబాటి, స్పిరిట్ మీడియా, వాల్లెయిర్ ప్రొడక్షన్స్‌తో కలిసి 'డార్క్ చాక్లెట్' చిత్రాన్ని ను సగర్వంగా అందిస్తున్నారు. విశ్వదేవ్ రాచకొండ, బిందు మాధవి లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. శశాంక్ శ్రీవాస్తవయ దర్శకత్వం వహించిన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కు ఇప్పటికే మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా నవంబర్ 13న విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ లాంచ్ చేశారు.హీరో విశ్వదేవ్ రాచకొండ మాట్లాడుతూ.."అందరికీ నమస్కారం. ప్రతి మనిషిలో ఒక డ్యూయాలిటీ ఉంటుంది. అది ఈ సినిమా చూసినప్పుడు మిర్రర్ రిఫ్లెక్షన్స్‌లా మీకు కనిపిస్తుంది. ఇది నెవర్ బిఫోర్, ఎవర్ ఆఫ్టర్‌లాంటి సినిమా. ఇలాంటి సినిమా ఇంతకుముందు ఎప్పుడూ రాలేదు. ఏ భాషలో వచ్చిన సినిమాతోనూ దీనిని కంపేర్ చేయలేరు. ఇది ఒక తెలుగు సినిమా అని గర్వంగా చెప్తున్నాను. డైరెక్టర్ శశాంక్ ఈ సినిమాను చాలా విభిన్నంగా తీశాడు. ఇందులో చాలా లేయర్స్ ఉంటాయి. వండర్‌ఫుల్ ఎక్స్‌పీరియెన్స్, ఎక్స్‌పెరిమెంట్ ఉంది. మేము ఈ సినిమా స్క్రిప్ట్‌ను అప్‌లోడ్ చేసినా, మీరు స్క్రిప్ట్ చదువుకుని థియేటర్‌కు వచ్చినా ఎలాంటి మార్పు ఉండదు. కచ్చితంగా ఒక కొత్త, డిఫరెంట్ ఎక్స్‌పీరియెన్స్ ఇస్తుంది. ఈ సినిమా చూసిన తర్వాత తప్పకుండా దాని గురించి మాట్లాడుకునేలా ఉంటుంది. '35', 'పరేషాన్', 'డబుల్ ఇంజన్' సినిమాలన్నీ నిజాయితీగా చేసినవే. డార్క్ చాక్లెట్ సినిమా చాలా ఎంగేజింగ్‌గా ఉంటుంది. ఇప్పటికే కొన్ని స్క్రీనింగ్స్ వేశాం. ఐదుసార్లు చూసిన వాళ్లు కూడా ఉన్నారు. వాళ్లు ఎందుకు ఇన్నిసార్లు చూస్తున్నారు అనేది మీకు సినిమా చూసిన తర్వాత అర్థమవుతుంది. ఈ సినిమా మ్యూజిక్ కూడా చాలా కొత్తగా ఉంటుంది. ఈ సినిమా తరతరాల పాటు గుర్తుండిపోయి, ఒక బెంచ్‌మార్క్‌లా నిలబడిపోతుందనే నమ్మకం ఉంది.

'రోమియో జూలియట్' సాంగ్ లాంచ్

వుదయం సినిమా: హర్షిత్, విశాఖ ధిమాన్ జంటగా నటిస్తున్న 'రోమియో జూలియట్' సినిమా థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. భార్గవ్ మాచర్ల రచన, దర్శ కత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ సమర్పిస్తుండగా, నవరస ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌పై సుందీప్ ఎన్, వెంకటేశ్వరరావు చల్లగుళ్ల నిర్మిస్తున్నారు. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ మంచి అంచనాలు క్రియేట్ చేసింది. 'రోమియో జూలియట్' నవంబర్ 13న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ సారీ బేబీ సాంగ్ లాంచ్ చేశారు.సాంగ్ లాంచ్ ఈవెంట్ లో హీరో హర్షిత్ మాట్లాడుతూ.. "దివాన సినిమాకి అందరూ సపోర్ట్ చేశారు. 'రోమియో జూలియట్'కు మీ సపోర్ట్ కావాలని కోరుతున్నాను. మా సినిమా గ్లింప్స్ మంచి రెస్పాన్స్ వచ్చింది.

వుదయం సినిమా

బాలయ్య'కి జోడీగా మళ్లీ ఆ హీరోయినే?

వుదయం సినిమా: కొరటాల శివ దర్శకత్వంలో బాలయ్య బాబు హీరోగా ఓ సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఇక ఈ సినిమాలో నటించే హీరోయిన్ గురించి ఇప్పటికే చాలా రూమర్స్ వచ్చాయి. ఐతే, తాజాగా వినిపిస్తున్న అప్ డేట్ ప్రకారం.. సంయుక్త మీనన్ ను హీరోయిన్ గా ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. ఆమె గతంలో 'అఖండ 2'లో కూడా బాలయ్యతో కలిసి నటించిన సంగతి తెలిసిందే. అన్నట్టు ఈ ప్రాజెక్టుకు సంబంధించి బాలయ్య సరికొత్త మేకోవర్‌లో కనిపించబోతున్నాడు.ఇక ఈ సినిమా ఫస్ట్ షెడ్యూల్ వచ్చే నెల మొదటి వారం నుంచి స్టార్ట్ చేయనున్నారు. ముందుగా తీయనున్న యాక్షన్ సీన్స్ కోసం ఓ భారీ సెట్ వేస్తున్నారట. కాగా ఈ సినిమా మొదటి షెడ్యూల్ లో బాలయ్య లేని సన్నివేశాలను తీయబోతున్నారని తెలుస్తోంది. అన్నట్టు ఈ సినిమాలో ఫ్యామిలీ ఎమోషన్స్ ప్రధానంగా ఉంటాయని తెలుస్తోంది. స్టోరీ కూడా ప్రత్యేకంగా ఉంటుందట. దేవర తర్వాత కొరటాల శివ చేస్తున్న సినిమా కావడంతో.. కథ పై కొరటాల బాగా కసరత్తులు చేశారట. కాగా సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

'ఆదర్శ కుటుంబం – హౌస్ నెం. 47' త్రివిక్రమ్ సినిమాలకు భిన్నంగా ఉంటుంది..

వుదయం సినిమా: 20 ఏళ్ల తర్వాత వెంకటేష్, త్రివిక్రమ్ కలయికలో వస్తున్న సినిమా కావడంతో 'ఆదర్శ కుటుంబం' పై భారీ అంచనాలు ఉన్నాయి. ఇటీవల విడుదలైన ట్రైలర్ ఆ అంచనాలను రెట్టింపు చేసింది. విడుదల తేదీ దగ్గర పడటంతో ప్రచార కార్యక్రమాలు ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన కథానాయిక శ్రీనిధి శెట్టి, సినిమాకు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

ఈ సినిమాకు ఓకే చెప్పడానికి మిమ్మల్ని ఎక్సైట్ చేసిన అంశం ఏమిటి?

త్రివిక్రమ్ గారి దర్శకత్వంలో సినిమా చేయాలనే కోరిక నాకు ముందు నుంచి ఉంది. అలాంటిది ఆయన నుంచి పిలుపు రావడం సంతోషంగా అనిపించింది. పైగా ఇది త్రివిక్రమ్ గారికి, వెంకటేష్ గారికి కూడా కొత్త జానర్.

మీ పాత్ర ఎలా ఉంటుంది? కామెడీ చేయడం ఎలా అనిపించింది?

త్రివిక్రమ్ గారు చెప్పినట్లు ఇది క్రైమ్ కామెడీ మూవీ. డార్క్ కామెడీ ఉంటుంది. నేను మొదటిసారి కామెడీ పాత్ర చేశాను. నేను చిట్ ఫండ్ లో డబ్బులు పోగొడతాను. మొత్తం అప్పులు చేసేస్తాను. ఇప్పటిదాకా ఈ తరహా పాత్రలు చేయకపోవడంతో ఎలా చేస్తాననే సందేహం మొదట కాస్త కలిగినా.. అవుట్ పుట్ చూసుకున్న తర్వాత ఎంతో సంతృప్తి కలిగింది.

త్రివిక్రమ్ డైలాగులు అద్భుతంగా ఉంటాయి. ఆయన డైలాగులు మీరు చెప్పడం ఎలా అనిపించింది?

– త్రివిక్రమ్ గారి డైలాగుల్లో ఎంతో భావం ఉంటుంది. అందుకే ప్రతి డైలాగ్ నేను చెప్పేముందు దాని అర్థం తెలుసుకునే ప్రయత్నం చేశాను. సినిమాలో ఎన్నో అద్భుతమైన డైలాగులు ఉన్నాయి. రైటింగ్ లో ఆయన మ్యాజిక్ కనిపిస్తుంది. ట్రైలర్ లోని "చచ్చే సైన్యం లేకుండా గెలిచే యుద్ధం ఏది సార్?" అనే డైలాగ్ అయితే నాకు మాత్రమే కాదు, అందరికీ ఎంతగానో నచ్చింది.

సినిమా విడుదల ఆలస్యం కావడంపై ఏమైనా నిరాశ చెందారా?

ఒక సినిమాపై ఏడాదిన్నర కష్టపడి, అవుట్ పుట్ ను ఇంకా మెరుగుపరిచే అవకాశం ఉన్నప్పుడు, కంగారుపడి విడుదల చేసే కంటే కాస్త ఆలస్యంగా రావడంలో తప్పులేదు. ఇదే విషయాన్ని నిర్మాత నాగవంశీ గారు కూడా చెప్పారు.

మీరు తక్కువ సినిమాలు చేయడానికి కారణం.?

కంటెంట్ పరంగా నాకు నచ్చిన సినిమాలు చేసుకుంటూ వస్తున్నాను. 'ఆదర్శ కుటుంబం' కూడా నా మనసుకి నచ్చి ఎంపిక చేసుకున్న సినిమానే. అయితే నేను చేస్తున్న పెద్ద సినిమాలు ఏడాది రెండేళ్లు సమయం తీసుకుంటున్నాయి. అందుకే తక్కువ సినిమాలు చేస్తున్నాను అనిపిస్తుంది. 'ఆదర్శ కుటుంబం' కూడా 2025 జూలైలో జాయిన్ అయ్యాను. సంవత్సరం దాటిపోయింది.

కథానాయిక శ్రీనిధి శెట్టి

418' కు ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వస్తోంది..

వుదయం సినిమా: పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ లేటెస్ట్ సూపర్ హిట్ '418'. దర్శకుడు ప్రశాంత్ నీల్ సమర్పణలో ఇంటెన్స్ హారర్ థ్రిల్లర్ రూపొందిన ఈ సినిమాతో కీర్తన్ నాదగౌడ దర్శకుడిగా పరిచయం అయ్యారు. నవీన్ యెర్నేని, యలమంచిలి రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మించారు. చైత్ర ఆచార్, సూర్య రాజ్, చరణ్ లక్కరాజు, ప్రీతి పగడాల, శశాంక్ పాటిల్ కీలక పాత్రల్లో నటించారు అక్టోబర్ 23న విడుదలైన ఈ సినిమా అద్భుతమైన రెస్పాన్స్ తో సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్‌లో మైత్రీ నిర్మాత నవీన్ యెర్నేని మాట్లాడుతూ.."అందరికీ నమస్కారం. '418' సినిమాకు చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. నిన్నటి కంటే ఈరోజు చాలా బాగుంది. మేము చేసిన ఫస్ట్ హారర్ సినిమా ఇది. మా బ్యానర్‌కు ఇంత మంచి సినిమా చేసి పెట్టిన డైరెక్టర్ కీర్తన్‌కు థాంక్యూ. చాలా యంగ్ టీమ్‌తో చేసిన సినిమా ఇది. ఒక యంగ్ టీమ్‌తో పనిచేసి హిట్ వస్తే ఆ ఆనందం వేరుగా ఉంటుంది. కొత్త ప్రతిభను ప్రోత్సహించడానికి ఈ సినిమా మాకు మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చింది. అందరూ ఈ సినిమాను థియేటర్స్ లో చూడాలని కోరుకుంటున్నాను."నిర్మాత రవిశంకర్ మాట్లాడుతూ.."కీర్తన్ ఎక్స్‌ట్రార్డినరీ స్టోరీ రాసి, సినిమాను అద్భుతంగా చేశాడు. సౌండ్ డిజైన్, మ్యూజిక్ కూడా చాలా అద్భుతంగా ఉన్నాయి. ఈ సినిమా బాగుందని అందరూ అంటున్నారు. అదే సమయంలో సౌండ్ డిజైన్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తున్నారు. టెక్నికల్‌గా సినిమా అద్భుతం. ప్రకీర్తన్ యంగ్ టీమ్‌ను సెలెక్ట్ చేసుకుని సినిమాను చాలా పెద్ద సక్సెస్ చేశాడు. ప్రీమియర్స్ అన్నీ ఫాస్ట్‌గా ఫుల్ అయ్యాయి.

Printed, Published & Owned by Sirikonda Maria, Ashish Publications H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-3-95,Padmashali Street, Karimnagar-505001 Telangana. Editor : Sirikonda Augustin, RNI No. TELTEL/2013/65079, E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.